వాహిని
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

రాజమహేంద్రవరం | fb.com/vaartha

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda,Tadepalligudem, Srikakulam

27-11-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 299 పేజీలు: 12 వెల: 6.50

బంగ్లాలో ఇస్కాన్ చిన్మయ్ కృష్ణదాస్ అరెస్టు 5లో

ఉక్రయిన్‌పై డ్రోన్లతో పేట్రేగిన రష్యా



మంగళవారం న్యూఢిల్లీలో పాతపార్లమెంటు భవనంలో జరిగిన రాజ్యాంగ వేడుకలో ప్రసంగిస్తున్న రాష్ట్రపతి ముర్ము. చిత్రంలో ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్, స్పీకర్ ఓంబిర్లా, ప్రధాని మోడీ, విపక్షనేత రాహుల్ తదితరులు

## స్వతంత్ర భారత్‌కు మూలస్తంభం రాజ్యాంగం

రాజ్యాంగం ఆమోదంపొంది 75యేళ్లు గడిచిన సందర్భంగా ప్రత్యేకవేడుక

పాతపార్లమెంటు సెంట్రల్‌హాలులో జరిగిన సభలో రాష్ట్రపతి ముర్ము

హాజరైన ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్, స్పీకర్ ఓంబిర్లా, ప్రధాని మోడీ, ఎంపిలు

సమావేశంలో రాజ్యాంగ పీఠిక సామూహిక పఠనం, స్మారక తపాలా బిళ్ల విడుదల


**న్యూఢిల్లీ, నవంబరు 26:** దేశ రాజ్యాంగం ఆమోదం పొంది 75యేళ్లు పూర్తయిన సందర్భంగా పాత పార్లమెంట్‌ప్రాంగణంలోని సెంట్రల్‌హాలులో ప్రత్యేక వేడుకలు నిర్వహించారు. రాష్ట్రపతి ద్రౌపదిముర్ము ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో ఉపరాష్ట్రపతి జగదీప్‌ధన్‌ఖడ్, ప్రధానిమోడీ, లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా సహా ఉభయసభల సభ్యులంతా పాల్గొన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మాట్లాడుతూ సమాజానికి రాజ్యాంగం మూలస్తంభం వంటిదని అన్నారు. దేశప్రజలందరికీ రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు అని అన్నారు. 75యేళ్ల క్రితం ఇదేరోజున రాజ్యాంగం ఆమోదం పొందింది. ఇది మన పవిత్ర గ్రంథం. ప్రజాస్వామ్య గణతంత్ర సూత్రాల ఆధారంగా రాజ్యాంగరూపకల్పన జరిగింది. రాజ్యాంగానికి రాజేంద్రప్రసాద్, అంబేద్కర్ మార్గనిర్దేశం చేసారు. ప్రగతిశీల సూత్రాల గురించి రాజ్యాంగంలో పొందుపరిచారు. రాజ్యాంగ రచనలో భాగస్వాములను స్మరించుకోవాలి. మన రాజ్యాంగం సజీవ, ప్రగతి శీలపత్రం. దీన్ని ఆధారంగాచేసుకుని సామాజికన్యాయం సమ్మిళిత అభివృద్ధి లక్ష్యాలను >>2

## అమరావతికి మరో భారీ రుణం

రాజధాని అభివృద్ధికి హడ్కో 11,000కోట్లు, కెఎఫ్‌డబ్ల్యు బ్యాంక్‌నుంచి రూ.5వేల కోట్లు

ప్రపంచబ్యాంక్, ఎడిబి ఇచ్చే రుణంలో 25 శాతం వచ్చే నెల అందుబాటులోకి

పనుల్లో నాణ్యత లోపిస్తే గుత్తేదారులు బ్లాక్ లిస్ట్‌లోకి: సీఎం చంద్రబాబు



**విజయవాడ,నవంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి రాజధాని నిర్మాణానికి త్వరలోనే మరో 16,000 కోట్ల రుణం రాబోతోందని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సీఆర్‌డీఏ అథారిటీ సమావేశంలో పలు అంశాలపై సమీక్షలు,చర్చలు జరిగాయి. తదనుగుణంగా నిర్ణయాలు తీసుకున్నారు. ఈ క్రమంలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ హడ్కో, జర్మనీకి చెందిన కేఎఫ్‌డబ్ల్యూ డెవలప్‌మెంట్ బ్యాంకులు కన్సార్షియంగా ఏర్పడి, ఈ రుణం ఇవ్వనున్నాయని వివరించారు. ఇందులో హడ్కో 11 వేల కోట్లు, కేఎఫ్‌డబ్ల్యూ బ్యాంకు రూ.5 వేల కోట్లు రుణం ఇచ్చేందుకు సూత్రప్రాయంగా అంగీకరించాయి. వాటితో సంప్రదింపుల ప్రక్రియ మరో 15నుంచి 20 రోజుల్లోనే కొలిక్కి వస్తుందని భావిస్తున్నారు. రుణం మంజూరుకు సంబంధించిన అంశాలపై హడ్కో, కేఎఫ్‌డబ్ల్యూ బ్యాంకులతో సంప్రదింపులు జరిపేందుకు సీఆర్‌డీఏ కమిషనర్ కాటమనేని భాస్కర్‌కు ప్రభుత్వం పూర్తి అధికారాలిచ్చింది. హడ్కో, కేఎఫ్‌డబ్ల్యూ బ్యాంకులిచ్చే రుణం రాష్ట్ర రుణ పరిమితి పరిధిలోకి రాదని అధికార వర్గాలు తెలిపాయి. ప్రపంచబ్యాంకు, ఏడీబీ కలసి రాజధానికి 15 వేల కోట్లు రుణం ఇచ్చేందుకు ఇప్పటికే అంతా సిద్ధమైంది. ప్రపంచ బ్యాంకు, ఏడీబీ, సీఆర్‌డీఏల మధ్య ఇటీవలే దిల్లీలో ఒప్పందం ఖరారైంది. వచ్చే నెల 17 జరిగే ప్రపంచ బ్యాంకు బోర్డు సమావేశంలో ఒప్పందానికి తుది ఆమోదం లభించనుంది. ప్రపంచ బ్యాంకు, ఏడీబీ ఇచ్చే రుణంలో 25శాతం వచ్చే నెలాఖరులోగా సీఆర్‌డీఏకి అందనున్నాయి. హడ్కో, కేఎఫ్‌డబ్ల్యూ బ్యాంకుల నుంచి కూడా నిధులు వస్తే రాజధాని పనులు పరుగులు పెడతాయి.

**పనుల్లో నాణ్యత లేకపోతే గుత్తేదారులను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టండి సీఎం చంద్రబాబు ఆదేశం:** రాజధానిలో ఐకానిక్ భవనాలుగా నిర్మించనున్న హైకోర్టు, శాసనసభతో పాటు, సచివాలయం, విభాగాధిపతుల కార్యా లయ టవర్లకు డిజైన్ల రూపకల్పన బాధ్యతను లండన్‌కు చెందిన ప్రఖ్యాత ఆర్కిటెక్ట్ సంస్థ నార్మన్ ఫోస్టర్ అండ్ పార్ట్‌నర్స్‌కే తిరిగి అప్పగించేందుకు సీఆర్‌డీఏ అథారిటీ ఆమోదం తెలిపింది. 201419 మధ్య రాజధానిలో పరిపాలనా నగర ప్రణాళికతో పాటు, హైకోర్టు, శాసనసభ, సచివాలయం, హెచ్‌ఓడీ కార్యాలయ టవర్ల ఆకృతులను నార్మన్ ఫోస్టర్ సంస్థే రూపొందించింది. జగన్ ప్రభుత్వం రాజధాని పనుల్ని నిలిపివేయడం ద్వారా, నార్మన్ ఫోస్టర్ సంస్థను అర్ధంతరంగా పంపించేసిందిజ. ఆ భవనాల ఆకృతులకు సంబంధించి ఇంకా పూర్తి చేయాల్సిన పని, ఇంటీరియర్ డిజైన్ల రూపకల్పనతోపాటు, మొత్తం భవనాల నిర్మాణం పూర్తయ్యే వరకు పర్యవేక్షణ బాధ్యతను కూడా అప్పగించేందుకు సీఆర్‌డీఏ ఇటీవల టెండర్లు పిలిచింది. నార్మన్ ఫోస్టర్ సంస్థ ఎల్1గా >>2

## 3 రాజ్యసభ సీట్లకు ఉప ఎన్నికల షెడ్యూలు

డిసెంబరు 20న పోలింగ్, అదేరోజు ఓట్ల లెక్కింపు

**విజయవాడ,నవంబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ఖాళీగా ఉన్న 3 రాజ్యసభ స్థానాలకు ఉప ఎన్నికలు జరగనున్నాయి. రాజ్యసభ ఉపఎన్నికలకు డిసెంబర్ 3వ తేదీన నోటిఫికేషన్ విడుదల కానుంది. నామినేషన్ల స్వీకరణకు డిసెంబర్ 10వ తేదీ తుదిగడువుగా ఎలక్షన్ కమిషన్ నిర్దేశించింది. డిసెంబర్ 11న నామినేషన్ల పరిశీలన ఉంటుంది. నామినేషన్ల ఉపసంహరణకు డిసెంబర్ 13 తుదిగడువుగా తెలిపారు. డిసెంబర్ 20వ తేదీన ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, అదేరోజు ఓట్లను లెక్కిస్తారు. వైకాంగ్రెస్ పార్టీ తరపున రాజ్యసభకు ఎన్నికైన మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్‌రావు, ఆర్.కృష్ణయ్య రాజీనామాతో ఆ స్థానాలు ఖాళీఅయ్యాయి. ఇక మొత్తం 4రాష్ట్రాల్లోని 6ఖాళీలకు ఉపఎన్నిక నిర్వహణకు ఇసి తాజాగా షెడ్యూల్ విడుదల చేసింది. ఏపీ, ఒడిశా, బెంగాల్, హర్యానా రాష్ట్రాల్లో రాజ్యసభ ఉపఎన్నికలు జరగనున్నాయి. రాజ్యసభ ఉపఎన్ని కల కు డిసెంబర్ 3వ తేదీన నోటిఫికేషన్ విడుదల కానుంది. నామినేషన్ల స్వీకరణకు డిసెంబర్ 10వ తేదీ తుది గడువుగా ఎలక్షన్ కమిషన్ నిర్దేశించింది.

## పర్యాటక వర్సిటీ ఇవ్వండి

**విజయవాడ,నవంబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో పర్యటక అభివృద్ధికి కేంద్ర సహకారం అత్యవసరమని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. జాతీయ పర్యటక విశ్వవిద్యాలయాన్ని రాష్ట్రంలో ఏర్పాటు చేయాలన్నారు. సాద్ స్కీమ్ ద్వారా అరసవల్లి, మంగళగిరి క్షేత్రాలు అభివృద్ధికి సహకరించాలన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో పర్యటిస్తున్న పవన్ కళ్యాణ్ మంగళవారం ఉదయం షెకావత్‌తో భేటీ అయ్యారు. ఢిల్లీలోకలిసి రాష్ట్ర పర్యటక ప్రాజెక్టులపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చర్చించారు. మకుటాయమానంగా నిలిచే పర్యటక ప్రాజెక్టులకు కేంద్రం తగిన విధంగా సహకరించి, వాటి అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు విజ్ఞప్తి చేశారు రాష్ట్రాభివృద్ధిలో కీలకమైన పర్యటక రంగ ప్రాజెక్టుల గురించి చర్చించారు. కేంద్ర పథకాల సహాయంతో రాష్ట్ర పర్యటక రంగ అభివృద్ధికి సంబంధించి అంశాలను కేంద్ర మంత్రి ఎదుట ఉంచారు. ఈ సందర్భంగా షెకావత్ పవన్ కళ్యాణ్



మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి షెకావత్‌ను కలిసిన ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

కేంద్ర పర్యాటక మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌ను కోరిన డి.సిఎం పవన్

రాష్ట్రంలోని మూడు ప్రాంతాల్లో కీలక ప్రాజెక్టులు

రాష్ట్రానికి సంబంధించిన వివిధ రకాల పర్యటక ప్రాజెక్టులు, సర్క్యూట్‌ల గురించి వివరించారు. వాటికి సంబంధించిన నిధుల విడుదల, భవిష్యత్తులో సహకారంపై కూలంకషంగా చర్చించారు. షెకావత్ సానుకూ లంగా స్పందించారు. కేంద్రం నుంచి తగిన మద్దతు, ప్రోత్సాహం, సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని పవన్ కళ్యాణ్‌కు హామీ ఇచ్చారు. పవన్ కళ్యాణ్ కేంద్ర మంత్రి షెకావత్‌తో చర్చించిన వివిధ ప్రాజెక్టులు గండికోట, అఖండ గోదావరి, సూర్యలంక బీచ్‌లకు ప్రత్యేక నిధులు. అక్టోబరులో కేంద్ర పర్యటకశాఖ స్పెషల్ అసిస్టెన్స్ టూ స్టేట్ క్యాపిటల్ ఇన్విస్టిమెంట్ (సాస్కి) ప్యాకేజీ కింద రాష్ట్రం ప్రతిపాదించిన గండికోట, అఖండ గోదావరి, సూర్యలంక బీచ్ లకు రూ.250 కోట్లను వెంటనే విడుదల చేయగలరు. ఈ నిధుల ద్వారా ఆయా ప్రాంతాల్లో మౌలిక వసతులు, సౌకర్యాల కల్పనతో పాటు పర్యాట కులను ఆకర్షించే ఏర్పాట్లు వెనువెంటనే ప్రారంభం అవుతాయి. రాష్ట్రంలోని మూడు ప్రాంతాల్లో కీలకమైన ప్రాజెక్టులను తగిన విధంగా అభివృద్ధి చేయడం ద్వారా రాష్ట్రంలోని పర్యటకులనే కాకుండా, జాతీయ, అంతర్జాతీయ పర్యటకులను ఆకర్షించవచ్చు. ప్రస్తుతం పర్యటకం మీద దేశవ్యాప్తంగా ప్రజల్లో ఆసక్తి పెరిగిన దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పర్యటక ప్రాంతాలను అభివృద్ధి ఎంతైనా అవసరం. స్వదేశ్ దర్శన్ 2.0 ప్రొగ్రాం కింద రాష్ట్రం నుంచి 4 ప్రాజెక్టులను ప్రతిపాదించగా దానిలో మూడు ప్రాజెక్టులకు కేంద్రం మంజూరు చేసింది. **స్వదేశ్ దర్శన్ 2.0 ద్వారా ఈ మూడు ప్రాజెక్టుల ప్రాధాన్యాన్ని వివరించారు.రకు - లంబసింగి :** ఈ ప్రాజెక్టును ఎకో టూరిజం, అడ్వెంచర్ కేటగిరిలోకి వచ్చే పర్యటకప్రాజెక్ట్. ప్రకృతి సోయగాల >>2

## రాష్ట్రంలో కొత్త టెక్స్‌టైల్ పాలసీ

**విజయవాడ,నవంబరు 26,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో సమృద్ధిగా పెట్టుబడుల సాధించడం ద్వారా పారిశ్రామిక అభివృద్ధిని సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నూతన పాలసీలు ప్రకటిస్తోంది. ఇప్పటికే 10కిపైగా పాలసీలను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ క్రమంలో కొత్తగా టెక్స్‌టైల్‌పాలసీని తీసుకువచ్చేందుకు నిర్ణయించింది. దీనిలో భాగంగా నూతన టెక్స్‌టైల్ పాలసీపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. రూ.10వేల కోట్ల పెట్టుబడులు లక్ష్యంగా నూతన టెక్స్‌టైల్ పాలసీ రూపకల్పన చేశారు. దీనిద్వారా 2 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించవచ్చు. కొత్త పాలసీలో ప్రోత్సాహకాలు ఇచ్చి వీవింగ్, ప్రాసెసింగ్, గార్మెంట్స్ అండ్ ఇంటిగ్రేటెడ్ యూనిట్స్‌కు ప్రోత్సాహం ఇవ్వాలని నిర్ణయించారు. కొత్తపాలసీలో భాగంగా కేపిటల్ సబ్సిడీ పెంచనున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలతో పాటు మహిళలకు అదనంగా ప్రోత్సాహకాలు ఇచ్చే అంశంపై ప్రతిపాదించారు. 201823 పాలసీ కంటే మరింత మెరుగ్గా ఈ పాలసీ ఉండాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఈ రంగంలో వచ్చే పెట్టుబడుల ద్వారా గ్రామస్థాయిలో పెద్ద ఎత్తున మహిళలకు ఉపాధి కల్పించవచ్చని సిఎం అన్నారు. కొత్త పాలసీ ద్వారా వస్త్ర >>2



## మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డిపై పోక్సో కేసు


**యర్రావారిపాలెం,నవంబరు 26, ప్రభాతవార్త:** యర్రావారిపాలెం మండలం యల్లమంద పంచాయతీలో ఇటీవల ఓ బాలికపై అత్యాచారయత్నం జరిగిందని దుష్ప్రచారం చేశారని బాలిక భవిష్యత్‌ను దెబ్బతీసేలా, తమ పరువు ప్రతిష్టలకు భంగం కలిగించారని బాలిక తండ్రి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిపై యర్రావారిపాలెం పోలీసులకు ఫిర్యాదు చేశారు. భాస్కర్ రెడ్డిపై పోక్సో, అట్రాసిటి చట్టాల కింద యర్రావారిపాలెం పోలీసులు 352, 351/2, 196, 61/2, 353 తదితర సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. బాధిత కుటుంబం దళిత కుటుంబం కావడంతో ఈ సెక్షన్లు నమోదు చేయాల్సి వచ్చింది. ఈ నెల 4న తిరుపతి జిల్లా యర్రావారిపాలెం మండలానికి చెందిన బాలిక సాయంత్రం స్కూల్ నుంచి ఇంటికి వెళుతుండగా దాడికి పాల్పడిన ఘటన కలకలం రేపింది. ఆ వెంటనే బాలికను ఆస్పత్రికి తరలించగా ఇంతలో బాలికపై అత్యాచారం జరిగిందని సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది వెంటనే రంగంలోకి దిగిన తిరుపతి జిల్లాఎస్పీ సుబ్బారాయుడు బాలికను పరామర్శించి ఈ ఘటనపై ఆరా తీశారు. అయితే ఇద్దరు వ్యక్తులు బైక్‌పై వచ్చి >>2

## రాజ్యాంగమే ప్రజలకు రక్ష

అక్రమార్కులకు ఓటుతో ప్రజలు జవాబిస్తారు

సమానత్వం వైపు దేశం అడుగులు: సీఎం చంద్రబాబు

**విజయవాడ,నవంబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** ఎందరో విశిష్ట వ్యక్తులు రూపకల్పన చేసిన రాజ్యాంగం దేశ ప్రజల హక్కుల్ని కాపాడుతోందని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ సమానత్వం, విశ్వాసం, ధర్మం, భావప్రకటన స్వేచ్ఛను అంతస్తులోనూ, అవకాశాల్లోనూ సమానత్వం కల్పించాలని చెబుతోందని చెప్పారు. ఎంత మంచి రాజ్యాంగం ఉన్నా అమలు చేస్తున్నవారు మంచివారు కాకపోతే చెడుగా మారుతుందని అంబేడ్కర్ ఆనాడే చెప్పారని పేర్కొన్నారు. ఓటు ద్వారా రాజ్యాంగాన్ని కాపాడుకోగలుగుతున్నాం. ఎవరైనా రాజ్యాంగాన్ని దుర్వినియోగం చేస్తే ఓటుతో ప్రజలు సమాధానం చెబుతారని హెచ్చరించారు. ప్రజాస్వామ్యానికి రాజ్యాంగమే రక్ష అని, మన రాజ్యాంగం ఎంతో ధృడమైనదని.. దానికి ఎవరూ ఏమి చేయలేరని ముఖ్యమంత్రి అన్నారు. అరాచకశక్తులు అధికారంలోకి వచ్చి రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తే ప్రజలు రాజ్యాంగం ఇచ్చిన ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెబుతారని ముఖ్యమంత్రి హెచ్చరించారు. తమ ప్రభుత్వం రాకతో రాష్ట్రంలో ప్రజాస్వామ్యానికి పునర్జీవం వచ్చిందన్నారు. స్వాతంత్ర్యానికి పూర్వం ఎన్నో అసమానతల నుంచి సమానత్వం దిశగా భారతదేశం అడుగులు వేస్తోందంటే దానికి రాజ్యాంగం నిర్దేశించిన మార్గం తోనే సాధ్యమవుతోందని చెప్పారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగ స్ఫూర్తితో నడచుకోవాల్సి ఉందన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవ వజ్రోత్సవ వేడుకలను పురస్కరించుకుని మంగళవారం రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో >>2




మంగళవారం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న సీఎం చంద్రబాబు. చిత్రంలో మంత్రులు, అధికారులు తదితరులు

## కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో ఉప ముఖ్యమంత్రి పవన్ భేటీ

**విజయవాడ,నవంబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ హామీ పథకంలో భాగంగా పనులు చేస్తున్న సీసీ రోడ్లు, డ్రైయిన్ల నిర్మాణం, అంగన్వాడీ, వ్యవసాయ >>2

## రఘురామరాజు టార్చర్ కేసు సిఐడి మాజీ ఎఎస్పీ విజయపాల్ అరెస్టు

**ఒంగోలు, ప్రభాతవార్త :** డిప్యూటీ స్పీకర్, ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామకృష్ణమరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. సీఐడీ మాజీ అదనపు ఎస్పీ విజయపాల్‌ను పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. విజయపాల్ రిమాండ్ రిపోర్టును పోలీసులు సిద్ధం చేస్తున్నారు. గుంటూరుకు విజయపాల్‌ను పోలీసులు తరలించనున్నారు. సోమవారం సుప్రీంకోర్టు ముందస్తు బెయిల్ నిరాకరించిన విషయం తెలిసిందే. బెయిల్ రాకపోవడంతో ప్రకాశం ఎస్పీ ఎదుట విచారణకు విజయపాల్ మంగళవారం హాజరయ్యారు. విచారణ తరువాత విజయపాల్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఆయనను ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ప్రశ్నించారు. రఘురామరాజును గత వైసీపీ ప్రభుత్వంలో అక్రమంగా అరెస్టు చేయడంతో పాటు ఆయనపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన కేసులో అప్పటి సీఐడీ ఏఎస్పీ విజయపాల్ విచారణ ఎదుర్కొంటున్నారు. ఆయన మంగళవారం విచారణకు హాజరయ్యారు. ఈ నెల 13న కూడా విజయపాల్‌ను ఒంగోలులో విచారణ జరిపారు. 50 ప్రశ్నలకు ఆయన ముక్తసరిగా సమాధానాలు ఇచ్చారు. ఏమి తెలియదు గుర్తు లేదు, మర్చిపోయా అంటూ సమాధానాలు ఇచ్చినట్లు సమాచారం. ఈ కేసుకు సంబంధించి మరొక సారి నోటీసులు జారీ చేసి విచారించారు. ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘు రామకృష్ణ మ రాజు కస్టోడియల్ ట్రాచర్ కేసులో సీఐడీ మాజీ అదనపు ఎస్పీ విజయపాల్‌కు సుప్రీం కోర్టులో ఎదురు దెబ్బ తగిలింది. తనపై ఎఫ్ ఐఆర్ నమోదు చేసిన నేపథ్యంలో బెయిల్ మంజూరు చేయాలని సుప్రీంకోర్టును ఆయన ఆశ్రయించారు. అయితే దీనిపై ధర్మాసనం విచారణ చేపట్టింది. ఎమ్మెల్యే రఘురామకృష్ణమరాజు, విజయపాల్ తరుపున న్యాయవాదులు సుదీర్ఘ వాదనలు వినిపించారు. వారి వానదలు విన్న అనంతరం జస్టిస్ విక్రమనాథ్, జస్టిస్ ప్రసన్న బివర్లే ధర్మాసనం విజయపాల్ ఫిటిషన్‌ను కొట్టివేసింది. అసలు కస్టోడియల్ ట్రాచర్ జరగలేదని, అరెస్టు వ్యవహారంలో విజయపాల్‌కు ఎలాంటి సంబంధం లేదని ఆయన తరుపున సీనియర్ న్యాయవాది వాదనలు వినిపించారు. 2021లో ఘటన జరిగితే మూడేళ్ల తరువాత ఎఫ్ఐఆర్ నమోదు చేసి విచారణ జరుపుతున్నారని సుప్రీం కోర్టు ధర్మాసనానికి అభిషేక్ సింఘ్వీ తెలిపారు. ఇప్పటి వరకు రఘురామకృష్ణమరాజును ట్రాచర్ చేసినట్లు నిరూపించలేదని తెలిపారు. కృష్ణమరాజును అరెస్టు చేసి సుప్రీంకోర్టు బెయిల్ ఇచ్చి అతనిని ఆర్మీ ఆసుపత్రికి పంపించిన తీరును ధర్మాసనానికి ఏపీ ప్రభుత్వం తరుపు న్యాయవాది సిద్దార్థలూథ్ర వివరించారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు సికింద్రాబాద్ ఆర్మీ >>2





మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామ్‌కు జ్ఞాపికను అందజేస్తున్న డి.సిఎం పవన్

## కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో పవన్ కల్యాణ్ భేటీ

**విజయవాడ,నవంబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ రోజు ఢిల్లీలో భారత ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంత రహదారుల అభివృద్ధికి ఏఐబీ రుణంలో వెసులుబాట్లు కోరారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ రోడ్ల ప్రాజెక్ట్ (ఏపీఆర్ఆర్‌పీ) కోసం ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ (ఏఐబీ) నుంచి తీసుకొన్న రుణానికి సంబంధించి ప్రాజెక్టును 31 డిసెంబర్ 2026 వరకు పొడిగింపు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఏపీ గ్రామీణ రహదారి ప్రాజెక్ట్‌లో మార్పుల కోసం విన్నవించారు.ప్రాజెక్టు పూర్తి చేసేందుకు 31 డిసెంబర్, 2024 వరకు ఇచ్చిన ప్రస్తుత గడువు సరిపోదు. రుణ ఒప్పందంలో పేర్కొన్న ప్రకారం రీయింబర్స్‌మెంట్ పద్దతిలో కాకుండా ముందస్తు చెల్లింపు పద్ధతిలో కొనసాగించాలని కోరుచున్నాము.

# పర్యాటక వర్సిటీ ఇవ్వండి

>> ఆస్వాదన, సాహసాలతో కూడిన ట్రెక్కింగ్, గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను ప్రత్యక్షంగా తిలకించేలా ఏర్పాట్లు చేయవచ్చు. కోనసీమ : కేరళ తరహాలో గోదావరి బ్యాక్ వాటర్ ను ఉపయోగించుకొని ఇక్కడ పర్యటకుల్ని ఆకర్షించే ప్రాజెక్టు ఇది. కోనసీమ సంస్కృతి, సంప్రదాయం తెలుసుకొంటూ, ప్రజలతో ప్రత్యక్ష మమేకవుతూ వారి ఆతిథ్యం స్వీకరించేలా ఏర్పాట్లు చేయనున్నారు. కేరళలో కనిపించే హౌస్ బోట్లు, నది తీరంలో చక్కటి వసతి ఏర్పాట్లు చేయనున్నారు. దీంతో పాటు కోనసీమ వాసుల ఆతిథ్యం ప్రత్యేకతగా ప్రాజెక్టును అందంగా తీర్చిదిద్దనున్నారు. శ్రీశైలం : ఆధ్యాత్మిక, సాంస్కృతిక పర్యటక సెక్టార్ లో శ్రీశైలం అభివృద్ధి చేయనున్నారు. స్వామి వారి ఆలయానికి అనుసంధానంగా నల్లమల అడవుల్లో అందమైన కాటేజీలు, సఫారీ, ట్రెక్కింగ్ లతో పాటు ఇతర ఆధ్యాత్మిక ప్రాంతాలను దీనిలో ఉంచనున్నారుకేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రసాద్ (ప్రిలిగ్రిమేజ్ రెజువెనేషన్ అండ్ స్పిరిట్యువల్, హెరిటేజ్, ఆగ్మెంటేషన్ డ్రైవ్) స్కీంను రాష్ట్రంలోని అరసవల్లి, మంగళగిరి ఆలయాలకు అమలు చేయాలని కోరారు. వీటిని ప్రసాద్ స్కీంలో చేర్చడం ద్వారా ఉత్తరాంధ్ర, అమరావతి రీజియన్లలో కీలకమైన ఆలయాలకు కొత్త కళ వస్తుంది. సౌకర్యాలు పెరుగుతాయి. భక్తులు, పర్యటకులు పెరుగుతారు. దీంతో పాటు స్థానికులకు ఉపాధి పెరగడం, వారి జీవనశైలి మెరుగవుతుంది. రాష్ట్ర రాజధాని ప్రాంతం అమరావతిలో నిర్మించ తలపెట్టిన అత్యాధునిక పర్యటక భవన్ కు కేంద్ర పర్యటక శాఖ ఎంవోటీగా రూ.80 కోట్లు విడుదల చేయాలని కోరారు. ఈ సమావేశంలో లోక్ సభ సభ్యులు వల్లభనేని బాలశౌరి తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## నేడు పెంగాల్ తుఫాన్ తీరం దాటే అవకాశం

**విజయవాడ నవంబర్ 26 ప్రభాతవార్త ప్రతినిధి:** పెంగాల్ తుఫాన్ బుధవారం తీరం దాటే అవకాశం ఉందని మేనేజింగ్ డైరెక్టర్ విపత్తుల నిర్వహణ సంస్థ.రోణంగ్ కూర్మనాథ్ తెలిపారు. గడిచిన 6 గంటల్లో గంటకు 12 కి.మీ వేగంతో కదులుతూ తీవ్రవాయుగుండంగా రూపాంతరం. ప్రస్తుతానికి ట్రింకోమలికి ఆగ్నేయంగా 310 కిమీ దూరంలో నాగపట్నానికి దక్షిణ-ఆగ్నేయంగా 590 కిమీ పుదుచ్చేరికి దక్షిణ ఆగ్నేయంగా 710 కి.మీ చెన్నైకి దక్షిణ ఆగ్నేయంగా 800కి.మీ దూరంలో కేంద్రీకృతం. ఇది ఉత్తర వాయువ్య దిశగా కదులుతూ నవంబర్ 27న తుపానుగా మారే అవకాశం. ఆ తదుపరి 2 రోజులలో శ్రీలంక తీరు దాటి ఉత్తర -వాయువ్య దిశగా కదులుతూ తమిళనాడు తీరంవైపు వెళ్ళేందుకు అవకాశం. దీని ప్రభావంతో దక్షిణ కోస్తాలో నవంబర్ 26 నుండి 29 వరకు అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు. చాలాచోట్ల తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం .వరి కోతలు, ఇతర వ్యవసాయ పనుల్లో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. నవంబర్ 27 నుండి 29 వరకు మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లరాదు.

# అమరావతికి మరో భారీ రుణం

>> నిలిచి, మళ్లీ టెండర్ దక్కించుకుంది. ఈ క్రమంలో నవ రాజధానికి రూ.3,445 కోట్లు, హైకోర్టు, శాసనసభ భవనాలకు 138 కోట్లు, సచివాలయం, హెచ్ఓడీ కార్యాలయాలకు సంబంధించిన ఐదు టవర్లకు కలిపి మరో 138 కోట్లు చెల్లించేలా టెండరు ఖరారు చేయనున్నారు. గతంలో సచివాలయంతో పాటు, వివిధ విభాగాధిపతుల కార్యాలయాల్ని మాత్రమే ఆ ఐదు టవర్లలో ఏర్పాటు చేయాలని అనుకున్నారు. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థల రాష్ట్ర స్థాయి కార్యాలయాల్నీ ఆ ఐదు టవర్లలోనే ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఆ మేరకు టవర్ల నిర్మిత ప్రాంతం కూడా కొన్ని లక్షల చదరపు అడుగులు పెరుగుతుందని సమాచారం. హైకోర్టు, శాసనసభ, సచివాలయం భవనాల నిర్మాణానికి రెండు నెలల్లోపే టెండర్లు పిలవనున్నారు. రెండున్నరేళ్లలో నిర్మాణం పూర్తి చేయాలన్నదే టార్గెట్‌గా పెట్టుకున్నారు. ఈ భవనాల డిజైన్ల రూపకల్పనకు సంబంధించి నార్మన్ ఫోస్టర్ సంస్థకు స్థానిక భాగస్వాములుగా హాఫీజ్ కాంట్రాక్టర్, జెనెసిస్ సంస్థలు వ్యవహరించనున్నాయి. జగన్ ప్రభుత్వం ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా నార్మన్ ఫోస్టర్ సంస్థతో కాంట్రాక్ట్‌ను అర్ధంతరంగా రద్దు చేయడంతో, ఆ సంస్థ ఆర్బిట్రేషన్‌కు వెళ్లిందన్నారు. వారికి 9 కోట్లు పరిహారం చెల్లించాల్సి వచ్చిందని తెలిపారు. రాజధాని పరిధిలోని గ్రామాల్లో భూమిలేని పేదలకు నెలకు 2,500 చొప్పున పింఛను ఇచ్చే పథకాన్ని గతంలో తమ ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. దాన్ని ఏటా 10 శాతం చొప్పున పెంచుతూ వచ్చింది. ప్రస్తుతం అది నెలకు 5వేలకు చేరింది. 2019 వరకు సుమారు 21 వేల మంది పేదలకు ప్రతి నెలా పింఛను అందేది. జగన్ ప్రభుత్వం ఆరు అంచెల తనిఖీ పేరుతో సుమారు 4వేల మందికి నిర్దాక్షిణ్యంగా పింఛను రద్దుచేసింది. ఇక వారికి కుడా పెన్షన్ వస్తుందన్నారు,

# రాజ్యాంగమే ప్రజలకు రక్ష

>> పాల్గొన్న ముఖ్యమంత్రి ముందుగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సం దర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజును కూడా మనం జరుపుకుంటున్నాం. అన్ని మతాల వారి మత పూజలు, ప్రార్థనలు చేస్తారు. అలాగే మన రాజ్యాంగం అన్ని మతాలకు పవిత్ర గ్రంథం అని స్పష్టం చేశారు. వినూత్న భావనతో ఆలోచించడం మానేశాం. చాలా దశాబ్దాలు మనం ఆధారపడే వారుగానే ఆలోచించాం. రాజ్యాంగం రాసుకోవడం చేతనవుతుందా అని అవహేళన చేసిన రోజు నుంచీ రాజ్యాంగం రచించుకున్నాం. ప్రపంచ దేశాల రాజ్యాంగాలు చదివారు భవిష్యత్తులో వచ్చే సవాళ్లను కూడా ఊహించి రచించారు. 299మంది విశిష్ఠ వ్యక్తులు ఒక సభగా ఏర్పడి రచించిన రాజ్యాంగం మనది అన్నారు సీఎం చంద్రబాబు. పదకొండు మంది ఏపీ నుంచి రాజ్యాంగ రచనా సభలో ఉండటం విశేషం అన్నారు సీఎం చంద్రబాబు ఏపీలో పుట్టి రాజ్యాంగ రచన చేసిన వారికి కూడా నివాళులర్పించాలి. 1949 నవంబరు 26న భారత రాజ్యాంగ పరిషత్ రాజ్యాంగాన్ని ఆమోదించి నేటికి 75 సంవత్సరాలు పూర్తయ్యిందని, ఇంతటి శుభదినం మనందరికీ ఎంతో విశిష్టమైందని అన్నారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచ దేశాల్లో భారత దేశ రాజ్యాంగం అతిపెద్ద లిఖిత రాజ్యాంగమని దీని రచనకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సారధ్యంలోని 299 మంది సభ్యులతో కూడిన రాజ్యాంగ రచనా సంఘం 2 సంవత్సరాల 11 నెలల 18 రోజుల పాటు శ్రమించి ఒక గొప్ప రాజ్యాంగాన్ని మనకు అందించిందని గుర్తు చేశారు. అమెరికా, బ్రిటన్, రష్యా, కెనడా, జపాన్ వంటి పలు దేశాల రాజ్యాంగాలను పరిశీలించి వాటిలో ఉత్తమమైన అంశాలను తీసుకుని ఒక గొప్ప రాజ్యాంగాన్ని రూపొందించారని కొనియాడారు. రాజ్యాంగ రచనలో నీలం సంజీవరెడ్డి, టంగుటూరి ప్రకాశం పంతులు, ఆచార్య ఎన్జీ రంగా, దుర్గాభాయ్ దేశ్ ముఖ్ వంటి 11 మంది తెలుగువారు కీలకపాత్ర పోషించారన్నారు. అంతేగాక దేశం గర్వించేలా పింగళి వెంకయ్య జాతీయ జెండాను రూపొందించారని చంద్రబాబు ఈ సందర్భంగా గుర్తు చేశారు.2047 నాటికి మన దేశానికి స్వాతంత్రం వచ్చి 100 ఏళ్ళు పూర్తవుతాయని, కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వికసిత్ భారత్‌లో భాగంగా ఏపీలో స్వర్ణాంధ్ర 2047 విజన్ ప్రణాళికను రూపొందించామని ముఖ్యమంత్రి అన్నారు. ఆనాటికి తెలుగువారు దేశంలోనూ, ప్రపంచంలోనూ మొదటి స్థానంలో ఉండాలన్నదే తమ లక్ష్యమని సీఎం పేర్కొన్నారు. అంతేగాక తలసరి ఆదాయంలో ఆంధ్రప్రదేశ్ ని దేశంలోనే మొదటి స్థానంలో నిలుపుతామని చెప్పారు. అదే విధంగా 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను సంపన్న, ఆరోగ్య, సంతోషకర రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నదే ముఖ్య ఆశయమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో చివరిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమావేశంలో పాల్గొన్న అందరితో రాజ్యాంగ పీఠిక పఠనం చేయించారు.ఈ కార్యక్రమంలో మంత్రులు నారా లోకేష్ పొంగూరు నారాయణ,సవిత,నారా లోకేష్,గొట్టిపాటి రవికుమార్,డోలా వీరాంజనేయులు.బీసీ జనార్ధన్‌రెడ్డి,కందుల దుర్గేష్, కొల్లు రవీంద్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్,ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు కృష్ణబాబు, అనంతరాము, ముఖ్య కార్యదర్శులు ముఖేష్ కుమార్ మీనా, శశి భూషణ్ కుమార్, హోం శాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్ ఇతర అధికార,,అనాధికార ప్రముఖులు పాల్గొన్నారు.




గోవాలో జరుగుతున్న ఇఫి చలనచిత్రోత్సవంలో పాల్గొన్న డైరెక్టర్ నందితారాయ్ డాక్టర్‌రాఖీ గుల్జార్

# కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో ఉప ముఖ్యమంత్రి పవన్ భేటీ

>>ఉత్పత్తుల గిడ్డంగులు, మహిళా స్వయం సహాయక సంఘాల భవనాల నిర్మాణాలకు సంబంధించి అంచనా వ్యయం నిధులను పెంచాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కోరారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా వరుసగా కేంద్ర మంత్రులతో భేటీ పవన్ కళ్యాణ్ శివరాజ్ సింగ్ చౌహాన్‌తో సమావేశమయ్యారు.,పలు కీలకమైన అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రతిపాదిత అంశాలను పవన్ కళ్యాణ్ కేంద్ర మంత్రి ముందు ఉంచారు. ఉపాధి పథకంలో కూలీల బడ్జెట్ ను పెంచడం ఎంతో ప్రయోజనకరం. రూ.2081 కోట్ల కూలీల వేతన సొమ్ములను వెంటనే విడుదల చేసినందుకు ధన్యవాదాలు. అధునాతన వాటర్ షెడ్ల నిర్మాణ పథకం కింద రాష్ట్రానికి 59 ప్రాజెక్టులను కేటాయించడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తున్నాం. గిరిజనులకు ఆర్థిక శక్తి పెపొందించేలా కాఫీ తోటల పెంపకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. ఉపాధి పనుల్లో భాగంగా పిఎమ్ ఆవాస్ యోజన ద్వారా ఇళ్లు కట్టుకోవడానికి 90 రోజులు పని దినాలు ఉంటాయి. అలాంటి వారికి అదనంగా 100 రోజుల పని దినాలు కల్పించాలనేది మా ఆలోచన. దీనిపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాము. దీంతో పాటు ఉపాధి నిధులతో శ్మశానవాటికలు, పంచాయతీ భవనాలకు ప్రహరీల నిర్మాణం, దోబిఘాట్ లు, ఆరోగ్య సబ్ సెంటర్లు, గ్రామాల్లో తాగునీటికి అవసరమైన పనులు చేసేందుకు ఉపాధి పథకంలో అవకాశం ఇస్తే గ్రామీణులకు మరింత ఉపయోగపడుతుంది. అలాగే వాటర్ షెడ్ పథకం రాష్ట్రానికి ఎంతో ప్రయోజనకరం. ముఖ్యంగా కరవు ప్రాంతాల్లో ఎంతో ఉపయోగపడే ఈ పథకానికి రాష్ట్ర వాటా నిధులను తగ్గించి 90 : 10 దామాషా ప్రకారం నిధుల కేటాయింపులు జరపాలని కోరుతున్నామన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంటు పథకంపై వస్తున్న దుష్ప్రచారాలను నమ్మవద్దు

## మంత్రి డోలా బాలవీరాంజనేయులు



**విజయవాడ,నవంబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** విద్యార్ధులకు ఫీజు రీఎంబర్సుమెంటు పథకంపై వస్తున్న దుష్ప్రచారాలను నమ్మవద్దని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి తెలిపారు.ప్రతి విద్యాసంవత్సరానికి విద్యార్థులకు చెల్లిస్తున్న ఫీజు రీఎంబర్స్‌మెంట్ పథకాన్ని కూటమి ప్రభుత్వం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. గతంలో విద్యార్థుల తల్లి ఖాతాకు ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపులు చేసేవారని, ఇకపై కాలేజీల యాజమాన్యాల ఖాతాలకే నేరుగా జమ చేస్తామని తెలిపారు. ఈ మేరకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం అమలుపై మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి మీడియాకు తెలిపిన సమాచారంలో గత ప్రభుత్వం తల్లుల ఖాతాలో నగదు జమచేసే విధానం తీసుకొచ్చినా.. ఫీజులు చెల్లించకుండా ఎగ్గొట్టిందని ఆయన ఆరోపించారు.తొలుత తల్లి ఖాతాలో, ఆ తర్వాత తల్లి ,విద్యార్థిలకు కలిపి జాయింట్ ఖాతాలో నగదు జమ చేయడం వల్ల పలు ఇబ్బందులు ఎదుర్కోవల్సి వచ్చిందని చెప్పారు. ఇకపై ఈ విధానానికి స్వస్తి పలికనున్నామని, గతంలో మాదిరిగానే ఈ ఏడాది నుంచి విడతల వారీగా విద్యార్థుల ఫీజుల బకాయిలు నేరుగా కాలేజీల యాజమన్యం ఖాతాలకు మల్లిస్తామని అన్నారు.మరోవైపు పీజీచదివే విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వడంపై ప్రభుత్వ పరిశీలనలో ఉందన్నారు. అయితే గత ప్రభుత్వం మాత్రం మెస్ ఛార్జీలు, ట్యూషన్ ఫీజులను సగం కూడా చెల్లించలేదని, వారి చర్యల వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవల్సి వచ్చిందని ఆయనఅన్నారు. ఇకపై ఈ విధానాలన్నింటికీ స్వస్తి పలికి విద్యార్థులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి అన్నారు.

**దివ్యాంగుల రిజర్వేషన్‌ల అమలుపై కేంద్రం నూతన మార్గదర్శకాలు:** జారీ చేసిందని తెలిపారు.కనీసం 40 శాతం అంగవైకల్యం ఉన్నవారికి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించేందుకు.. ఖాళీలను ఎప్పటికప్పుడు గుర్తించేందుకు వీలుగా వీటిని రూపొందించింది. ఖాళీలను బట్టి వారికి పోస్టులను గుర్తించడం, రిజర్వేషన్ కల్పించడంతో పాటు ఈ ప్రక్రియను మదింపు చేయడానికి కమిటీలను ఏర్పాటు చేయడం తప్పనిసరి చేసిందన్నారు. ప్రత్యక్ష నియామకాల్లో దివ్యాంగులకు 4 రిజర్వేషన్‌ను తప్పనిసరిగా అమలు చేయడాన్ని తీసుకువచ్చింది. బ్యాక్‌ల్యాగ్ పోస్టులను ఎప్పటికప్పుడు భర్తీ చేయాలని పేర్కొంది. ఈ ఆదేశాలు తక్షణం అమల్లోకి వస్తాయని.. ఏదైనా పోస్టు దివ్యాంగులకు సరిపోతుందని భావిస్తే.. వెంటనే ఆ పోస్టులో ఉన్న వ్యక్తి పదోన్నతి కల్పించాలని, తద్వారా అన్ని పోస్టులనూ రిజర్వ్ చేయాలని మార్గదర్శకాల్లో పేర్కొందని మంత్రి స్పష్టం చేసారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 26/11/2024
M.R.P. ₹.2/-

THE GOVERNMENT OF BODOLAND
Results of 26/11/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:22
1st Prize Rs.100000/- 896437
2nd Prize Rs.7000/- 47497
3rd Prize Rs.3500/-
08688 10033 27494 35255 42907
58899 65547 67103 68377 87163
4th Prize Rs.200/-
0961 1244 1474 2621 3143
4117 4357 5210 8309 8589
5th Prize Rs.100/-
0313 3625 3713 4926 5097
5684 6812 8612 9916
6th Prize Rs.50/-
0009 1625 3267 4558 6427 8196
0066 1645 3305 5314 6498 8275
0236 1669 3462 5315 6559 8533
0239 1727 3482 5378 6736 8739
0447 1835 3611 5498 6748 8803
0565 2254 3704 5553 6899 8861
0653 2277 3744 5568 7148 9055
0761 2424 3872 5661 7176 9056
0798 2471 3897 5680 7378 9220
0897 2639 3992 5760 7388 9239
1009 2726 4087 5966 7464 9273
1073 2773 4171 6001 7484 9303
1171 2821 4210 6027 7636 9479
1176 2849 4292 6029 7644 9885
1185 2872 4368 6257 7728 9936
1297 3027 4410 6293 7831
1563 3259 4532 6341 8111

SINGAM SERIES Dr No:22
1st Prize Rs.100000/- 981428
2nd Prize Rs.7000/- 03337
3rd Prize Rs.3500/-
03475 15435 16150 19245 22176
29255 46222 49631 84832 92123
4th Prize Rs.200/-
0352 2240 3076 3117 4581
6108 6722 7219 8084 9463
5th Prize Rs.100/-
1227 2169 2285 2873 4623
6969 7132 7966 9579 9990
6th Prize Rs.50/-
0045 1416 3630 5397 6665 8212
0070 1647 3789 5549 6732 8301
0234 2074 3987 5722 6946 8448
0377 2130 4049 5755 7211 8517
0411 2335 4113 5758 7238 8556
0438 2434 4126 5900 7501 8824
0444 2450 4277 5934 7504 8919
0538 2466 4286 5978 7610 9121
0696 2530 4494 6135 7624 9285
0717 2684 4639 6236 7791 9578
0722 2686 4784 6237 7806 9719
1011 2863 4873 6279 7867 9783
1055 2954 4909 6330 7890 9800
1150 2964 5209 6348 7999 9884
1167 3114 5265 6402 8174 9999
1293 3366 5323 6427 8195
1387 3583 5327 6457 8200

ABBLE SERIES Dr No:22
1st Prize Rs.100000/- 512184
2nd Prize Rs.7000/- 52348
3rd Prize Rs.3500/-
21638 24229 26313 27726 38479
47099 54950 83144 86798 98872
4th Prize Rs.200/-
2261 3214 4907 5310 5383
5838 6588 8431 8909 9087
5th Prize Rs.100/-
0388 1457 2046 2152 3141
3205 3721 6524 6572 9248
6th Prize Rs.50/-
0001 2497 3609 5187 6735 8620
0074 2607 3729 5369 6783 8642
0078 2656 3776 5404 6790 8659
0254 2687 3819 5471 6978 8670
0521 2725 3887 5476 6997 8842
0528 2953 3977 5571 7316 8845
0553 2957 3980 5580 7391 8945
0702 3022 4037 5581 7437 9008
0742 3068 4125 5912 7502 9146
0786 3080 4133 5939 7586 9175
0838 3124 4169 6048 7746 9406
1483 3171 4176 6080 7850 9661
1643 3223 4248 6141 7977 9705
1742 3269 4397 6266 7988 9710
1863 3311 4647 6315 8126 9791
2039 3438 4866 6516 8323
2226 3540 5032 6603 8417

NALLANERAM SERIES Dr No:22
1st Prize Rs.100000/- 361306
2nd Prize Rs.7000/- 59501
3rd Prize Rs.3500/-
01770 10320 28092 29126 30493
31506 41759 58063 62794 76367
4th Prize Rs.200/-
0461 2965 3460 3475 5675
6567 7374 7688 9371 9408
5th Prize Rs.100/-
0830 1026 1153 1790 3007
5022 5874 6936 7592 8209
6th Prize Rs.50/-
0099 1841 3190 5067 6924 8629
0208 1883 3191 5169 7224 8639
0340 1905 3214 5216 7235 8901
0367 1911 3376 5277 7239 9006
0394 2065 3484 5378 7260 9057
0474 2082 3819 5455 7350 9101
0506 2141 3982 5648 7364 9139
0603 2228 4069 5750 7381 9148
0627 2402 4383 5896 7394 9159
0726 2473 4474 5939 7707 9195
0994 2505 4531 5993 7783 9204
1046 2617 4564 6049 7862 9456
1120 2731 4705 6584 7961 9507
1409 2792 4880 6615 8022 9608
1572 2793 4886 6723 8405 9997
1584 3091 4991 6843 8418
1605 3180 5051 6844 8425

KUIL SERIES Dr No:22
1st Prize Rs.100000/- 612415
2nd Prize Rs.7000/- 70472
3rd Prize Rs.3500/-
02665 03514 22555 46285 46674
58218 72180 84913 86543 91905
4th Prize Rs.200/-
0541 1089 2001 5796 6501
6870 7072 8826 9797 9934
5th Prize Rs.100/-
0015 0078 1944 2847 4914
5360 7925 8205 8933 9816
6th Prize Rs.50/-
0023 1847 3699 5576 7049 8296
0113 1849 3703 5636 7264 8346
0433 2169 3719 5688 7279 8479
0574 2209 3968 5744 7316 8535
0577 2443 4160 5799 7386 8633
0700 2533 4253 5875 7433 8893
0869 2604 4425 5970 7452 8900
1166 2994 4651 6143 7606 9303
1180 3070 4868 6169 7620 9427
1231 3145 4916 6358 7636 9577
1286 3282 4963 6359 7748 9618
1292 3310 5238 6615 7812 9622
1355 3391 5271 6677 7824 9660
1401 3413 5371 6694 7927 9809
1516 3445 5383 6771 7944 9847
1813 3455 5384 6897 7961
1816 3521 5512 7037 8190

ROSA SERIES Dr No:22
1st Prize Rs.100000/- 645845
2nd Prize Rs.7000/- 97075
3rd Prize Rs.3500/-
09383 12017 45356 46435 65060
75451 76587 83847 96777 98946
4th Prize Rs.200/-
0438 1289 1386 1445 1978
4013 5736 6550 7073 9013
5th Prize Rs.100/-
1373 1474 2810 2897 2909
3504 5003 5302 9512 9784
6th Prize Rs.50/-
0538 2549 4022 5496 6257 7999
0614 2738 4082 5517 6526 8049
0635 2829 4290 5762 6537 8271
0803 2934 4313 5781 6552 8516
0848 3190 4347 5784 6588 8691
0951 3276 4353 5793 6601 8888
0988 3320 4565 5814 6758 9272
1026 3374 4574 5839 6762 9306
1467 3386 4867 5905 6799 9404
1959 3545 4914 5932 6957 9410
2141 3671 5028 5936 6964 9792
2242 3679 5120 5944 7142 9827
2243 3747 5145 5998 7210 9833
2262 3855 5161 6010 7342 9854
2314 3886 5298 6107 7354 9892
2363 3896 5360 6142 7706
2420 3982 5455 6244 7992

KUMARAN SERIES Dr No:22
1st Prize Rs.100000/- 447617
2nd Prize Rs.7000/- 25749
3rd Prize Rs.3500/-
05679 07673 21074 38109 55643
58513 63192 76989 83379 90550
4th Prize Rs.200/-
0326 2811 5373 5681 6249
6486 6781 7926 8282 9168
5th Prize Rs.100/-
1557 2605 2653 3843 3965
4575 4739 7026 8693 9355
6th Prize Rs.50/-
0032 2083 3769 5629 7491 8844
0087 2154 3978 5920 7539 8895
0088 2228 4031 5961 7799 9182
0093 2353 4425 5967 8021 9240
0169 2359 4521 6060 8187 9268
0517 2527 4548 6081 8198 9298
0574 2898 4666 6325 8253 9532
1027 2918 4773 6692 8306 9588
1117 3066 4785 6839 8340 9642
1155 3164 4922 6910 8418 9646
1408 3285 4972 6952 8429 9688
1410 3396 5174 7057 8464 9877
1683 3482 5312 7245 8536 9883
1685 3563 5393 7410 8583 9888
1732 3577 5450 7418 8646 9914
1962 3615 5497 7459 8696
2041 3710 5564 7474 8737

VISHNU SERIES Dr No:22
1st Prize Rs.100000/- 334587
2nd Prize Rs.7000/- 57820
3rd Prize Rs.3500/-
15371 18318 19960 23895 36541
37678 48664 50777 64157 80621
4th Prize Rs.200/-
0303 1063 2646 3443 4688
4791 5443 5460 7397 9698
5th Prize Rs.100/-
0960 1332 1692 4458 4537
6051 6953 7589 9200 9568
6th Prize Rs.50/-
0371 1605 2784 4642 6722 8581
0701 1619 2870 4940 6752 8614
0720 1826 2896 4981 6784 8849
0731 1921 2907 5114 6814 8921
0767 2029 3236 5131 6926 9006
0811 2123 3245 5351 6988 9071
0813 2133 3321 5546 7135 9154
1048 2145 3389 5555 7174 9346
1102 2190 3520 5613 7219 9373
1136 2242 3548 5797 7432 9515
1357 2358 3645 5901 7888 9638
1391 2404 3673 5936 8004 9672
1412 2449 3830 6009 8018 9798
1460 2532 4152 6056 8026 9808
1512 2679 4173 6304 8370 9992
1517 2714 4460 6645 8371
1572 2746 4503 6646 8482

DEAR SERIES Dr No:22
1st Prize Rs.100000/- 189302
2nd Prize Rs.7000/- 44240
3rd Prize Rs.3500/-
15542 16043 20806 26423 48702
50106 63641 75753 82930 84927
4th Prize Rs.200/-
0884 2070 6265 6484 7191
7226 7904 7969 8388 9071
5th Prize Rs.100/-
1086 1424 3331 3982 4071
4637 5094 6065 6936 8803
6th Prize Rs.50/-
0150 2320 3798 5167 6831 8537
0263 2347 3827 5204 6854 8561
0353 2474 3863 5243 7139 8614
0542 2845 3881 5607 7142 8677
0588 2848 3971 5711 7204 8706
0704 2967 3990 5771 7232 8729
0871 2969 4222 5798 7305 8824
0924 3070 4287 5828 7382 8853
1701 3417 4292 5917 7420 8934
1777 3447 4397 6220 7552 8967
1948 3511 4407 6256 7663 9025
1954 3513 4491 6349 7700 9308
1966 3574 4509 6418 8084 9672
1992 3616 4517 6672 8219 9865
2052 3629 4671 6758 8282 9918
2153 3733 4912 6760 8499
2159 3789 5111 6774 8515

THANGAM SERIES Dr No:22
1st Prize Rs.100000/- 475483
2nd Prize Rs.7000/- 50863
3rd Prize Rs.3500/-
09407 10532 16292 30454 36433
36883 82431 88192 90617 94267
4th Prize Rs.200/-
0557 0558 0636 2052 2640
3184 6087 7588 8432 9374
5th Prize Rs.100/-
1731 1928 2297 3194 4843
5242 8012 8971 9110 9356
6th Prize Rs.50/-
0053 1261 3127 4679 6373 7912
0131 1265 3457 4789 6434 8076
0142 1272 3516 4896 6487 8139
0237 1465 3765 5148 6564 8317
0336 1706 3806 5201 6618 8371
0382 2024 3824 5303 6699 8414
0412 2040 3863 5401 6736 8891
0566 2418 3904 5402 6752 8935
0716 2421 3959 5418 6954 9372
0737 2562 4011 5475 7025 9383
0781 2727 4083 5498 7163 9399
0849 2746 4087 5673 7307 9582
0979 2781 4210 5895 7313 9666
1052 2804 4225 5939 7320 9719
1069 2853 4269 6055 7534 9924
1095 3019 4479 6315 7607
1111 3106 4541 6342 7775

SWARNALAXMI SERIES Dr No:22
1st Prize Rs.100000/- 742800
2nd Prize Rs.7000/- 86583
3rd Prize Rs.3500/-
18535 29374 29827 31658 42589
53688 64392 64709 75791 97588
4th Prize Rs.200/-
0953 1043 2419 2433 2959
3154 4215 6248 8605 8992
5th Prize Rs.100/-
1027 1346 1919 3270 4565
4958 6503 7167 7308 9250
6th Prize Rs.50/-
0143 1299 3428 4749 6446 8500
0162 1459 3515 4887 6755 8542
0213 1964 3583 4979 6793 8730
0398 1988 3622 5004 6842 8749
0511 2043 3624 5067 6885 8849
0591 2076 3769 5070 7135 8860
0599 2256 3872 5153 7148 8997
0745 2797 3926 5502 7297 9072
0773 2817 3942 5534 7376 9109
0785 2896 4115 5677 7413 9301
0791 2919 4122 5687 7513 9591
0995 2976 4134 5729 7632 9747
1018 3031 4326 5792 7777 9894
1082 3051 4469 5912 7802 9900
1138 3222 4498 6162 8038 9904
1163 3227 4562 6329 8167
1228 3273 4671 6363 8260

LION SERIES Dr No:22
1st Prize Rs.100000/- 952737
2nd Prize Rs.7000/- 85342
3rd Prize Rs.3500/-
17224 28229 28363 39459 41198
41776 52298 63123 63538 74419
4th Prize Rs.200/-
1183 2632 2863 2929 4919
5792 7247 7396 7615 9790
5th Prize Rs.100/-
1728 2299 2779 3799 4222
4567 4673 5535 8321 9964
6th Prize Rs.50/-
0071 1950 3739 5734 7124 8457
0139 1998 4030 5832 7195 8551
0255 2081 4075 5981 7228 8868
0354 2098 4090 6023 7254 9039
0632 2385 4143 6165 7368 9091
0752 2542 4308 6179 7387 9134
0775 2629 4374 6268 7433 9154
1064 2674 4506 6271 7583 9204
1175 2689 4570 6295 7645 9285
1251 3020 4650 6512 7817 9333
1294 3071 5008 6607 8011 9478
1433 3086 5374 6623 8121 9490
1567 3307 5468 6696 8155 9541
1658 3313 5471 6930 8202 9680
1795 3438 5522 6977 8326 9984
1913 3595 5553 7047 8403
1938 3689 5614 7077 8405

## జగన్‌కు అదానీ ముడుపుల వ్యవహారంపై ఏసీబీకి ఫిర్యాదు

**విజయవాడ నవంబర్ 26 ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ హయాంలో అప్పటి సీఎం జగన్‌కు అదానీ సంస్థ లంచం ఇచ్చిన వ్యవహారంపై ఏసీబీకి ఫిర్యాదు అందింది. సెంటర్ ఫర్ లిబర్టీ సంస్థ వ్యవస్థాపకుడు నల్లమోతు చక్రవర్తి ఫిర్యాదు చేశారు. జగన్‌కు అదానీ సంస్థ రూ.1750 కోట్ల లంచం ఇచ్చినట్లు అమెరికా ఏజెన్సీ విచారణలో తేలిందని అందులో ఆయన పేర్కొన్నారు. సెకితో అదానీ కంపెనీ ఒప్పందంపై విచారణ జరపాలని బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# సిఐడి మాజీ ఎఎస్పీ విజయపాల్ అరెస్టు

>> ఆసుపత్రి వైద్యనివేదిక ఇచ్చిందని,దానిలో స్పష్టంగా అన్ని అంశాలు ఉన్నాయని లూథ్రా తెలిపారు. **రఘురామ న్యాయపోరాటం:** 2021 నుంచి ఇప్పటి వరకు ఒక్క రోజు రఘురామకృష్ణమరాజు ఖాళీగా కూర్చోలేదని, న్యాయపోరాటం చేస్తూనే ఉన్నారని సుప్రీం కోర్టుకుఆయన తరుపు న్యాయవాది సీయోదన్ తెలిపారు. రఘురామకృష్ణమరాజును మెజిస్ట్రేట్ ఎదుట ప్రవేశపెట్టిన ఆయన కాళ్ళపైన గాయాలను న్యాయవాధికారికి చూపగా ఆ వివరాలను అధికారికంగా నమోదు చేశారని ధర్మాసనానికి సియోధన్ చెప్పారు. సుప్రీంకోర్టు సూచనలతో స్వతంత్ర దర్యాప్తు చేయాలని ఏపీ హైకోర్టులో రెట్‌పిటిషన్ దాఖలు చేసినట్లు ఆయన సుప్రీంకోర్టుకు వెల్లడించారు. ఇంకా ఆ పిటిషన్ హైకోర్టులో పెండింగ్‌లో ఉందని రఘురామకృష్ణ న్యాయవాది తెలిపారు. మరోసారి వాదనలు వినిపించేందుకు సిద్ధం కాగా మెజిస్ట్రేట్ నమోదు చేసిన వివరాలపై సమాధానం ఉందా అంటూ విజయపాల్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీని సుప్రీం కోర్టు ప్రశ్నించింది. ఎలాంటి సమాధానం చెప్పకపోవడంతో కేసు విచారణను సుప్రీంకోర్టు ముగించింది. విజయపాల్ పిటిషన్ కొట్టివేస్తూ జస్టిస్ విక్రమనాథ్, ప్రసన్న బి వర్లే ధర్మాసనం తీర్పు వెలువరించింది.

## స్వతంత్ర భారత్‌కు మూలస్తంభం రాజ్యాంగం

>> సాధించగలిగామని ముర్ము చెప్పారు. మహిళా రిజర్వేషన్లను ప్రస్తావించిన రాష్ట్రపతి ప్రజాస్వామ్యంలో మహిళా సాధికారత నవశకాన్ని ప్రారంభించుకున్నామని అన్నారు. రాజ్యాంగ నిర్మాణంలో ముఖ్యపాత్రపోషించి 15మంది నారీమణుల సేవలను గుర్తుచేసుకున్నారు. ఆ తర్వాత సభ్యులందరితో కలిసి రాజ్యాంగ పీఠికను సామూహిక పఠనం చేసారు. తొలుత రాజ్యాంగానికి సంబంధించిన రెండు పుస్తకాలు, 75వసంతాలకు గుర్తుగా స్మారక పోస్టల్ స్టాంప్‌ను విడుదల చేసారు. ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్ మాట్లాడుతూ దేశం కంటే వ్యక్తిగత విశ్వాసాలకు ప్రాధాన్యం ఇస్తే సాధించుకున్న స్వాతంత్ర్యం ప్రమాదంలో పడుతుందన్నారు. గందరగోళం సృష్టించడాన్ని ఒక వ్యూహంగా అమలుచేస్తే ప్రజాస్వామ్యానికి ముప్పు వాటిల్లుతుందన్నారు. నిర్మాణాత్మక చర్చలు ప్రజాస్వామ్య దేశాలయాల పవిత్రతను పెంపొందిస్తాయని అన్నారు. అంతకుముందు లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా ప్రారంభోపన్యాసం చేసారు. నాడు రాజ్యాంగసభలో సభ్యులు గౌరవంగా అభిప్రాయాలు పంచుకున్నారని అదే సాంప్రదాయం మనమంతా కొనసాగించాలని బిర్లా సూచించారు.

# రాష్ట్రంలో కొత్త టెక్స్‌టైల్ పాలసీ

>> తయారీలో పెట్టుబడులకు రాష్ట్రం ఉత్తమమైన వేదిక అవుతుందని సిఎం అన్నారు. పాలసీపై డ్రాఫ్ట్ పై సంతృప్తి వ్యక్తం చేసిన సిఎం దీనికి ఆమోదం తెలిపారు. రానున్న రోజుల్లో దీన్ని క్యాబినెట్ ముందుకు తీసుకురానున్నారు. టెక్స్ టైల్ పాలసీతో పాటు లెదర్ పాలసీపైనా సీఎం సమీక్ష చేశారు. మరింత కసరత్తు తరువాత లెదర్ పాలసీపై ముందుకు వెళ్లాలని సిఎం సూచించారు.

# మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డిపై పోక్సో కేసు

>> బాలికను అడ్డుకుని ప్రేమించాలంటూ వేధించారని, వారిని అడ్డుకునే క్రమంలో బాలికకు గాయాలయ్యాయని ఎస్పీ తెలిపారు. ఈలోపే కొందరు బాలికపై అత్యాచారం జరిగిందని ప్రచారం చేశారన్నారు రాజకీయ పార్టీలు, మీడియా అత్యాచారం జరిగిందని దుష్ప్రచారం చేయడం సరికాదని.. డాక్టర్లు, పోలీసులు, పాప తండ్రి ఏం చెప్పకుండానే ఇష్టం వచ్చినట్లు ప్రచారం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాలికపై దాడి చేసిన వారిని అదుపులోకి తీసుకున్నామన్నారు. ఆమె తండ్రి కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేశారు. రాజకీయ నేతలు అత్యాచారం జరిగిందని తప్పుడు ప్రచారాలు చేస్తూ పరువు తీస్తున్నారని ఆయన అప్పుడే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి తప్పుడు ప్రచారంతో తన బిడ్డ భవిష్యత్తును నాశనం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో బాలిక తండ్రి ఫిర్యాదుతో తాజాగా పోలీసులు కేసు నమోదు చేశారు.

## వారం - వర్జ్యం

తేది : 27-11-2024, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
ద్వాదశి పూర్తి
చిత్త పూర్తి
వర్జ్యం : 1.34-3.22
దు.11.41-12.26
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం** : దూరప్రాంత విషయాలు అనుకూలంగా ఉంటాయి. చేపట్టిన కార్యక్రమాలు సకాలంలో పూర్తిచేస్తారు.

**వృషభం:** ఇంటా, బయటా అనుకూలంగా ఉంటుంది. ఆస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు.

**మిథునం:**ఆప్తుల నుండి కీలక విషయాలు తెలుసుకొంటారు. వృత్తి, వ్యాపారాలు లాభిస్తాయి.

**కర్కాటకం** : ఉద్యోగులకు హోదాలు దక్కుతాయి. రాజకీయ, కళారంగాల వారికి సన్మానాలు.

**సింహం:**ధన, వస్తు లాభాలు పొందుతారు. చర్చల్లో పురోగతి. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం.

**కన్య** : దూరప్రాంతాల నుండి వచ్చిన సమాచారం ఆనందం కలిగిస్తుంది. నూతన వస్త్ర కొనుగోలు.

**తుల** : సోదరులను కలుసుకొని ఆనందంగా గడుపుతారు. ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా ఉంటుంది.

**వృశ్చికం:**పలుకుబడి కలిగిన వ్యక్తులను కలుసుకుంటారు. సంఘంలో విశేష గౌరవం లభిస్తుంది.

**ధనుస్సు:** సన్నిహితుల నుండి ముఖ్యమైన విషయాలు తెలుసుకుంటారు. విలువైన వస్తువులు కొనుగోలు.

**మకరం:** కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. భూసంబంధ విషయాలలో నూతన ఒప్పందాలు చేసుకుంటాయి.

**కుంభం:** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఉద్యోగులకు బదిలీల సూచన, ధనలాభం.

**మీనం** : రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి యోగదాయకమైన కాలం. శుభకార్యాలలో పాల్గొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



భారత రాజ్యాంగాన్ని పరిరక్షిస్తామని రైల్వే సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయిస్తున్న డిఆర్ఎం విజయకుమార్

# రాజ్యాంగం భారతీయ జీవన గమనాన్ని ప్రతిబింబించే సాధనం!

## రైల్వేలో ఘనంగా రాజ్యాంగ వజ్రోత్సవం..

**గుంతకల్లు రైల్వే,నవంబరు 26,ప్రభాతవార్త** భారత జీవన గమనాన్ని ప్రతిభింబించే గొప్ప సాధనం మన భారత రాజ్యాంగం అని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజనల్ రైల్వే మేనేజర్ ఎం విజయ కుమార్ పేర్కొన్నారు. భారతదేశ రాజ్యాంగ వజ్రోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం స్థానిక డిఆర్ఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో డిఆర్ఎం విజయ కుమార్ భారతదేశ ప్రజలమగు తాము భారతదేశ సార్వభౌమత్వాన్ని,సామ్యవాద,లౌకిక,ప్రజాతంత్ర ,రాజ్యాంగానికి లోబడి పనిచేస్తామని రైల్వే సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు. రాజ్యాంగం మేరకు పౌరులందరికి సామాజిక, ఆర్థిక, రాజకీయ, స్వాతంత్ర్యాలను, అంతస్తులను, అవకాశములను, సమానత్వాన్ని చేకూర్చుటకై అందరితో వ్యక్తిగత గౌరవం,జాతీయ సమైక్యత అఖండతలను సౌభ్రాతృత్వాన్ని పెంపొం దించుటకై సత్యనిష్ఠ పూర్వకంగా తీర్మాణించినట్లు ప్రతిజ్ఞ చేయించారు. 1949 నవంబరు 26న సంవిధాన భారత రాజ్యాంగ సభ ఆమోదించిందని పేర్కొంటూ 1950 జనవరి 26నుంచి భారతదేశం సర్వసత్తాక సామ్యవాద, లౌకిక,ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యాంగంగా అవతరించిందన్నారు. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి ప్రాథమిక,పౌర హక్కులను,బాధ్యతలను కల్పించిందని రాజ్యాంగ ఆవిర్భావం,విశిష్టతలను ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు డిఆర్ఎం సుధాకర్,సిఎంఎస్ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, సీనియర్ డిపిఒ జయశంకర్ చౌహాన్,క్యాప్రిల్ అరోరా,కీలక విభాగాల ఉన్నతాధికారులు టి మురళీక్రిష్ణ,మనోజ్,శ్రావణ్ కుమార్,శ్రీకాంత్ రెడ్డి,వీరయ్య,సుదర్శన్ రెడ్డి, యల్లయ్య, పగడాల వి. రామిరెడ్డి, శ్రీనివాస్, తేజ్ దీప్,మంగాచార్యులు,ముఖేష్ కుమార్‌సింగ్, మణికుమార్,చంద్రశేఖర్,మధునసాధన్ రావు,ఆయా విభాగాల సంబంధిత ఉన్నతాధి కారులు, సీనియర్ సబార్డినేట్లు,రైల్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రికార్డుస్థాయిలో రాహుకేతుదోష నివారణ పూజలు

**శ్రీకాళహస్తి,నవంబర్ 26 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో మంగళవారం కూడా భక్తుల రద్దీ తగ్గలేదు.రాహుకాల సమయంలో రద్దీ బాగా కనబడింది.మంగళవారం 20వేలకు మించి భక్తులు దర్శనం చేసుకున్నట్లు అధికారులు ప్రకటించారు.కాగా రాహుకేతుదోష నివారణ పూజలు కూడా రికార్డు స్థాయిలోనే జరిగాయి. ఉదయం నుంచి ఆలయంలోని అలంకార మండపంలో లక్ష బిల్వార్చన,లక్ష కుంకుమార్చనలు జరుగుతుండగా,చెంగల్వరాయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా తేరువీధిలోని షణ్ముఖ స్వామి ఆలయంలోనూ, కుమారస్వామి తిప్పపై వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఉదయం నుంచి వర్షం ముసార పట్టుకున్నా పట్టించుకోలేదు. ఉదయం నుంచి ఆలయంలో భక్తుల సమస్యలను పరిశీలించుకుంటూ పరిష్కరిస్తూ ఇఓ టి.బాపిరెడ్డి పర్యవేక్షించారు. ఓ వైపు సామాన్య భక్తులు మరో వైపు అతిథులతో ఆలయం కిట కిట లాడింది.ఇటీవల శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి సూచనలతో ఇఓ బాపిరెడ్డి ఎవ్వరైనా టిక్కెట్లు కొనుగోలు చేసియే ప్రవేశించాలని నిర్ణయించారు.దాంతో రోజుకు కనీసం రూ.70 నుంచి 80 వేలు పెరిగినట్లు రికార్డులు చెబుతున్నాయి.అంతేకాక ప్రత్యేక దర్శన టిక్కెట్లు ద్వారా ప్రతి రోజూ వేల రూపాయలు ఆదాయాలు వస్తున్నాయి. మంగళ వారం ప్రత్యేక టిక్కెట్లు విక్రయాలను పరిశీలిస్తే రూ.200ల ప్రత్యేక దర్శనం టిక్కెట్లు ద్వారా 1407 మంది ప్రవేశించగా రూ.50ల టిక్కెట్లును కొనుగోలు చేసి 1905 మంది దక్షిణ గోపురం గుండా ప్రవేశించారు. కాగా రాహుకేతుదోష నివారణ పూజల వివరాలు పరిశీలిస్తే రూ.500ల టిక్కెట్లు కొనుగోలు చేసి 2283 మంది, రూ.750ల టటిక్కెట్లు కొనుగోలు చేసి 835 మంది, రూ.1500ల టిక్కెట్లు కొనుగోలు చేసి 273,రూ.2500టిక్కెట్లు కొనుగోలు చేసి 242 మంది విఐపిల టిక్కెట్లు రూ.5వేల వి కొనుగోలు చేసి 82 మంది పూజలు చేయించుకున్నారు. కాగా అభిషేకాలకు కూడా విశేషంగా భక్తులు పాల్గొన్నారు. 73 అభిషేకాలు జరిపించుకున్నారు. మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 31 జరిగాయి. శనీశ్వరాభిషేకాలు 9 హోమాలు 7 మృత్యుంజయస్వామి అభిషేకాలు 5,కేశ ఖండన 14, ప్రసాదాలు 20వేలు అమ్ముడు అయినట్లు తెలిపారు.



రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటున్న భక్తులు

# విద్యార్థులు చదువుతోపాటు ఆటలు ఆడేలా ప్రోత్సహించాలి : మంత్రి మండిపల్లి రాంప్రసాద్

**వీరబల్లి, నవంబర్ 26, ప్రభాత వార్త :** ఉపాధ్యాయులు విద్యార్థుల కు చదువుతోపాటు క్రీడలను కూడా ప్రోత్సహించాలని రాష్ట్ర క్రీడ, రవాణా, యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని వంగిమల్ల పంచాయతీ ఉప్పరపల్లె లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 9 వ తరగతి చదువుతున్న రెడ్డి కావ్య శ్రీ అనే అమ్మాయి ఇటీవల మధ్యప్రదేశ్ లో 68వ జాతీయ కబడ్డీ పోటీలలో మంచి ప్రతిభ కనబరిచినందుకు మధ్య ప్రదేశ్ విద్యా శాఖా మంత్రి, సెంట్రల్ కేంద్ర క్రీడా శాఖ మంత్రి చేత అభినందనలు పొందింది. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉప్పరపల్లిలో విద్యార్థినికి అభినందన సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడ యువజన రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజర య్యారు. ముందుగా విద్యార్థులు పాఠశాలకు 500 మీటర్ల వరకు అటు ఇటు నిలబడి పూలు చేత బట్టి ఘనంగా స్వాగతం పలికారు అనంతరం అక్కడ ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ. పల్లెల్లోనే రత్నాలు లాంటి విద్యార్థులు ఉంటారని వారిని కాస్త మెరుగు పెడితే ఆణి ముత్యంల మెరుస్తారని అన్నారు. ముఖ్యంగా రాయచోటి పరిసర ప్రాంతాలలోనీ విద్యార్థులకు ఎక్కువ ర్యాంకులు వస్తాయని తెలిపారు. కష్టపడడం పోటీలో విజయం సాధిం చడం రాయచోటి పరిసర ప్రాంతాల విద్యార్థులకే చెల్లునని ఆయన ప్రశంసించారు. అలాగే చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణిస్తున్న ఇలాంటి విద్యార్థులను రాష్ట్ర ప్రభుత్వం తరఫున అభినందించారు. వీరికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఎలాంటి సహాయ సహకారాలైన అందిస్తామని తెలిపారు. ఒక విద్యార్థి ఇంతటి ఘనవిజయం సాధించిందంటే దానికి ముఖ్యంగా విద్యార్థి తల్లిదండ్రులు ఉపాధ్యాయులే కారణమని పాఠశాల ఉపాధ్యాయులను విద్యార్థిని తల్లిదండ్రులను అభినందించారు. ప్రతి విద్యార్థికి ఎల్కేజీ నుండి ఇంజనీరింగ్ మెడిసిన్ ల వరకు విద్యుత్ తో పాటు క్రీడలను కూడా ప్రోత్సహించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించినట్లు తెలిపారు. అనంతరం పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు తెలిపిన పాఠశాల సమస్యలైన కాంపౌండ్ వాల్, బాత్రూం, ఆర్వో వాటర్ ప్లాంట్‌లను ఆరు నెలల్లోనే నిర్మించి విద్యార్థులకు వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం విద్యార్థిని విద్యార్థి తల్లిదండ్రులైన రజిత చిన్న రెడ్డప్ప రెడ్డిలను అభినందించారు అనంతరం కబడ్డీలో గణిత సాధించిన విద్యార్థి ఆయన సన్మానించారు.



# చిన్నకేసుకే వణికిపోతున్న డేరింగ్ వర్మ

**ఒంగోలు, ప్రభాతవార్త** 'ఆర్జీవీ' ఈ పేరే ఒక సంచలనం. ఒక రకంగా కాంట్రవర్సీకి కేరాఫ్. ఆయన మాట్లాడే తీరు నచ్చని వాళ్ళు ఎందరుంటారో ఆయన స్పీచ్‌లను, ఫిలాషఫీని ఫాలో అయ్యే యూత్ అంతకంటే ఎక్కువ ఉంటారు. ప్రతి విషయంపై డీప్ సబ్జెక్టు కలిగి ఉన్న వర్మకు ఉన్న ఫాలోలింగ్ అంతా ఇంతా కాదు. తెలుగు సినిమాతో మొదలైన ఆయన ప్రయాణం బాలివుడ్ వరకు సాగింది. సంచలన దర్శకుడిగా మంచి పేరు తెచ్చుకున్నారు. ఎన్నో హిట్, మరెన్నో కాంట్రవర్సీలకు కేరాఫ్‌గా ఉన్న ఆర్జీవీ ఎన్ని విమర్శలు వచ్చినా తగ్గరు. ముంబైలో అండర్ వరల్డ్ రాజ్యమేలుతున్న వేళ డాన్‌లను కూడా గెలికి వెనక్కు తగ్గలేదు వర్మ. రాయలసీమ ఫ్యాక్షనిస్టుల విషయంలో సినిమాలు తీసి కూడా దేర్‌గా ఫేస్ చేశారు. తరువాత అండర్ కంటెంట్ మూవీలు, వెబ్ సిరీస్‌లు తీసి మహిళల నుంచి తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నారు. అలా ఎన్నో విషయాలలో కార్నర్ అయిపోయి పరిస్థితి వచ్చినా తన చాకచక్యంతో ఎక్స్‌కేప్ అవుతూ ఎక్కడా దొరక్కుండా తప్పించుకుంటూ వచ్చారు. కానీ ఇప్పుడు ఒకే ఒక్క కేసు డేరింగ్ వర్మను భయపెడుతుంది. సినిమా పరంగా ఎన్నో ప్రయోగాలు చేసిన ఆర్జీవీ వైసీపీకి సపోర్టుగా చంద్రబాబు, లోకేష్, పవన్ లను టార్గెట్‌గా సినిమాలు తీయడం, వారిపై సోషల్ మీడియాలో మార్ఫింగ్ ఫొటోలు పోస్టులు పెట్టడంతో ఇర కాటంలో పడిపోయారు. 2019 ఎన్నికల ముందు లక్ష్మీస్ ఎన్టీఆర్ అనే సినిమా తీశారు. అందులో చంద్రబాబుతో పాటు నందమూరి కుటుంబ సభ్యులను తప్పుగా చూపించారన్న కారణంతోనే ప్రమోషన్‌ను అప్పుడు ఎన్టీఆర్ టీడీపీ అభిమానులు అడ్డుకున్నారు. నాటి నుండి టీడీపీ, చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్ అన్నట్లుగా సోషల్ మీడియాలో రెచ్చిపోయారు. ఆర్జీవీ 2019 ఎన్నికల్లో ఓడిపోయిన జనసేన పార్టీపైన సైటారికల్ సినిమా తీశాడు. ఇక చంద్రబాబు లోకేష్, పవన్ కళ్యాణ్‌పై కూడా పోస్టులు పెట్టేవాడు వర్మ. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పాత చిట్టా మొత్తం బయటకు తీశారు. అందులో భాగంగానే ప్రకాశం జిల్లా మద్దిపాడు పోలీసు స్టేషన్‌లో వర్మపై కేసు నమోదైంది. వ్యూహం సినిమా ప్రమోషన్ టైంలో చంద్రబాబు, లోకేష్ మార్ఫింగ్ ఫొటోలతో కేసులు పెట్టారంటూ ఫైల్ అయిన కేసులో విచారణకు రావాలని పోలీసులు ఆర్జీవికి నోటీసులు ఇచ్చారు. అప్పటి వరకు సోషల్ మీడియాలో పులి లాగా రెచ్చిపోయిన వర్మ ఒక్క సారిగా సైలెంట్ అయిపోయారు. నన్ను కాపాడండి అంటై హైకోర్టు మెట్లు ఎక్కేశాడు. తప్పుడు కేసులు పెట్టారంటూ పిటిషన్ పెట్టాడు. తనను అరెస్టు చేసి థర్డ్ డిగ్రీ ప్రయోగించే అవకాశం ఉన్నట్లు మొరపెట్టుకున్నారు. అరెస్టు నుంచి రక్షణ కల్పించాలని ఆర్జీవీ ఏపీ కోర్టును ఆశ్రయించగా కోర్టు అందుకు ఒప్పుకోలేదు. ఈ నెల 19 విచారణకు హాజరు కావాల్సి ఉండగా తనకు నాలుగు రోజులు సమయం కావాలంటే ఆర్జీవీ అదే రోజు పోలీసులకు సమాచారం ఇచ్చారు. తరువాత 25 న విచారణకు హాజరు కావాలంటూ మరో సారి నోటీసులు పంపారు. గడువు ముగిసిన విచారణకు హాజరు కాకపోవడంతో అరెస్టు చేసేందుకు హైదరబాద్ లోని ఆయన నివాసానికి పోలీసులు వెళ్లారు.



ఆలయంలో మంత్రి వంగలపుడి అనిత

# శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న హోం మంత్రి అనిత

**శ్రీశైలంప్రాజెక్టు,నవంబర్26,ప్రభాతవార్త** కార్తికమాసం పర్వదినంను పురస్కరించుకోని మంగళవారంనాడు ఉదయం ఏపి హోంశాఖ మంత్రి వంగలపుడి అనిత కుటుంబ సమేతంగా శ్రీశైల మల్లన్న దర్శనార్థమై చేరుకోవడం జరిగింది.ఆలయం రాజగోపురం వద్ద అదికారులు,అర్చకస్వాములు సంప్రదాయ బద్ధంగా సాదర స్వాగతం పలికారు. తదనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉభయ దేవాలయాలను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.తదుపరి అమ్మవారి ఆలయ ప్రాకార మండపంలో వేదపండింతులు వేధాశీర్వచనములు వల్లించగా అర్చకస్వాములు తీర్థప్రసాదాలను అందించారు.అనంతరం దేవస్థానం అధికారులు శేషవస్త్రములతో సత్కరించి లడ్డు ప్రసాదాలను అందజేసారు. తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల చిత్రపటంను భహుకరించారు.

# దేశంలోనే తొలిసారిగా వర్చువల్ ఇంటరాక్టివ్ ఏరియా డిజిటల్ సిస్టం

## - కుప్పంలో 10లక్షలతో ఏర్పాటు.. గూగుల్ మీట్ ద్వారా పర్యవేక్షణ!



కుప్పం ఎంపిడిఓ సాయిలహరి

**కుప్పం, నవంబర్ 26 ప్రభాతవార్త** దేశంలోనే తొలిసారిగా వర్చువల్ ఇంటరాక్టివ్ ఏరియా (వయా) డిజిటల్ సిస్టం సిఎం చంద్రబాబు నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలో అందు బాటులో తీసుకు వచ్చారు. కుప్పం మండల పరిషత్ కార్యాలయంలో సుమారు 10లక్షల వ్యయంతో ఈ డిజిటల్ వర్చువల్ విధానాన్ని ఏర్పాటుచేశారు. ఈ విధానం ద్వారా నేరుగా వర్చువల్ విధానంలో సభలు, సమావేశాలు నిర్వహించడం, గ్రామ సచివాలయ వ్యవస్థ, ఉపాధిహామీ పనులను పర్యవేక్షించడం చేయవచ్చు. ప్రజలు కూడా నేరుగా పాల్గొనే అవకాశం కల్పించారు. బుధవారం కుప్పం మండల కార్యాలయంలో ఈ వయా డిజిటల్ టెక్నాలజీ సిస్టమ్‌ను శాసనమండలి విప్, ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఏపిఎస్ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం ప్రారంభిస్తారు. తొలిసారి దేశంలో వయా టెక్నాలజీని వినియోగించనున్న కుప్పం ఎంపిడిఓ సాయిలహరి ఈసందర్భంగా ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశాల గురించి పాత్రికేయులకు వివరించారు. కుప్పం మండలంలో ఇప ్పటికే 21 గ్రామ పంచాయతీల్లో సిసి టివిలు, కెమెరాలు ఏర్పాటుచేయించామన్నారు. వీటిని జిపిఎస్ విధానం, బార్‌కోడింగ్ విధానంతో వర్చువల్ విధానంలోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. సభలు, సమావేశాలు, ఉపాధిహామీ పనులను గూగుట్ మీట్ ద్వారా పర్యవేక్షణకు అవకాశం ఉందన్నారు. ఇ వయా టెక్నాలజీ ద్వారా ఆన్‌లైన్‌లో నేరుగా ఇంటరాక్ట్ అయ్యే అవకాశం ఉంటుందన్నారు. ఈ టెకా ్నలజీ వాడకం ద్వారా సచివాలయాల్లో ఉద్యోగుల పనితీరు, క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఉపాధిహామీ పనులను సైతం ఆన్‌లైన్‌లో పర్యవేక్షించే అవకాశం కలుగుతుందన్నారు.




# నకిలీ అఘోరీలు, స్వామీజీలను జైల్లో పెట్టాలి :

## గోవిందానంద సరస్వతిస్వామి

**గన్నవరం(కృష్ణా), నవంబర్ 26, ప్రభాతవార్త :** ఆంధ్రరాష్ట్రంలో స్వాములు, పీఠాధిపతులు, అఘోరీలు, నాగసాధువులుగా చెలామణి అవుతున్న నకిలీలపై సెక్షన్ 420 ప్రకారం కేసులు పెట్టి జైల్లో పెట్టాలని కర్నాటక పంపాక్షేత్రసాధకులు గోవిందానంద సరస్వతి స్వామిజీ ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో జరిగే ఐదురోజుల యాత్రలో పాల్గొనేందుకు మంగళవారం న్యూఢిల్లీ నుండి విమానంలో గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న స్వామీజీ విమానాశ్రయంలో మీడియాతో మాట్లాడుతూ మన రాష్ట్రంలో భక్తిముసుగులో స్వామిజీలు, అఘోరీలు నకిలీలు ఎక్కువయిపోయారని ఆవేదన వ్యక్తం చేసారు.

ఉత్తర భారతంలో జ్యోతిర్మఠంకు చెందిన అఘోరీలు, నాగసాధువులు హిమాలయాల పర్వతశ్రేణుల్లో ఎక్కడ ఉంటారో తమకు తెలుసన్నారు. వచ్చే ఏడాది జరిగే మహాకుంభమేళాకు జగద్గురు శంకరాచార్యుల వారి సైన్యం అసలైన అఘోరీలు, అఖాడాలు, నాగసాధువులు అక్కడకు వస్తారని చెప్పారు. కొంతమంది సన్యాసులు తమకు తాము పీఠాధిపతులుగా ప్రకటించుకుంటున్నారని, నకిలీ స్వాములను ప్రజలు ఎదిరించి నిలదీయాలని పిలుపునిచ్చారు. విశాఖపట్నంలోని స్వరూపానందేంద్రస్వామి నకిలీ పీఠాధిపతి అని స్పష్టం చేసారు. శృంగేరి నుండి విధుశేఖరభారతి ఆం ధ్రాలో తిరుగుతున్నారని ఆయన కూడా కేవలం భారతీతీర్థస్వామి వారి శిష్యులు, సన్యాసి మాత్రమేనని పీఠాధిపతి కాదని ఆయన తేల్చిచెప్పారు. నాలుగేళ్ళ అనంతరం తాను ఆంధ్రాకు వచ్చానని చెప్పిన ఆయన ఆంధ్రా అంటే సాంప్రదాయానికి,

ధర్మానికి, భక్తికి, సంస్కృతికి పెద్దపేరని వివరించారు. ఆదిశంకర భగవత్పాదుల వారు 2500 సంవత్సరాల క్రితం ఆంధ్రాకు వచ్చినప్పుడు రాష్ట్రప్రజల్లో నైతికి విలువలను చూసారని కాని ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయిందని ఆందోళన వ్యక్తం చేసారు. గత కొని రోజులుగా తెలుగు రాష్ట్రాల్లో హాల్‌చల్ చేస్తున్న అఘోరిని నకిలీ అఘోరి అని సరస్వతి స్వామి తేల్చిచెప్పారు. రాష్ట్రంలో తిరుగుతున్న నకిలీ పీఠాధిపతులను ప్రశ్నించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

# తిరుమల సమాచారం

## పిఎసి భవన నిర్మాణాల పురోగతిపై అధికారులతో సమీక్ష

**తిరుమల, నవంబర్ 26 (ప్రభాతవార్త ప్రతినిధి)** తిరుమలలో యాత్రికుల సౌకర్యార్థం టిటిడి నిర్మిస్తున్న నూతన యాత్రికుల వసతి సముదాయం (పిఎసి-5) నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని టిటిడి అదనపు ఇ.ఓ. హెచ్. వెంకయ్య చౌదరి ఆదేశించారు. మంగళవారం అన్నమయ్య భవన్‌లో నిర్మాణ పనులపై అధికారులతో ఆయన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఇంజనీరింగ్ అధికారులు వసతి సముదాయ నిర్మాణ పనుల స్థితిగతులపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ఎఇఒకు వివరించారు. ఇందులో భాగంగా 16 హాళ్లలో 8 హాళ్లలో ఫ్లోరింగ్ పనులు పూర్తయ్యాయని మిగతా పనులు చేయాల్సి ఉందని పేర్కొన్నారు. అనంతరం ఎఇఒ మాట్లాడుతూ వసతి సముదాయం నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. ప్రతి ఒక్క పనికి నిర్దేశిత గడువు నిర్ణయించుకుని పనులు వేగవంతంగా చేసేందుకు కృషి చేయాలన్నారు. భవనంలో భక్తులకు అన్ని మౌలిక వసతులు కల్పించేందుకు నాణ్యతలో ఎలాంటి రాజీ పడరాదని సూచించారు.

అలాగే పిఎసి -5లో భక్తుల కోసం ఏర్పాటుచేస్తున్న అన్న ప్రసాదం డైనింగ్ హాల్, కళ్యాణ కట్ట, డిస్పెన్సరీ సౌకర్యాలపై అధ్యయనం చేశారు. సమావేశంలో డిప్యూటీ ఇఒలు రాజేంద్ర, భాస్కర్, వెంకటయ్య, ఆశాజ్యోతి, ఎస్టేట్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, ఇఇలు వేణుగోపాల్, సుధాకర్, ఎలక్ట్రికల్ డిఇ చంద్రశేఖర్, హెల్త్ ఆఫీసర్ మధుసూధన్ ప్రసాద్, అశ్విని ఆస్పత్రి సివిల్ సర్జన్ డా॥ కుసుమ, కేటరింగ్ ప్రత్యేకాధికారి శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి హుండీలో పట్టపగలే దొంగతనం

**తిరుమల, నవంబర్ 26 ( ప్రభాతవార్త ప్రతినిధి )** తిరుమలలో అనూహ్య సంఘటన జరిగింది. భక్తుల కోర్కెలు తీర్చే శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలోని హుండీలో చోరీ జరిగింది. ఈసంఘటన కొంత ఆలస్యంగా వెలుగు చూసింది. ఈనెల 23వతేది మధ్యాహ్నం 2గంటల ప్రాంతంలో శ్రీవారి ఆలయంలోని స్టీల్ హుండీలోని కొంత నగదును గుర్తు తెలియని వ్యక్తి దొంగిలించాడు. అనంతరం అక్కడనుంచి పరారయ్యాడు. చోరీకి సంబంధించిన దృశ్యాలు దగ్గరలోని సిసి కెమెరాలో రికార్డు అయ్యాయి. దీంతో రంగంలో దిగిన భద్రతా సిబ్బంది సిసి టివి పుటేజ్ పరిశీలించి దొంగతనానికి పాల్పడిన యువకుడ్ని గుర్తించారు. యువకుడ్ని పట్టుకునేందుకు రంగంలో దిగిన పోలీసులు అదే రోజు అతన్ని అదుపులో తీసుకున్నారు. భద్రతా సిబ్బంది అతన్ని విచారించగా నిందితుడు నేరాన్ని అంగీకరించాడు.

అతని నుంచి 15వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు భద్రతాసిబ్బంది తెలిపారు.

కాగా చోరీకి పాల్పడిన నిఆందితుడు తమిళనాడులోని శంకరన్ కోవిల్‌కు చెందిన వేణులింగం అని పోలీసులు వెల్లడించారు. కేసు నమోదు చేసి పోలీసులు తదుపరి దర్యాప్తు చేస్తున్నారు.

# నదీ హారతుల్లో స్కై లేజర్స్

## వివిధ శాఖల అధికారులతో ఇఓ సమీక్ష

**శ్రీకాళహస్తి,నవంబర్ 26 ప్రభాతవార్త** సాధారణంగా నదులకు 12 సంవత్సరాలకు ఒక మారు పుష్కరాలు నిర్వహించటం ఆనవాయితి. అయితే దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయం కార్తీక మాసంలో జీవనది స్వర్ణముఖి నదిలో 'నదీ హారతులను' నిర్వహిస్తున్నారు.ఈ నేపథ్యంలో ఈ ఏడాది నదీ హారతుల్లో కొత్తదనం ఉండాలని స్థానిక శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించాలని మంగళవారం దేవస్థానం సమావేశం భవనంలో ఇఓ టి.బాపిరెడ్డి అధ్యక్షతన వివిధ శాఖల అధికారులకు సమీక్షించారు. శనివారం 'స్వర్ణమ్మ నదీహారతులను' నిర్వహించుటకు తుఫాను హెచ్చరికలు వెలువడటంతో ఏం చేయాలన్న అంశంపై సమీక్షించారు. శ్రీకాళహస్తీశ్వ రాలయంలో ప్రతి ఏడాది నిర్వహించే నదీ హారతులలో కొత్త అందాలను కల్పించాలని, కొత్త అనుభూతిని కల్గించే విధంగా తీర్చి దిద్దాలని ఎంఎల్‌ఏ సుధీర్‌రెడ్డి సూచించటంతో ఇఓ టి.బాపిరెడ్డి ఏర్పాట్లు చేయాలని సూచించారు. ముఖ్యంగా కొత్త ఎంఎల్‌ఏ,కొత్త ఇఓ మహాద్భుతంగా నిర్వహించారనే మంచిపేరు రావాలని ఇఓ బాపిరెడ్డి సూచించారు.ఈ ఏడాది స్కై లేజర్స్‌ను ఏర్పాటు చేయాలని అందుకు తగ్గట్లు ఏర్పాట్లు చేయాలని సూచించారు.ప్రతి ఏడాది నిర్వహించే రీతిలో కాకుండా కొత్తదనంతో నిర్వహించాలని తన సిబ్బందికి ముఖ్యంగా ఇంజనీరింగ్ అదికారులు చర్యలు తీసుకోవాలన్నారు.నదీ హారతులకు సంబంధించి వచ్చిన భక్తులకు కూర్చొని తిలకించటానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. ఎంఎల్‌ఏ సూచనలను సిబ్బంది దృష్టికి తెచ్చారు.వర్షం వచ్చినా ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలని వచ్చిన భక్తుల లగేజి భద్రపరచుకొనుటకు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేయాలని ఇక వచ్చిన వారి దాహం తీర్చటానికి నీళ్ళు, మజ్జిగను ఏర్పాటు చేయాలని సూచించారు. నదీ హారతుల సందర్భంగా గత కొంత కాలంగా ఆర్చకులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి చర్చించారు. హారతులిచ్చే అర్చకులు ఎదురుగా లైటింగ్ ఏర్పాటు చేయటంతో ఇబ్బందిగా ఉందని ఇఓ దృష్టికి తెచ్చారు.అంతేకాక గొడుగులు ముందు ఏర్పాటు చేస్తున్నారని కానీ తాము గొడుగుల కింద నిలబడి హారతులిచ్చే విధంగా ఏర్పాటు చేయాలని కోరారు. అందుకు తగ్గట్లు ఏర్పాటు చేయాలని ఇఓ బాపిరెడ్డి ఇంజనీరింగ్ ఇఇ మురళీధర్‌రెడ్డికి ఆదేశించారు.

ఈ సమావేశంలో డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, ఇఇ మురళీధర్‌రెడ్డి,డిఇఇ శ్రీనివాసులురెడ్డి, ఇరిగేషన్ ఎస్ఇ మదనగోపాల్, వేదపండితులు శివప్రసాద్ శర్మ, పౌరోహితులు అర్ధగిరి ఎఇఓ లోకేష్‌రెడ్డి,సిఐ గోపి,యుగంధర్, కస్తూరి, హేమమాలిని, విద్యాసాగర్‌రెడ్డి, రవి, నాగభూషణం నాయక్ తదితరులు పాల్గొన్నారు.



నదీ హారతులకు సంబంధించి ఇఓ బాపిరెడ్డి సమీక్ష

# చర్లపల్లి రైల్వేస్టేషన్ త్వరలో ప్రారంభం

## మల్కాజిగిరి-సీతాఫల్ మండి రైల్వే సెక్షన్‌ను తనిఖీల నిర్వహణ

**గుంతకల్లు రైల్వే,నవంబరు 26,ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన చర్లపల్లి రైల్వే స్టేషన్‌ను కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ త్వరలో ప్రారంభించనున్నట్లు సంబంధిత ఉన్నతాధికారులు తెలిపారు. ఇందులో భాగంగా జీఎం అరుణ్‌కుమార్ జైన్ ఆయా విభాగాలకు చెందిన సంబంధిత జోనల్ ప్రధాన అధికారులు సికింద్రాబాద్, హైదరాబాద్ డివిజన్‌లో డిఆర్ఎంలు, ఆయా డివిజన్‌లకు చెందిన సంబంధిత ఉన్నతాధికారులు ఈ తనిఖీలలో పాల్గొన్నారు. మల్కాజిగిరి-సీతాఫల్ నుండి సెక్షన్‌లో భద్రతా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో సికింద్రాబాద్ డివిజన్ డిఆర్ఎం భరతేష్ కుమార్ జైన్,హైదరాబాద్ డిఆర్ఎం లోకేష్ విష్ణోయ్ ఇతర ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. సెక్షన్‌లోని రైలు మార్గాల పటిష్టను,భద్రతను మరింతగా పటిష్టం చేయాలని ప్రణాళిక ప్రకారం సెక్షన్‌లో ప్లాన్ చేసిన భద్రతా పనులను త్వరగా పూర్తి చేయాలని జీఎం జైన్ అధికారులకు సూచించారు. మల్కాజిగిరి నుండి కాచిగూడకు అనుసంధానించే సీతాఫల్‌మండి కార్డ్ లైన్ జంట నగర ప్రాంతంలోని ముఖ్యమైన మార్గాలలో ఒకటి ఇది ప్యాసింజర్ ఎక్స్‌ప్రెస్ సూపర్‌ఫాస్ట్ రైళ్లతో సహా ఉత్తర,దక్షిణ ప్రాంతాల మధ్య రైళ్ల రాకపోకలకు దోహద పడుతుంది. కీలకమైన ఈ సెక్షన్ ఖాజీపేట-మల్కాజిగిరి(సికింద్రాబాద్ స్టేషన్‌లోకి వెళ్లకుండానే),నేరుగా కాచిగూడ వైపు వెళ్లే ఉత్తరు-దక్షిణ వైపు వెళ్లే రైళ్లను నేరుగా నడపడంలో ఈ మార్గం దోహద పడుతుంది. ఇటీవల చేపట్టిన ఆలుగడ్డ బావి జంక్షన్ సమీపంలో రోడ్డు అండర్ బ్రిడ్జి నిర్మాణంతో సహా డబ్లింగ్ పనుల వలన రోడ్డు వినియోగదారులకు సౌకర్యం లేకుండా విజయవంతంగా పూర్తి చేసి అందుబాటులోకి తెచ్చారు.



వార్త

చాలా మంది తమ అంతరాత్మలోకి వచ్చే గొప్ప ఆలోచనల్ని నిర్లక్ష్యం చేస్తారు. కానీ అవే ఆలోచనలు ఎదుటి వారిలో చూసి, అంతగొప్ప ఆలోచన వచ్చినందుకు ఆశ్చర్యపోతారు.

-సోమర్‌సెట్‌మామ్

# ప్రజారోగ్యాన్ని కాటేస్తున్న కాలుష్యం

కాలుష్య నివారణకై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆచరణయోగ్యం కాని విధానాలతో ప్రయోగాలు చేస్తూ సమస్యను రోజురోజుకు జటిలంచేస్తున్నాయి. ఫలితంగా పర్యావరణం విషతుల్యంగా మారుతున్నది. దేశవ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలు రకరకాల వ్యాధులకు లోనవుతున్నారు. మరెందరో దీర్ఘకాలిక వ్యాధులబారినపడి మంచానికే పరిమితమై అసువులు బాస్తున్నారు. కాలుష్యమేఘాలు దేశంలో అంతకంతకు విస్తరించడం ఆందోళన కలిగించే అంశం. ప్రధానంగా నగరాల పరిస్థితి దారుణంగా తయారవుతున్నది. వాయుకాలుష్యంతోపాటు, నీటి కాలుష్యం నగరాల ప్రజలను అతలాకుతలం చేస్తున్నాయి. మరొకపక్క రోజురోజుకు గ్రామాల నుండి నగరాలకు వచ్చేవారి సంఖ్య ఎక్కువ కావడంతో సమస్య పెరుగుతున్నది. మురికివాడల నిర్మూలనకు ఎంతగా ప్రయత్నాలు చేస్తున్నా మరొకపక్క ఎక్కడికక్కడ ప్రణాళిక, పద్ధతి లేకుండా కొత్తకొత్తవి పుట్టుకు వస్తున్నాయి. ఈకారణంగానే నగరాల పరిస్థితి అస్తవ్యస్తంగా మారుతున్నది. ముఖ్యంగా వాయుకాలుష్యం చలి కాలంలో విజృంభిస్తున్నది చెప్పొచ్చు. దీపావళి సందర్భంగా కాలుస్తున్న టపాకాయలు ఇతర పేలుళ్ల వాయుకాలుష్యానికి తోడై నగర ప్రజల జీవనాన్ని ప్రశ్నార్థకం చేస్తున్నాయి. ప్రధానంగా ఈ యేడాది దేశ రాజధాని ఢిల్లీలో వాయుకాలుష్యం ప్రమాద ఘంటికలను మోగిస్తున్నది. పరిస్థితి అదుపు తప్పుతుందనే సంకేతాలు వెలువడుతున్నాయి. నేతల అసమర్థత, సమన్వయలోపం లాంటి ఎన్నో కారణాలతో కాలుష్యభూతం ఈ యేడాది కూడా ఢిల్లీలో ప్రమాదకరస్థాయికి మించిపోయింది. వాయునాణ్యత సూచీలో ఇది 422కు మించిపోయినట్లు సూచిస్తున్నది. గత వారం, పది రోజులుగా ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్రరూపం దాల్చడంతో నగరవాసులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. చివరకు ఊపిరిపీల్చుకోవడమే కష్టతరంగా మారుతుంది. పరిస్థితి విషమిస్తుండడంతో తాత్కాలిక చర్యలవైపు కేంద్ర, రాష్ట్ర పెద్దలు అడుగులు వేస్తున్నారు. విద్యాసంస్థలను మూసివేశారు.ఆన్‌లైన్ తరగతులకు అనుమతులు ఇచ్చారు. విమానాల రాకపోకలకు అంతరాయం కలుగుతున్నది. జనజీవనంపై కూడా ఈ కాలుష్యం తీవ్రప్రభావం చూపుతున్నది. ఇది ఈ యేడాది మాత్రమే కాదు గత పది,పన్నెండేళ్లుగా పెరుగుతూనే వస్తున్నది. పాలక పెద్దలు తాత్కాలికమైన చర్యలతో సరిపెట్టుకుంటున్నారే తప్ప మూలాల్లోకి వెళ్లి ఈ వాయు కాలుష్యానికి ఫుల్‌స్టాప్ పెట్టే ప్రయత్నాలు జరగడంలేదనే చెప్పొచ్చు. ఈ యేడాది ఢిల్లీలోని ఆప్ ప్రభుత్వం ఇరవై ఒక్క అంశాలతో కాలుష్య కట్టడికి చర్యలు చేపట్టింది. కాలుష్యం తీవ్రంగా ఉండే ముఖ్యమైన ప్రాంతాల్లో డ్రోన్ల ద్వారా పర్యవేక్షించడం, ఉద్యోగులకు ఇంటి నుంచి పని చేసే అవకాశం కల్పించడం లాంటి చర్యలు చేపట్టారు. వాస్తవంగా 2021 సుప్రీంకోర్టు ఆదేశాలతో ప్రభుత్వం ఆర్డినెన్స్ తెచ్చింది. ఆ ఆర్డినెన్స్ ప్రకారం వాయు కాలుష్యం నియంత్రణకు కమిషన్‌ను కూడా ఏర్పాటు చేసింది. ఆ తర్వాత దీనిపై సమగ్రమైన చట్టమే చేసినా ఆశించిన ప్రయోజనాలు చేకూరలేదు.వివిధ అధ్యయనాల ప్రకారం సగం శాతం కాలుష్యం ఢిల్లీ నగరంలోనే పుడుతున్నది. మిగిలినది మాత్రం బయట ప్రాంతాల నుంచి వస్తున్నది. పరిసర రాష్ట్రాల్లో పంటల వ్యర్థాలను తగలబెట్టడం వల్ల కాలుష్యం ఢిల్లీ నగరాన్ని చుట్టుముడుతున్నది.ఢిల్లీ ఒక్కటే కాదు కోల్‌కతా, ముంబాయి, చెన్నై, బెంగళూరు తదితర పట్టణాల్లో వాయు నాణ్యత యేడాదియేడాదికిక్షీణిస్తున్నది. ప్రపంచ వాయునాణ్యత ప్రకారం కాలుష్యం అధికంగా ఉండే నగరాల్లో అరవైమూడు నగరాలు భారత్‌లోనే ఉన్నాయి. ఈ వాయుకాలుష్యంతో ప్రధానంగా ఊపిరితిత్తుల వ్యాధులు, గుండెపోటు,కేన్సర్ లాంటి వ్యాధులు కూడా పెచ్చరిల్లుతున్నట్లు అనేక నివేదికలు వెల్లడిస్తున్నాయి. భారత్‌లో కొన్ని నగరాల్లో వాయు కాలుష్యం తీవ్రంగా ఉంటూ మరికొన్ని నగరాల్లో పారిశ్రామిక కాలుష్యం అగ్రస్థానంలో ఉంది. వాయు కాలుష్య కేంద్రంగా హైదరాబాద్ నగరం కూడా చేరుకుంటున్నది. వాయుకాలుష్యంతో పాటు నిర్మాణ రంగం వల్ల వచ్చే గాలిలో ధూళికణాలు అధికంగా ఉన్నట్లు బయటపడింది. వాహన కాలుష్యం అదుపు తప్పిపోతున్నది. ఇక పారిశ్రామిక వ్యర్థాలు కూడా పర్యావరణానికి ప్రమాదకరంగా పరిణమిస్తున్నాయి. ఒక నాడు తాగునీరు అందించిన అనేక చిన్ననీటి వనరులు ఇప్పుడు పూర్తిస్థాయి కాలుష్య కాసారాలుగా మారి దుర్వాసన వెదజల్లుతూ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. భారత్‌లోని వాతావరణంలో ధూళికణాలు ఉండాల్సిన స్థాయి కన్నా నాలుగైదు రెట్లు అధికంగా ఉండి శ్వాసకోశ సమస్యలు, తద్వారా ప్రాణాంతక వ్యాధులకు దారితీస్తున్నాయని ఆ నివేదికలో వెల్లడయింది. ప్రజారోగ్యంపై తీవ్రప్రభావం చూపుతున్న ఈ కాలుష్యభూతాన్ని నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు అమెరికా, చైనా లాంటి దేశాలు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి నియంత్రించే మార్గంలో అడుగులు వేస్తున్నాయి. అందులో భాగంగానే బొగ్గు ఆధారిత విద్యుత్ కార్మాగారాల నిర్మాణాన్ని నిలిపివేశారు. ఇప్పటికైనా మన పాలకులు కళ్లు తెరవాలి. సమస్య తీవ్రతను గుర్తించి తాత్కాలిక చర్యలతో చేతులు దులుపుకోకుండా నివారణకు ఆచరణ యోగ్యమైన విధానాలతో నిర్దిష్టమైన ప్రణాళికతో అడుగులు వేయాలి. అన్నిటికంటే ముఖ్యంగా పర్యావరణం పట్ల సాధారణ ప్రజల్లో అవగాహన పెంచేందుకు త్రికరణశుద్ధిగా కృషి జరగాలి.

ఔన్నత్యం గల వ్యక్తి ఎన్ని సంవత్సరాలు జీవించవచ్చుననే దానికంటే ఎంతటి ఉన్నత విలువలు పాటిస్తున్నామనే విషయానికే ప్రాధాన్యతిస్తాడు.



సెనెకా

తమ పూర్వీకులందరూ సాధించిన ఘన విజయాలను గురించి గర్వపడని వారు, ముందు తరాల వారు తమని గుర్తించ గల ఏకార్యాన్నీ సాధించలేరు.



మెకాలే

# ప్రజావాక్కు



## తీగల కింద చెట్లు నాటొద్దు

**పచ్చదనం** కోసం రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటడం చేస్తుంటారు. రోడ్లవెంబడి విద్యుత్తులైను నడపబడి ఉన్నా అవేవీ పట్టించుకోకుండా మొక్కలు నాటేస్తున్నారు. అవి పెరిగి పెద్దయ్యాక విద్యుత్ తీగలకు అడ్డు వస్తుండడంతో వాటి కొమ్మలు కొట్టి వేసి మోడుగా మిగిలిస్తున్నారు. మొక్కలను నాటి వాటికి నీరుపోసి,జంతువుల నుండి కాపాడేందుకు ఫెన్సింగ్ వేసి వాటిని చెట్లుగా మార్చడం చాలా వ్యయ ప్రయాసతో కూడిన పని. ఇంత చేశాక విద్యుత్ సరఫరాకుఅంతరాయం ఏర్పడుతుందని మొక్కలను ఎదగనీయకుండా కొమ్మలు నరుకుతున్నారు. తద్వారా ప్రయాణికులకు నీడ, మంచి గాలి దూరమవుతున్నాయి. విద్యుత్తు తీగల కింద మొక్కలు నాటకుండా చూడాలి.

-చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరు జిల్లా

## పెరుగుతున్న దొంగతనాలు

**ఇటీవల** తెలంగాణ ఒక జిల్లాలో హిందూ దేవాలయాలలోని విగ్రహాలను దొంగలించడం లేదా ధ్వంసం చేయడం సంఘటన వాటిని పూజించే వారికే కాదు ఏ వ్యక్తి అయినా స్పందించే విషయం.దొంగలు నగల కోసం చేస్తారు. మరిబుద్ధిగల మానవుడికి ఇప్పటి లోకంలో అశాంతి, నాశనం చాలదా? ఇంకా బలప్రదర్శన ద్వారా ఏమి సాధిస్తారు.ఐకమత్యం లేక ఇప్పటికీ సమాజంలో దుర్భర పరిస్థితులు వెక్కిరిస్తున్నాయి. రాబోయే రోజుల్ని విషాదంగా మార్చి, పొందేదేమిటి? సామరస్య విధానమేపరిష్కారం.

-బొల్లోజు మేఘనాథమ్, విశాఖపట్నం

## మరో డీ.ఎస్సీపై భారీ ఆశలు

**తెలంగాణ** రాష్ట్ర ఏర్పాటు తర్వాత అనేక ఉద్యమాల ఫలితంగా 2017లో 8792 పోస్టులకు డీ.ఎస్సీ( టిఆర్టి) నోటిఫికేషన్ జారీఅయింది. మళ్ళీ 6 సంవత్సరాల తర్వాతమరో నోటిఫికేషన్ 5089పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేశారు.కొత్తప్రభుత్వం ఏర్పాటుతర్వాత అభ్యర్థులు ఒత్తిడి చేయగానే ఎన్నికల హామీ మేరకు పాతనోటిఫికేషన్ రద్దు చేసి 11062టీచర్ పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేశారు. అందులో దాదాపు 600 పోస్టు ఇంకా భర్తీ కాలేదు. కొన్ని జిల్లాల్లో అభ్యర్థులు జాయిన్ కాకుండా కొన్ని పోస్టు మిగిలినాయి వాటి స్థానంలో తర్వాత మెరిట్ అభ్యర్థులకు అవకాశం ఇవ్వాలి.

-రావుల రామ్మోహన్ రెడ్డి, హైదరాబాద్

## నీతి నియమాలు పాటించాలి

**దశాబ్దాలపాటు** కాపురంచేసి పిల్లలనుకని తరువాత మనస్సులు కలవట్లేదని విడాకుల ద్వారా విడిపోదామని నిర్ణయించుకోవడం మన భారతదేశంలోకూడా జరుగుతూండడం కొత్త కాకపోయినా బాధనుకలుగజేస్తోంది.వివాహమైన నెలరోజులకే విడిపోయిన జంటలను చూస్తున్నాము. ఈ మధ్య ప్రఖ్యాత సంగీత దర్శకుడు ఎ.ఆర్. రహమాన్ దంపతులు ముప్పది ఏళ్లు కాపురం చేసి ముగ్గురు పిల్లలను కని విడాకులు తీసుకుంటున్నారు.పిల్లలు ఏమైపోవాలి? ఎవరిదగ్గరుండాలి? తల్లి దండ్రుల ఆలనా పాలనవారికి దక్కుతుందా? ఇక్కడ మతం కాదు ముఖ్యం.ఆదర్శం, ధర్మం,నీతి నియమాలు పాటించాలి. భార్యాభర్తలు ఒకరిని మరొకరు అర్థం చేసుకునిసర్దు కుపోవాలి.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## వాహనాల వేగం ప్రమాదకరం

**ఈమధ్య** కొందరు ట్రిపుల్ రైడింగ్ చేస్తూ వాహనాలను వేగంగా నడుపుతూ ప్రమాదాలబారిన పడుతున్నారు. రోడ్డు దాటుతున్న పాదచారులని ఢీకొడుతూ వారి ప్రాణాలు పోవడానికి, అంగవైకల్యానికి కారణమవుతున్నారు.ట్రాఫిక్ రూల్స్ పాటించమని, హెల్మెట్ పెట్టుకోవాలని, ద్విచక్ర వాహనం పైన ఇద్దరు కంటేఎక్కువ మంది ప్రయాణించవద్దని, అతివేగం వద్దని ఎంతగానో ప్రచారం కల్పించి, జరిమానాలు విధిస్తున్నా కొందరు అస్సలు లెక్కచేయడంలేదు.అంతేకాదు రాంగ్ రూట్లో వెళుతూ ఇతర వాహనదారులని ఇబ్బంది పెడుతున్నారు. ప్రమాదాలకు కారకులవుతున్నారు. అతివేగంతో ప్రాణాల మీదకి తెచ్చుకుంటున్నారు. ఇప్పటికైనా వారుమేల్కొని ట్రాఫిక్‌రూల్స్ పాటిస్తూ, జాగ్రత్తగా వాహనాలు నడపాలి.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

## విధాన నిర్ణయం ప్రకటించాలి

**ఆంధ్రప్రదేశ్** ఆదర్శ పాఠశాలల్లో ప్రస్తుతం రెగ్యులర్ ప్రిన్సిపాల్స్, పీజీటీ,టీజీటీ టీచర్లు విద్యా సేవలను అందిస్తున్నారు. ఈ మోడల్ స్కూల్స్ గ్రామీణ ప్రాంతాల్లో విద్యా నాణ్యతను మెరుగుపరిచే లక్ష్యంతోఏర్పాటు చేయబడిన ప్రత్యేకమైన ఆంగ్ల మాధ్యమ పాఠశాలలు. ప్రస్తుతం ఈ పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోనే నడపబడుతున్నాయి. సిబ్బంది మాత్రం పలుసర్వీస్ అంశాల్లో సమస్యలు ఎదుర్కొంటున్నారు. పాఠశాలల్లో పనిచేస్తున్న రెగ్యులర్ టీచింగ్ సిబ్బంది తమ రిటైర్మెంట్ వయస్సును 60 ఏళ్ల నుంచి 62 ఏళ్లకు పెంచాలి.

-బి సురేష్, ఆంధ్రప్రదేశ్

మనవి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# కేంద్రప్రభుత్వం 'సెకి'లను నిలదీయాలి!

**అదాని ముడు పులు చెల్లింపులు, రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదింపులు అనధికారికంగా జరగడం వల్లనే అదానీ, జగన్లు ఇప్పుడు కుంభ కోణంతో మాకేమి సంబంధం లేదని అంటున్నారు. అయితే అదానిపై అమెరికా సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమీషన్, ఫారిన్ కరప్ట్ ప్రాక్టీసెస్ యాక్టను ఉల్లంఘించినట్టు తగిన ఆధారాలతో దర్యాప్తు సంస్థ కోర్టుకు సమర్పించిన నివేదికలో పేర్కొంది. ఇదేసమయంలో కోర్టుకు సమర్పించిన నివేదికలో అదాని నాటిముఖ్యమంత్రి జగన్‌ను కలిసిన విషయం ప్రస్తావించింది. ముడుపులను రాష్ట్రాలవారీగా ఏ రాష్ట్రానికి ఎంత మొత్తంలో లంచం ఇచ్చింది అనే వివరాలను అదాని సోదరుని కుమారుడు సాగర్ అదాని సెల్‌ఫోన్లో వున్నాయని, ఆ ఫోన్ను అమెరికా దర్యాప్తు అధికారులు స్వాధీనం చేసుకొన్నట్టుగా వార్తలు వచ్చాయి. ఈ స్థితిలో నేరస్థులు తప్పించుకొనే అవకాశాలు తక్కువ అని చెప్పవచ్చు.**



అన్నవరపు బ్రహ్మయ్య

భారతదేశం పరువును అదానీ ప్రపంచ విపణిలో పెట్టారు. వేలకోట్ల రూపాయల విద్యుత్ కుంభకోణం పూర్వాపరాలు తెలియాలంటే కేంద్ర ప్రభుత్వ సంస్థ సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సెకి) నిలదీయాల్సిన అవసరం వుంది. ఎందుకంటే అదానీ వేసిన నిర్వాకంమొత్తం సిడీని అడ్డుపెట్టుకొని చేసిందే. ప్రస్తుతం భారతదేశంలో 2023-24, మార్చినాటికి 4420 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుండగా,ఇందులో 43శాతం సోలార్, విండ్ వంటి పునరుత్పాదక విధానాల ద్వారా ఉత్పత్తి అవుతోంది. భవిష్యత్తు సంవత్సరాల రీత్యా ఈ మొత్తాన్ని 43 శాతం నుంచి 50 శాతానికి పెంచాలని లక్ష్యంగా పెట్టుకొన్నారు.ఈ లక్ష్యసాధనలో భాగంగా కంపెనీస్ యాక్ట్1956, సెక్షన్ 25నకు లోబడి సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అనే సంస్థను కేంద్రప్రభుత్వం ఏర్పాటు చేసింది. నిజానికి రాష్ట్రాలకు చెందిన విద్యుత్ పంపిణీ సంస్థలు/ రాష్ట్రాలతో సంప్రదింపులు జరిపి వారి అవసరం మేరకు మాత్రమే విద్యుత్ కొనుగోలుకు టెండర్లు పిలవాల్సి వుంది. సెకి కేంద్రప్రభుత్వ సంస్థ కావడం, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి అదాని అత్యంత సన్నిహితులు కావడం వల్ల సెకి అధికారులు ఎవరితో సంప్రదించకుండానే దేశవ్యాప్తంగా 12 గిగా వాట్ల(1 గిగావాట్ 1000 మెగావాట్, అదేవిధంగా ఒక మెగావాట్ = 10,00,000 విద్యుత్ వాట్స్) విద్యుత్ సంప్రదాయేతర విద్యుత్ కావాలంటూ నోటిఫికేషన్ జారీ చేసింది. ఆ నోటిఫికేషన్ ప్రకారం గౌతమ్ అదానీకి చెందిన అదానీ గ్రీన్ ఎనర్జీ అనే సంస్థ నుంచి 8గిగావాట్ల విద్యుత్, అమెరికాకు చెందిన అజూర్ పవర్ గ్లోబల్ అనే సంస్థనుంచి 4 గిగావాట్ల విద్యుత్తు్ను యూనిట్ రూ.2.54పైసల వంతున 25 సంవత్సరాలపాటు కొనుగోలు చేసే విధంగా పిపిఎ (పవర్ పర్చేజ్ అగ్రిమెంట్)లు కూడా చేసుకొంది. భారత ప్రభుత్వ సంస్థ సెకి నుంచి తనకు లభించిన కంట్రాక్టును చూపించి అదానీ సంస్థ అమెరికాలో ఇన్వెస్టర్ల నుంచి 2 బిలియన్ డాలర్ల మేరకు నిధులు సేకరించింది. ప్రస్తుత విద్యుత్ మార్కెట్లో అదానీ సంస్థ చెప్పిన ధరకంటే చౌకగా యూనిట్ 199 పైసలకే లభిస్తున్న నేపథ్యంలో అదానీ సంస్థ నుంచి విద్యుత్ కొనుగోలుకు ఏ రాష్ట్రం ముందుకు రాలేదు. దాంతో గౌతమ్ అదానీ రంగంలోకి దిగి వివిధ రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదింపులు జరపడం ప్రారంభించారు. ఆ సంప్రదింపులలో భాగంగానే ఆయా రాష్ట్రాలలోని ముఖ్యమంత్రులు, సంబంధిత అధికారులకు 2021-24 సంవత్సరాల మధ్యకాలంలో 2,029కోట్ల రూపాయల లంచాలను అందించారు. దాంతో యూనిట్ రూ.2.54 పైసలకు కొనుగోలు చేసేవిధంగా ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, రాజస్థాన్, జమ్ము కాశ్మీర్ రాష్ట్రాలు ముందుకు వచ్చాయి. ఒక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమే అదానీ సంస్థ నుంచి 1750 మెగావాట్ల విద్యుత్ కొనుగోలుకు ముందురాగా, మిగిలిన మూడు రాష్ట్రాలు కలిపి 680 మెగావాట్ల విద్యుత్ కొనుగోలు చేయడానికి ముందుకు వచ్చాయి. ఈ సందర్భంగానే అదాని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి 1750 కోట్ల రూపాయలు చెల్లించినట్లు అమెరికాలోని దర్యాప్తు సంస్థ ఆ దేశ న్యాయస్థానానికి సమర్పించిన నివేదికలో పేర్కొంది. అమెరికా దర్యాప్తు 1750కోట్ల రూపాయలను నేరుగా నాటి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి ఇచ్చినట్లు నివేదికలో పేర్కొనలేదు. కానీ, విద్యుత్ కొనుగోలు ఒప్పందానికి ముందు అదానీ జగన్మోహన్‌రెడ్డిని కలిసినట్టు మాత్రం ప్రస్తావించింది. సహజంగా విద్యుత్ కొనుగోలుకు సంబంధించి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలంటే ముందుగా విద్యుత్ పంపిణీ సంస్థ నుంచి ప్రతిపాదనలు సిద్ధంచేసి సంబంధింత మంత్రికి పంపాలి. ఆ మంత్రి నుంచి ముఖ్యమంత్రి పేషీకి, ఆ తర్వాత ఆ ప్రతిపాదనలను కేబినెట్ సమావేశంలో ప్రవేశపెట్టి ఆమోదించాలి. ఇందుకుగాను మొత్తంగా కనీసం 21 రోజులు పడుతుంది. కానీ అదానీ స్వయంగా నాటి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని కలసిన 48 గంటల వ్యవధిలోనే విద్యుత్ కొనుగోలుకు ఆమోదం లభించింది. అంతేకాకుండా రాష్ట్రంలో నాటి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని కలవడానికి ముందే అంటే జనవరి 2024లో, అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ స్విట్జర్లాండ్లోని దావోస్లో జగన్‌తో సమావేశమయ్యారని వార్తలు వచ్చాయి. మరో విశేషమేమిటంటే సెకితో సమావేశానికి నాటి ముఖ్యమంత్రి జగన్ తనను ఆహ్వానించలేదని ఆనాటి విద్యుత్‌శాఖమాత్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. ఈ నేపథ్యంలో లంచానికి సంబంధించిన వేళ్లన్ని జగన్ వైపు చూపిస్తున్నాయి. అదానితో ఒప్పందం కుదుర్చుకోవడానికి ముందే రాష్ట్రంలో యూనిట్ రూ.2.54 పైసల కంటే తక్కువ రేటుకి 6600 మెగావాట్ల విద్యుత్ కొనుగోలు ప్రైవేటు సంస్థతో ఒప్పందం కుదిరింది. ఆ ఒప్పందాన్ని రద్దుచేసి అదానీ సంస్థతోఒప్పందం కుదుర్చుకుంది. దీనివల్ల 1.10లక్షల కోట్ల రూపాయల అదనపు భారం ప్రజలపైపడింది. అధిక ధరలకు కొనుగోలు చేయడం వల్ల 2021-24 సంవత్సరాల మధ్య కాలంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజలనుంచి ట్రూఆప్ ఛార్జీల పేరిట 42 వేల కోట్ల రూపాయలు, ట్రాన్స్ మిషన్ ఛార్జీల పేరిట 30,660 కోట్ల రూపాయలు ప్రజల నుంచి అన్యాయంగా వసూలు చేసింది. ట్రూప్ ఛార్జీలు నేటికి కొనసాగుతూనే వున్నాయి. నిజానికి రాష్ట్రప్రభుత్వం అదాని సంస్థకు యూనిట్కు రూ.2.49 పైసల వంతున చెల్లించడానికి ఒప్పందం కుదుర్చుకొనే సమయంలో గుజరాత్‌కు చెందిన ఒక ప్రైవేటు సంస్థ యూనిట్కు 1.99 పైసలకు అమ్ముతోంది. అయినా జగన్ ప్రభుత్వం మాత్రం రూ.2,49పైసల వంతున చెల్లించడానికి ఒప్పందం చేసుకోవడం వెనుక ఉద్దేశ్యం ఏమిటో అర్థం చేసుకోవచ్చు. అంతేకాకుండా అదాని సంస్థ నుంచి విద్యుత్ కొనుగోలుకు దేశంలోని మెజారిటీ రాష్ట్రాలు అంగీకరించలేదు. కానీ జగన్ ప్రభుత్వం అంగీకారం తెలుపడంతో పాటు గంటల వ్యవధిలో మంత్రివర్గం కూడా ఆమోదం తెలిపింది. ఈ మొత్తం కుంభకోణానికి సెకి రాష్ట్ర ప్రభుత్వాలతో ముందుగా సంప్రదించకుండా విద్యుత్ కొనుగోలుకు టెండర్లు పిలవడం, పిపిఎలు కుదుర్చుకోవడమే కారణమనిచెప్పవచ్చు. ప్రధాన మంత్రితో తనకు స్నేహాన్ని పురస్కరించుకొనిఅదాని సెకిని తన సొంత జేబుసంస్థగా మార్చుకొన్నారనిచెప్పవచ్చు. అందువల్ల ఈ కుంభకోణం విషయంలో సెకిని,కేంద్ర ప్రభుత్వాన్నికూడా నిలదీయాల్సిన అవసరంవుంది.అదాని ముడుపులు చెల్లింపులు, రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదింపులు అనధికారికంగా జరగడం వల్లనే అదానీ, జగన్లు ఇప్పుడు కుంభకోణంతో మాకేమి సంబంధం లేదని అంటున్నారు. అయితే అదానిపై అమెరికా సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమీషన్, ఫారిన్ కరప్ట్ ప్రాక్టీసెస్ యాక్టను ఉల్లంఘించినట్టు తగిన ఆధారాలతో దర్యాప్తు సంస్థ కోర్టుకు సమర్పించిన నివేదికలో పేర్కొంది. ఇదేసమయంలో కోర్టుకు సమర్పించిన నివేదికలో అదాని నాటిముఖ్యమంత్రి జగన్‌ను కలిసిన విషయం ప్రస్తావించింది. ముడుపులను రాష్ట్రాలవారీగా ఏ రాష్ట్రానికి ఎంత మొత్తంలో లంచం ఇచ్చింది అనే వివరాలను అదాని సోదరుని కుమారుడు సాగర్ అదాని సెల్‌ఫోన్లో వున్నాయని, ఆ ఫోన్ను అమెరికా దర్యాప్తు అధికారులు స్వాధీనం చేసుకొన్నట్టుగా వార్తలు వచ్చాయి. ఈ స్థితిలో నేరస్థులు తప్పించుకొనే అవకాశాలు తక్కువ అని చెప్పవచ్చు. ●

# నేటి బాలలే రేపటి భావిభారత పౌరులు

చిలగాని జనార్థన్

నేటి బాలలే రేపటి భావిభారత పౌరులంటారు. నేటి బాలలు అన్ని రకాల వివక్షకు గురౌతున్నారు. ఆదరణకు నోచుకోవడంలేదు. అనేక సంఘటనలు, వివిధ సర్వేల నివేదికలే ఇందుకు నిదర్శనం. చిన్నారులపై లెంగికదాడులు, వేధింపులు, హత్యలు నిత్య కృత్యాలౌతున్నాయి. గర్భంలోనే వివిధ లోపాలు, ఆతరువాత 18ఏళ్ల వరకు వివిధ రుగ్మతలు, అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. వివిధ విభాగాల్లో ప్రపంచ, దేశవ్యాప్తంగా నిర్వహించిన సర్వేల నివేదికలు ఆందోళనలు కలిగిస్తున్నాయి. ప్రపంచంలో అత్యధికంగా ప్రిమెచ్యూర్ బేబీస్ ఇండియాలోనే పుడుతున్నట్లు బర్న్ టూ సూన్ సంస్థ నివేదిక వెల్లడించింది. సంవత్సర కాలంలో ప్రపంచ వ్యాప్తంగా కోటి 34లక్షల మంది నెలలు నిండని శిశువులు జన్మిస్తుండగా ఇందులో అత్యధికంగా ఇండియాలోనే 32లక్షల మంది ఉన్నట్లు నివేదిక వెల్లడించడం ఆవేదన కల్గిస్తోంది. తల్లుల్లో వివిధ లోపాలే కారణమని తెలుస్తుంది. బాలికల వివాహాలు, 35 ఏళ్లకు గర్భం దాల్చడం లాంటి కారణాలుగా వైద్యరంగ నిపుణులు విశ్లేసిస్తున్నారు. ఇక ఆకలి సూచిలో ప్రపంచంలో ఇండియా 105వ స్థానంలో నిలిచింది. పిల్లల్లో పౌష్టికాహార లోపం, మరణాల్లో శ్రీలంక, బంగ్లా, నేపాల్ కంటే భారత్ అధ్వాన్నంగా ఉన్నన్నట్లు గ్లోబల్ హంగర్ ఇండెక్స్ నివేదికలో స్పష్టమైంది. వయస్సు తగ్గా హైట్, వెయిట్ ఉండడం లేదనేది నివేదిక స్పష్టం చేస్తుంది. ప్రపంచ బ్యాంకు సైతం వెల్లడించిన నివేదికలో ఆశ్చర్యం కలిగించే అంశాలు వెలుగు చూశాయి. మన దేశంలో 12.9కోట్ల మంది దుర్భర జీవితాలు గడుపుతున్నారట. రోజుకు సగటున వారి ఆదాయం రూ. 181 మాత్రమే. దీంతో పిల్లల్లో పౌష్టికాహార లోపం, వివిధ రుగ్మతలతో బాధపడుతున్నట్లు స్పష్టమోతుంది. భారత ప్రభుత్వంతోపాటు ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు స్త్రీ, శిశు సంక్షేమశాఖల ద్వారా పలుపథకాలు అమలు చేస్తున్నప్పటికీ పూర్తిస్థాయిలో ఫలితాలు ఇవ్వడంలేదు.అంగన్‌వాడీ, బాలలకేంద్రాల్లో పలుకార్యక్రమాలు చేపడుతున్నాయి.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అంగన్‌వాడీ కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాల ద్వారా మహిళలు, పిల్లలకు పౌష్టికాహారం, బాలామృతం, సప్లిమెంటరీ న్యూట్రిషియన్ పంపిణీ చేస్తున్నట్లు ప్రకటిస్తున్నా, లక్ష్యం చేరడంలేదు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం, వసతిగృహాల్లో ఆహారం అందిస్తున్నా,పౌష్టికాహార లోపం బాధిస్తూనే ఉంటుంది. దీంతో పిల్లలు శారీరక, మానసిక, విద్యాపరంగా ఎదగడం లేదు. దేశ వ్యాప్తంగా బాలల హక్కులకు భంగం కలుగుతుంది. పిల్లలు వివిధ రూపాల్లో వివక్ష, వేధింపులకు గురౌతున్నానే ఉన్నారు.పేద,మధ్య తరగతి కుటుంబాల్లోని ఎక్కువ మంది పిల్లలకు పౌష్టిహారం, నాణ్యమైన విద్య, వైద్యం కలగానే ఉంటుంది. 2009లో విద్యాహక్కు చట్టం ద్వారా 6 నుండి 14ఏళ్లలోపు పిల్లలకు నిర్బంధవిద్య, 2020లో న్యూ ఎడ్యుకేషన్ పాలసీ ద్వారా 18 ఏళ్లలోపు పిల్లలకు ఉచిత విద్యను అందించేచట్టం వచ్చినా పెద్దగా ఫలితం లేకుండాపోయింది. సర్వశిక్ష అభియాన్ ద్వారా ఉచితపుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం పథకాలు పెద్దగా ఫలితాలు ఇవ్వడం లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇందులోని లోపాలను సరిదిద్దే ప్రయత్నాలు చేయడంలేదు. చట్టసభల్లో వీటిపై విస్తృతచర్చ, క్షేత్రస్థాయిలో అధికారుల్లో సమీక్షలూ నామ మాత్రంగానే ఉంటున్నాయి. ఈపరిస్థితుల్లో కేంద్రప్రభుత్వం మహిళా,శిశుసంక్షేమానికి తగినంత నిధులు కేటాయించాల్సి ఉండగా అత్తెసరు మాత్రమే కేటాయిస్తూ వివక్షచూపుతోంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ. 48లక్షలకు పైగా కేంద్రబడ్జెట్‌లో పోషన్ అభియాన్‌కు రూ.రూ.21,100కోట్లు, బేటీ పడావో బేటీబచావో స్కీమ్‌కు రూ.629 కోట్లుమాత్రమే కేటాయించడం పిల్లలు,మహిళా ఆరోగ్యంపై వివక్షకు నిదర్శనంగా చెప్పవచ్చు.ప్రభుత్వ పథకాల్లో లోపాలు, కుటుంబాల ఆర్థిక పరిస్థితులు, సమాజంలోని దురలవాట్ల ప్రభావం పిల్లలపై ప్రభావాలు చూపుతున్నాయి. తల్లిదండ్రులిద్దరూ దినమంతా కష్టపడితేగాని కుటుంబం గడువని పరిస్థితుల్లో పిల్లలపై తల్లిదండ్రుల పర్యవేక్షణ, సంక్షేమం చూసే పరిస్థితులు లేకుండా పోయాయి. దీంతో సమాజ ప్రభావం పిల్లలపై పడుతుంది. బాలలు తెలియకుండానే ప్రలోభాలకు గురౌతున్నారు. ఇంటర్‌నెట్ విస్తరించిన నేపథ్యంలో ప్రధానంగా సెల్‌ఫోన్‌ను పిల్లలు వినియోగించడంతో తప్పుడు మార్గాల్లో వెళ్తున్నారు. ప్రసార మాధ్యమాలు కూడా పిల్లలపై ప్రభావం చూపుతున్నాయి. ఆన్‌లైన్ గేమ్స్,ఇతర యాప్‌ల ప్రభావం పిల్లలపై పడుతోంది. చదువుకన్నా వీటికే ఎక్కువగా ప్రాధాన్యత ఇవ్వడం ఆందోళన కల్గిస్తుంది. వీటితోపాటు మత్తు పదార్థాల వ్యసనాలకు బానిసలౌతున్నారు. అత్యాచారాలు, లైంగిక వేధింపులు, హత్యలు దేశవ్యాప్తంగా పెరుగుతున్నాయి. ఏదో ఓ చోట పిల్లలపై అఘయిత్యాలు చోటు చేసుకోవడం సర్వత్రా చర్చకు తెరలేపుతున్నాయి. ●

# సర్వే కష్టాలు ప్రభుత్వ విద్యకు నష్టాలు!



మేకిరి దామోదర్

తెలంగాణ రాష్ట్రంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల(సమగ్ర ఇంటింటి కుటుంబ)సర్వే చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ సర్వే ఉద్దేశం రాష్ట్రంలోని షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, ఇతర బలహీన వర్గాల అభ్యున్నతి కొరకై వివిధ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి రాజకీయ అంశాలను మెరుగుపరచడానికి తగిన ప్రణాళికలు తయారు చేయడం, వాటిని అమలు చేయడానికి దోహదపడుతుందని ప్రభుత్వం భావిస్తుంది. ఇది మంచి పరిణామమే అయినప్పటికీ, ఈ విద్యాసంవత్సరం మధ్య భాగంలో ఈ సర్వేను చేపట్టడం, అందులో ఎస్జిటి ఉపాధ్యాయులనే ఈ సర్వేలో పాల్గొనేలా చేయడం జరిగింది. దీనివల్ల ప్రాథమిక విద్య నష్టపోతుందని చెప్పడంలో ఫోర్త్ ఎస్టేట్, ప్రతిపక్షాలు, ఉపాధ్యాయ సంఘాలు, పేరెంట్స్ కమిటీలు సరైన పాత్రను పోషించలేదనేది వాస్తవం. అయినా ప్రభుత్వ ఆదేశానుసారం ఎస్జీటీ ఉపాధ్యాయులు సర్వేలో అనేక కష్టాలు పడుతూ పలుచోట్ల ఎన్యుమరేటర్లకు ఎదురు ప్రశ్నలు వేసినా, చీత్కారాలు, చీవాట్లు, అమానుషంగా వారిపై కుక్కలతో దాడి చేయించినా, కూర్చోవడానికి కుర్చీలు ఇవ్వకున్నా, 75 ప్రశ్నలను బుక్‌లోని కోడ్లతో క్రోడీకరిస్తూ ఫార్మెట్ నింపడం జరిగింది. ఒకపూట బడి చెప్తూ మిగతా కాలంలో సర్వేను పూర్తి చేసి చివరి అంకానికి చేరినారు. వాస్తవంగా ఉపాధ్యాయులను బడికి, బోధనకు దూరం చేయరాదనే నిబంధన ఉన్నప్పటికీ, వాటిని పట్టించుకోకుండా ప్రభుత్వం వ్యవహరించడం జరిగింది. ఇలాంటి సర్వే గతంలో కేసీఆర్ ప్రభుత్వం చేసింది. ఆ వివరాలు నేటికీ బయటికి రాలేదు. అలాగే ఈ మధ్య బీహార్లో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సర్వే వివరాలను విధానపరమైన నిర్ణయాల్లో పరిగణనలోకి తీసుకోవడం లేదు. ఏదేమైనా ఒక వ్యవస్థను అంచనా వేయడానికి ఇంకో వ్యవస్థను బలిపీఠం ఎక్కించడం భావ్యం కాదు!. ఇలాంటివి వేసవి సెలవుల్లో చేయాలి. ఇప్పటికైనా ప్రభుత్వాలు వాస్తవాలు గ్రహించి ప్రాథమిక విద్య పటిష్టతకు పూనుకొని ముందుకు సాగాలి. ప్రాథమిక పాఠశాలల మూసివేతకు దారి తీస్తున్న పరిణామాల చూసినట్లయితే ప్రస్తుతం తెలంగాణ వ్యాప్తంగా జరుగుతున్న పరిణామాలను చూస్తుంటే? అదేనేమో అనిపిస్తుంది. ప్రాథమిక పాఠశాలలు గత కొన్ని రోజులుగా సర్వే



పేరుతో ఒంటి పూట బదులు మాత్రమే నడుస్తున్నాయి. ఇక సర్వే చివరి దశకు చేరుతోంది. ఇక పూర్తి సమయం చదువులకు కేటాయించుకోవచ్చు అని ఊహించుకునే తరుణంలో ఆన్లైన్ డేటా కూడా ఉపాధ్యాయులు దగ్గరుండి చేయించాలంటున్నట్లు తెలుస్తోంది. ఇదే జరిగితే "ముల్లే నక్కపై తాటి పండులా" మారింది. ప్రాథమిక పాఠశాల విద్య పటిష్టత మీద ప్రభుత్వానికి ఏపాటి చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుంది. దీనివల్ల మళ్లీ కొన్ని రోజుల పాటు బడులకు ఉపాధ్యాయులు, విద్యార్థులు దూరమయ్యే పరిస్థితి తప్పదు. తద్వారా ప్రాథమిక పాఠశాలలకు విద్యార్థులు శాశ్వతంగా దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతుంది. వీటిపై ఏ ఉపాధ్యాయ సంఘం నోరు మెదపకపోగా, ఖాళీగా ఏర్పడిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం పోటీపడి ఓటర్ల నమోదు, ప్రచారంలో తలమునకలై ఉన్నారు. కంటితుడుపు చర్యగా పేపర్ స్టేట్మెంట్స్ ఇచ్చి ఊరుకుంటున్న తీరు బాధ్యతారాహిత్యం కాదా!. ఉపాధ్యాయ సంఘ నాయకుల్లారా ఎస్జీటీ ఉపాధ్యాయుల ఎన్యుమరేషన్ డ్యూటీ పై ఎలాగూ మీరు స్పందించలేదు. ఎస్‌జిటి లకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు లేకపోవడమే నిర్లక్ష్యానికి కారణమా అనిఆందోళన చెందుతున్నారు. పైపెచ్చు ప్రాథమిక విద్య ప్రమాదపు టంచుల్లో ఉన్నా.. అంతే నిర్లక్ష్యంతో వ్యవహరిస్తారా!. ఒక్కసారి ఆలోచించండి. ఈరోజు ప్రాథమిక పాఠశాలలు మూసివేస్తే రేపు ఉన్నత పాఠశాలలే మూసివేయాల్సిన పరిస్థితి వస్తుందని ఏ సంఘం కూడా ఆలోచించకపోవడం గమనార్హం. ఇప్పటికైనా సంఘ నాయకులందరు కళ్లు తెరవండి. పాలకుల్లారా. ప్రాథమిక విద్యకు రాబోవు ప్రమాదాన్ని గుర్తించి డాటా ఎంట్రీ వర్కను ఉపాధ్యాయులకు కేటాయించకుండా చూడాల్సిన బాధ్యతనైనా భుజాలపై వేసుకోండి. ఒకవైపు సర్వే జరుగుతున్నప్పుడే గ్రామ కార్యదర్శి, సూపర్‌వైజర్లు, కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు, విద్యాధికారులు, ఎంపీడీవో, కలెక్టర్ లాంటి ఉన్నతాధికారులు సర్వేపై ట్రైనింగ్‌లో సరైన అవగాహన కల్పించకపోగా, పర్యవేక్షణ పేరుతో దినవారీ టార్గెట్ పెంచుకుంటూ వేగంగా చేయాలంటూ ఎస్‌జీటీలపై మానసిక ఒత్తిడి చేసినది కాదనలేని నిజం. మరోవైపు విద్యార్థులను, ఉపాధ్యాయులను చదువులకు దూరం చేసి పర్యవేక్షణ పేరుతో ఎస్జిటిలను మనోవేదనకు గురిచేయబోతుంది. ఇప్పటికే జిల్లా, రాష్ట్రస్థాయి కమిటీలు వేసి విద్యార్థుల అభ్యసన స్థాయి పర్యవేక్షణకు పూనుకోబోతుంది. ఎస్జిటి ఉపాధ్యాయులు చేయని నేరానికి శిక్షలు అనుభవించాల్సిందేనా!. ఇలా విద్యా సంవత్సరంలో అనేక బోధనేతర పనులను అప్పగిస్తూ ఉపాధ్యాయులను బలిపీఠం ఎక్కించడం భావ్యం కాదు?. వెంటనే ప్రభుత్వం ప్రాథమిక విద్యను పటిష్ట పరచడానికి ఉపాధ్యాయులకు బోధనేతర పనుల నుండి విముక్తి కలిగించి పూర్తి సమయాన్ని బోధన వైపు మళ్లించాల్సిన అవసరం ఉంది. ●

# ఉద్రిక్తతలకు దారితీసిన మేవాడ్ మహారాజు పట్టాభిషేకం



**జైపూర్, నవంబరు 26:** రాజస్థాన్‌లో ఉదయ్‌పూర్ రాజవంశంలో కొత్త మహారాజు పట్టాభిషేకం తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. మేవాడ్ 77వ రాజుగా పట్టాభిషిక్తుడైన విశ్వరాజ్‌సింగ్ ఆయన సహచరులను ఉదయ్‌పూర్ ప్యాలస్‌లోకి ప్రవేశం చకుండా రాజకుటుంబంలోని దాయాదులు అడ్డుకున్నారు. దీనితో ఇరు వర్గాలమధ్య తీవ్రస్థాయి ఘర్షణలు చెలరేగాయి. రాజ్‌పుత్ రాజు మహారాణాప్రతాప్ వారసులయిన మహేం ద్రసింగ్ మేవాడ్, అరవింద్‌సింగ్ మేవాడ్‌లమధ్య కొంతకాలంగా విభేదాలు కొనసాగుతున్నాయి. ఈక్రమంలో మేవాడ్ రాజ్య 76వ మహారాజుగా ఉన్న మహేంద్రసింగ్ ఇటీవలే కన్నుమూసారు. ఆయన కుమారుడు బిజెపి ఎమ్మెల్యే విశ్వరాజ్ సింగ్ మేవాడ్ 77వ రాజుగా సోమవారం పట్టాభి షేకం చేసారు. చితోర్‌ఘడ్‌కోటలో సోమవారం ఉదయం ఈ కార్యక్రమం నిర్వహించారు. ఆ తర్వాత సాంప్రదాయం ప్రకారం కులదైవం ఏక లింగనాథ్ ఆలయం, ఉదయ్‌పూర్‌లోని సిటీప్యా లెస్‌లో కొత్త మహారాజు అడుగుపెట్టాలి. పట్టా భిషేకంపై ఆగ్రహించిన అరవింద్‌సింగ్ కొత్తరాజు కు వ్యతిరేకంగా ప్రకటన చేసారు. ఉదయ్‌పూర్‌లోని రాజకుటుంబానికి చెందిన ట్రస్ట్‌కు ఛైర్మన్, మేనేజింగ్‌ట్రస్టీగా ఉన్నారు. ప్యాలెస్, ఏకలిం గనాథ్ ఆలయం ఆయన నియంత్రణలోనే ఉం డటంతో మహారాజు విశ్వరాజ్‌సింగ్‌ను కోటలోకి రానీయమని ఆదేశాలు ఇచ్చారు. ముందుజాగ్రత్త చర్యగా ప్యాలెస్ వద్ద భారీ ఎత్తున పోలీసులు మొహరించారు. ఈక్రమంలోనే రాత్రి నూతన మహారాజు విశ్వరాజ్‌సింగ్ తన మద్దతుదారులతో కలిసి కోట వద్దకువెళ్లారు. చకానీ అరవింద్‌సింగ్ కుమారుడు ఆయన వర్గం వీరిని లోనికి రాకుండా అడ్డుకుంది. దీనితో విశ్వరాజ్‌మద్దతు దారులు బారికేడ్లను దాటుకుని బలవంతంగా లోనికి వెళ్లేందుకుప్రయత్నించగా ఉద్రిక్తతలుచోటు చేసుకున్నాయి. ఇరువర్గాలు రాళ్లతదాడికి దిగ డంతో అనేకమంది గాయపడటంతో పోలీసులు వారిని చెదరగొట్టారు.

# బంగ్లాదేశ్‌లో ఇస్కాన్ చిన్మయ్ కృష్ణదాస్ అరెస్టు



**ఢాకా, నవంబరు 26:** బంగ్లాదేశ్‌లోని ఢాకా విమానాశ్రయంలో ఇస్మాన్‌కు చెందిన చిన్మయ్ కృష్ణదాస్ ప్రభును అరెస్టు చేసిన సంగతి తెలి సిందే. ఈ విషయంపై భారత కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని, ఆయనను విడిపించాలని ఇస్కాన్ ఆలయ అధికారులు కోరారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఓ పోస్టు పెట్టారు. 'ఇస్కాన్‌కు చెందిన చిన్మయ్ కృష్ణదాస్‌ను బంగ్లాదేశ్‌లోని ఢాకా పోలీసులు అరెస్టు చేశారనే వార్తలను మేము చూశాం. అక్కడి అధికారులు ఇస్కాన్‌పై తప్పుడు ఆరోపణలు చేశారు. దీనిపై భారత ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి. బంగ్లాదేశ్ ప్రభుత్వంతో మాట్లాడి మాది శాంతి, ప్రేమ గల భక్తి ఉద్యమం అని తెలియజేయాలి. కృష్ణదాస్‌ను వెంటనే విడుదల చేయాలని బం గ్లాదేశ్ ప్రభుత్వాన్ని కోరుతున్నాం' అని రాసుకొచ్చారు. బంగ్లాదేశ్ మీడియా కథనాల ప్రకారం ఇస్కాన్‌కు చెందిన చిన్మయ్ కృష్ణదాస్ గత నెలలో అక్కడ జరిగిన ఓ ర్యాలీలో పాల్గొ న్నారు.

ఈ క్రమంలో బంగ్లాదేశ్ జెండాను ఉద్దే శించి పలు వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. దీంతో ఢాకా విమానాశ్రయంలో ఆయనను పోలీ సులు అరెస్టు చేశారు. మరోవైపు కృష్ణదాస్ అరె స్టును వ్యతిరేకిస్తూ పలు సంఘాలు ఆందో ళనలకు దిగాయి.



### దేశంలో ఐక్యత కావాలంటే

# విద్వేషాలను మానుకోవాలి

### బిజెపిపై మండిపడ్డ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే

**న్యూఢిల్లీ, నవంబరు 26:** కాంగ్రెస్ జాతీయ అధ్య క్షుడు మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల నిర్వహణకు ఇవిఎంలు వద్దని, బ్యాలెట్ పేపర్లే తాము కోరుకుంటున్నామన్నారు. మహా రాష్ట్ర, ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన నేపథ్యంలో ఆయన ఈ తరహా వ్యాఖ్యలు చేయడం గమనార్హం. దేశంలో ఐక్యత కావాలంటే విద్వేషాలను విస్తరించడం మానుకో వాలని బిజెపిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఢిల్లీలోని తల్కటోరా స్టేడియంలో నిర్వహించిన సంవిధాన్ రక్షక్ అభియాన్ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. బ్యాలెట్ పేపర్‌కు తిరిగి వచ్చేందుకు భారత్ జోడో యాత్ర తరహాలో ప్రచారం చేయాలని ఖర్గే ఈ సందర్భంగా పిలు పునిచ్చారు. కొందరు రాజ్యాంగాన్ని పొగిడి, దానికి నమస్కరించి భక్తిని ప్రద ర్శిస్తుంటా రన్నారు. ఈ యాత్రలో ఆయనతో పాటు సమా జంలోని అన్ని వర్గాల ప్రజలు కదిలి వచ్చారని తెలిపారు.

# డిజిటల్ అరెస్టు పేరుతో దోపిడి

# ఓ మహిళ నుంచి రూ.4కోట్లు కాజేసిన సైబర్ నేరగాళ్లు



**ముంబయి, నవంబరు 26:** అమాయకులను భయపెట్టి ఆన్‌లైన్లో డబ్బు కాజేసేందుకు సైబర్ నేరగాళ్ల డిజిటల్ అరెస్టు పేరిట కొత్త మోసానికి తెరతీస్తున్నారు. 77 ఏళ్ల మహిళను సైబర్ నేరగాళ్లు కొన్ని రోజుల పాటు డిజిటల్ అరెస్టు చేసి ఏకంగా రూ.4 కోట్లు కాజేసిన ఘటన ముంబయిలో ఆలస్యంగా వెలుగు చూసింది. పో లీసులు తెలిపిన వివరాల ప్రకారం ముంబయి నగరంలో ఓ వృద్ధ జంట నివాసముంటోంది. కొన్ని రోజుల క్రితం ఆమెకు వాట్సాప్‌లో గుర్తు తెలియని వ్యక్తుల నుంచి కాల్ వచ్చింది. అతడు పోలీస్ ఉన్నతాధికారిగా పరిచయం చేసు కున్నాడు. తైవాల్‌కు మీరు పంపిన పార్సిల్‌ను అడ్డుకున్నాం. అందులో అయిదు పాస్‌పోర్టులు, బ్యాంక్‌కు సంబంధించిన కార్డులు, ఇతర వస్తువులు సహా ఎండిఎంఎ డ్రగ్స్‌లను స్వాధీనం చేసుకున్నాం అని అన్నాడు. తాను ఎలాంటి పార్సిల్ పంపలేదని, తనకు ఎలాంటి సం బంధం లేదంటూ ఆమె అన్నారు. అయినప్పటికీ ఆ వ్యక్తి మాత్రం తమ వద్ద ఆధార్ కార్డు సహా కొన్ని వివరాలు ఉన్నాయని తాము విచారిస్తున్న మనీలాండరింగ్ కేసుతో మీ వివరాలు ముడిపడి ఉన్నాయంటూ బెదిరించాడు. దీనిపై మీకు స్పష్టత రావాలంటే తాము చెప్పిన యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుంటే పోలీస్ ఉన్నతాధికారులతో మాట్లాడొచ్చంటూ నమ్మించాడు. మీరు డిజిటల్ అరెస్టు అయ్యారని మేం చెప్పేదాకా స్క్రీన్ ముందు నుంచి కదలొద్దు అని చెప్పాడు. అంతేకాకుండా ఈ విచారణ గురించి ఇతరులకు చెప్పకూడదంటూ బెదిరించాడు. ఈ క్రమంలోనే మరో వ్యక్తి ఐపిఎస్ ఆఫీసర్ ముసుగులో ఆమెతో మాట్లాడి బ్యాంకు వివరాలు సేకించాడు. కొంత డబ్బును పంపాలని కేసులో మీరు నిర్దోషి అని తేలితే తిరిగి ఇస్తామన్నారు. అలా కొన్ని రోజుల పాటు డిజిటల్‌అరెస్టు చేసిన సైబర్ నేరగాళ్లు కొంచెం కొంచెంగా ఆమె నుంచి ఏకంగా రూ. 4 కోట్ల వరకు కాజేశారు. ఎంతకీ డబ్బు తిరిగి రాకపోవడంతో తన కుమార్తెకు విషయాన్ని వివరించింది. దీంతో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విషయం వెలుగులోకి వచ్చింది.

# రాహుల్ ద్వంద్వపౌరసత్వంపై పిటిషన్



**న్యూఢిల్లీ, నవంబరు 26:** కాంగ్రెస్ నాయకుడు రాయ్‌బరేలి ఎంపి రాహుల్‌గాంధీ పౌరసత్వం పరిశీలనచేస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. రాహుల్ బ్రిటన్ పౌరుడని, ఈనేపథ్యంలో ఆయన భారత పౌరసత్వాన్ని రద్దుచేయాలంటూ దాఖలయిన పిటిషన్‌పై స్పందించాలని అల హాబాద్ హైకోర్టు కేంద్రాన్ని ఆదేశించింది. న్యాయవాది బిజెపినేత విఘ్నేశ్ శిశిర్ ఈ పిటి షన్ వేసారు. అలాగే కాంగ్రెస్‌నేత పౌరసత్వం పైనా సిబిఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేసారు. బిజెపి సీనియర్ నాయకుడు సుబ్రహ్మ ణ్యస్వామి గడచిన కొంతకాలంగా రాహుల్ గాంధీ బ్రిటన్‌పౌరుడని ఆరోపిస్తున్న సంగతి తెలిసిందే. ఆ దేశంలో నమోదయిన ఒక కంపెనీకి రాహుల్ డైరెక్టర్, సెక్రటరీగా ఉన్నారని ఆరోపిస్తున్నారు. ఆ కంపెనీ వార్షిక నివేదికలో తనను తాను బ్రిటిష్ పౌరుడిగా గాంధీ పేర్కొ న్నట్లు స్వామి చెప్పారు. ఇదే విషయమై 2019లో కేంద్రహోంమంత్రిత్వశాఖకు ఆయన లేఖ రాసారు. వేరేదేశంలో పౌరుడిగా ఉన్న వ్యక్తి దేశ పౌరసత్వాన్ని స్వచ్ఛందంగా వదులుకోవాల్సి ఉంటుందని తన లేఖలో ప్రస్తావించారు. అలా కలిగి ఉంటే రాజ్యాంగంలోని 9వ అధికరణం, భారతీయ పౌరసత్వ చట్టం 1955ని ఉల్లంఘిం చడమే అవుతుందన్నారు. ఈ వ్యవహారంలో తదుపరి విచారణ డిసెంబరు 19వ తేదీ జరుగుతుంది.

# 29న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం

### మహారాష్ట్ర, హర్యానా ఓటములపై సమీక్ష



**న్యూఢిల్లీ, నవంబరు 26:** మహారాష్ట్ర, హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ ఘోరపరాజ యాలను మూటగట్టుకున్న నేపథ్యంలో ఆపార్టీ వర్కింగ్‌కమిటీ సమావేశం నిర్వహించి విశ్లేషిం చాలని నిర్ణయించింది. ఈనెల 29న కేంద్ర వర్కింగ్‌కమిటీ సమావేశం నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలోని అగ్రనేతలందరూ ఈసమావేశంలో పాల్గొనాల్సి ఉంది. ఈ రెండురాష్ట్రాల్లో గెలి చేందుకు మంచి అవకాశాలున్నా కాంగ్రెస్ పార్టీ ఓటమి పాలవడానికి కారణాలేమిటని లోపాలు ఎక్కడున్నాయనే అంశాలు సిడబ్ల్యుసి సమావేశం లో చర్చకు రానున్నాయి. అదేవిధంగా దేశంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై కూడా సమా వేశంలో చర్చించనున్నారు. ఈమధ్యకాలంలో జరిగిన హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లోను మహా రాష్ట్ర ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ ఘోర పరాజయాలను చవిచూసింది. ఆ రెండు రాష్ట్రాల్లోనూ గెలుపు తమదేనన్న ధీమాతో కాంగ్రెస్ పార్టీ ఉంది. కానీ ఫలితాలు భిన్నంగా వచ్చాయి. హర్యానాలో పూర్తిగా అధికార బిజెపికి వ్యతిరేక పవనాలు వీచినా ఆపరిస్థితిని కాంగ్రెస్ పార్టీ తనకు అనుకూ లంగా మార్చుకోలేక పోయిందని మహా రాష్ట్రలో కూడా మహాయుతి కూటమిపై ప్రజల్లో వ్యతిరేకత మెండుగా ఉన్నా ప్రతిపక్షం లోని మహావికాస్ అఘాడి తనకు అను కూలం గా మలుచుకోలేకపోయిందన్న విమర్శలు కూట మిలోనే వ్యక్తం అవుతున్నాయి. ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్న తరుణంలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలోనే ఈ అంశాల న్నింటినీ విశ్లేషించాలని నిర్ణయించారు.


### ఛత్తీస్‌గఢ్‌లో పట్టాలు తప్పిన గూడ్స్‌రైలు

# రైళ్ల రాకపోకలపై తీవ్ర ప్రభావం




**రాయ్‌పూర్, నవంబరు 26:** ఛత్తీస్‌గఢ్‌లోని బిలాస్‌పూర్‌లో రైల్వే డివిజన్‌లో బొగ్గు లోడ్‌తో వెళ్తున్న గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. మం గళవారం ఉదయం పదకొండు గంటలకు ఈ ఘటన చోటుచేసుకుంది. దీంతో ఆ మార్గంలో రైళ్ల రాకపోకలపై తీవ్ర ప్రభావం పడినట్లు రైల్వే అధికారులు తెలిపారు. బొగ్గు లోడ్‌తో కూడిన గూడ్స్ రైలు బిలాస్‌పూర్ నుంచి కట్నీకి వెళుతోంది. ఈ క్రమంలో ఖోంగ్‌సార్ మధ్య రైలు పట్టాలు తప్పింది. ఏకంగా రైలులోని 20 బోగీలు పట్టాలు తప్పాయి. సమాచారం అందు కున్న రైల్వే అధికారులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ట్రాక్‌ను క్లియర్ చేసిన రైళ్ల రాకపోకలను పునరుద్ధరించే పనులు మొదలు పెట్టారు. రైలు పట్టాలు తప్పడానికి గల కచ్చితమైన కారణాలు విచారణ తర్వాత తెలుస్తాయని అధికారులు తెలిపారు. ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదని తెలి పారు. ఈ ఘటనలో ఆ మార్గంలో నడిచే పూరీ యోగ్నాగ్రి రిషికేష్ ఉత్కల్ ఎక్స్‌ప్రెస్, దుర్గ్– ఎంసిటిఎం (ఉధంపూర్) ఎక్స్‌ప్రెస్ సహా పలు ప్యాసింజర్ రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఆయా రైళ్లను దారి మళ్లించినట్లు అధికారులు తెలిపారు.

# జీమెయిల్, వాట్సాప్‌లపై జమ్ముకాశ్మీర్ బ్యాన్




**శ్రీనగర్, నవంబరు 26:** ప్రభుత్వంలోని సున్ని తమైన అధికారిక దస్త్రాలను వాట్సాప్ జీమెయిల్ వంటి థర్డ్‌పార్టీ ప్లాట్‌ఫారాలను ఉపయోగిం చకుండా జమ్ముకాశ్మీర్ ప్రభుత్వం నిషేధం విధిం చింది. సాధారణపరిపాలనశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ప్లాట్‌ఫారమ్‌లపై డేటా లీక్,భద్రతా ఉల్లంఘనలు పెరిగే ప్రమాదం ఉందని ఉత్త ర్వుల్లో వివరించింది. వాట్సాప్, జీమెయిల్‌వంటి యాక్స్ సున్నితమైన రహస్య డేటాను నిర్వ హించేందుకు వీలుగా రూపొందించలేదని స్పష్టం చేసింది. అన్ని వ్యవస్థలు ప్రభుత్వ కమ్యూనికే షన్‌కు అవసరమైన కఠినమైన ప్రమాణాలకు అనుగుణంగా లేవని వెల్లడించింది. అధికారులు, ఉద్యోగులు థర్డ్‌పార్టీ ప్లాట్‌ఫారమ్‌లను విని యోగిస్తున్న తీరు పాలనా యంత్రాంగం దృష్టికి వచ్చిందని ఉత్తర్వుల్లో పేర్కొంది. కీలకమైన సమాచారం బయటపడితే భద్రత సమగ్రతకు తీవ్రమైన ముప్పు కలిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. థర్డ్‌పార్టీ టూల్స్‌తో సున్నితమైన గోప్యంగా ఉంచాల్సిన సమాచా రాన్ని పంపిన సందర్భంలో అనధికారిక యాక్సెస్, డేటా లీక్‌భద్రతా ఉల్లంఘనలు తదితర అనేక సమస్యలకు దారితీయవచ్చని వెల్లడించింది. సున్నితమైన సమాచారం నాలుగు కేటగిరీలుగా విభజించారు. టాప్‌సీక్రెట్, సీక్రెట్, కాన్ఫిడెన్షియల్; రిస్ట్రిక్టెడ్‌కేటగిరీలుగా చేర్చింది. టాప్‌సీక్రెట్, సీక్రెట్ డాక్యుమెంట్స్ ఇంటర్నెట్ ద్వారా షేర్‌చేయరు. కేవలం ఎస్‌ఎజి గ్రేడ్ ఎన్‌క్రి ప్షన్‌తో క్లోజ్డ్ నెట్‌వర్క్‌ద్వారా మాత్రమే సం బంధిత సమాచారాన్ని పంపనున్నారు. ప్రభుత్వ ఈమెయిల్స్, ప్రభుత్వ ఇన్‌స్టంట్‌మెసేజింగ్ ప్లాట్‌ఫామ్‌లో కాన్ఫిడెన్షియల్, పరిమితమైన సమాచారాన్ని పంపేందుకు ఉపయోగపడాలని ప్రభుత్వం సూచించింది. ఈ ఆఫీస్ వ్యవస్థలో సరైన ఫైర్‌వాల్ వైట్‌లిస్ట్ చేయబడిన ఐపి అడ్రస్‌లను ఉపయోగించాలని ఆదేశించింది. రహస్య డేటాపై చర్చిస్తున్న సమయంలో అమెజాన్ ఎకో, యాపిల్‌హోంపాడ్, గూగుల్‌హోమ్ మొదలయిన డిజిటల్ అసిసెంట్ డివైజ్‌లకు దూరంగా ఉండాలని ఆదేశించింది.

# ఉక్రెయిన్‌పై డ్రోన్లతో పేట్రేగిపోయిన రష్యా



**మాస్కో, నవంబరు 25:** ఉక్రెయిన్‌పై రష్యామరోసారి డ్రోన్లతో రెచ్చి పోయింది. ఒకేసారి 188 డ్రోన్లప్రయోగించి అతలాకుతలంచేసింది. ఈ సారి రికార్డుస్థాయిలో డ్రోన్లప్రయోగించినట్లు రష్యా రక్షణశాఖ ప్రక టించింది. అయితే వీటిలో చాలాడ్రోన్లను అడ్డుకున్నట్లు తేలింది. ఈ దాడ కారణంగా భవనాలు, జాతీయ పవర్‌గ్రిడ్‌తో సహా కీలక మౌలిక సదు పాయాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. 17 ప్రాంతాల్లోజరిగిన దాడుల్లో ఎలాం టి ప్రాణనష్టం సంభవించలేదని అధికారులు తెలిపారు. సరిహద్దుప్రాం తంలో ఉక్రెయిన్ ఉంచిన 39 డ్రోన్లను తమ సైన్యం ధ్వంసం చేసినట్లు వెల్లడించింది. ఇటీవలే వందలకొద్దీ గ్లైడ్ బాంబులను రష్యా తమ దేశంపై ప్రయోగించినట్లు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ వెల్లడించారు. 800 కెబి శ్రేణికి చెందిన 1500 కిలోల బరువున్న బాంబులతో దాడులుచేసినట్లు తెలిపారు. ఈ క్రమంలోనే మరోసారి రష్యా భారీగా డ్రోన్లప్రయోగించింది. ఇదిలా ఉండగా ఉక్రెయిన్‌పై ఆక్రమణకు పాల్పడిన రోజే తమ వద్ద ఉన్న అణ్వాయుధాలను యుద్ధంలో వాడేందుకు రష్యా సిద్ధంగా ఉన్నట్లు రష్యా నుంచి పారిపోయిన ఒక సైనికుడు తెలిపాడు. రష్యా అణుస్థావరాల్లో పరిస్థితులు వివరించాడు. ఈ నేపథ్యంలోనే పుతిన్ అణ్వాయుధాలు వాడే అవకాశం ఉందన్న ఆందోళనలు పెరిగాయి.

# ఉక్రెయిన్‌తో పోరాటం మొదలైనప్పుడే రష్యాలో అణ్వస్త్రాలు సిద్ధం

**మాస్కో, నవంబరు 26:** ఉక్రెయిన్‌పై ఆక్రమణకు పాల్పడిన రోజే రష్యాలోని అణ్వాయుధాలను యుద్ధంలో వాడేందుకు సిద్ధంగా ఉంచారు. ఈ విషయాన్ని ఆ దేశం నుంచి పారిపోయిన ఆంటోన్ అనే సైనికుడు వెల్లడించాడు. అతడు రష్యాలో ఓ అణుస్థావరానికి రక్షణ బృందంలో ఆఫీసర్‌గా పని చేశాడు. ఇటీవల అతడిని ఓ రహస్య ప్రదేశంలో బిబిసి ఇంటర్వ్యూ చేసింది. ఈ సందర్భంగా రష్యా అణు స్థావరాల్లో పరిస్థితులను ఆయన వివరించాడు. ఉక్రెయిన్‌తో యుద్ధానికి ముందు తాము కేవలం యుద్ధ విన్యాసాల



సమయంలో మాత్రమే సాధన చేసే వాళ్లమని, కానీ, కీవ్‌పై దండయాత్ర మొదలైన నాడే పూర్తిస్థాయి అణు దాడికి సిద్ధమైనట్లు వెల్లడించాడు. ఉక్రెయిన్‌తో యుద్ధం మొదలైన మూడు రోజుల తర్వాత రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ స్పందిస్తూ అణుదళాలు సిద్ధంగా ఉండాలని ఆదేశించినట్లు ప్రకటించారు. దీంతో తాము పూర్తిగా అణుస్థావరాల్లోనే ఉండిపోవాల్సి వచ్చిందని ఆంటోన్ వెల్లడిం చాడు. అక్కడ రష్యా టివి తప్ప మరే ప్రసారాలు ఉండవని పేర్కొన్నాడు. దాదాపు మూడు వారాల తర్వాత అణు స్థావరాల్లో పరిస్థితులు మళ్లీ సాధారణ స్థితికి తీసుకొస్తూ ఆదేశాలు జారీ అయ్యాయని తెలిపాడు. రష్యా అణు స్థావరాల్లో పనిచేసే వారి ఎంపికకు అత్యంత కఠిన పరీక్షలు నిర్వహిస్తారని ఆంటోన్ వెల్లడించాడు. దీనిలో నిర్బంధ సైనికులకు అసలు చోటే లేదని తెలిపాడు. తరచూ ఇక్కడి ఉద్యోగులందరికీ లైడిటెక్టర్ పరీక్షలు నిర్వహిస్తారని.. జీతాలు కూడా భారీగానే ఉంటాయని చెప్పాడు. వీరిని యుద్ధ క్షేత్రంలోకి పంపరు.

కేవలం అణు దాడులు చేయడం లేదా, వాటిని తిప్పికొట్టడం కోసమే వినియోగిస్తారు. ఇక్కడి ఉద్యోగులను వారి తల్లిదండ్రులు కలవాలన్నా కొన్ని నెలల ముందే దేశంలోని అత్యున్నత భద్రతా సంస్థల అనుమతి పొందాలి. తాను అణ్వాయుధాలకు కాపలా కాజే ర్యాపిడ్ రియాక్షన్ ఫోర్స్‌లో పనిచేసేవాడినని ఆంటోనీ చెప్పాడు. రష్యా వద్ద మొత్తం 4,380 అణ్వాయుధాలు ఉన్నాయి. వీటిల్లో 1,700 వినియోగానికి సిద్ధంగా ఉం చారు. ఉక్రెయిన్‌తో యుద్ధం నేపథ్యంలో పుతిన్ నాన్ స్ట్రాటజిక్ అణ్వాయుధాలను వాడే అవకాశం ఉందన్న ఆందోళనలు నెలకొన్నాయి.

# పాకిస్థాన్‌లో పిటిఐ ఆందోళనపై అణిచివేత షురూ

### కనిపిస్తే కాల్చివేత ఉత్తర్వులు జారీ

**ఇస్లామాబాద్, నవంబరు 26:** పాకిస్థాన్‌రాజధాని ఇస్లామాబాద్‌లో పిటిఐ కార్యకర్తలు పెద్ద ఎత్తున ఉద్యమించడంతో ఉద్రిక్తతలు చోటుచేసుకు న్నాయి. మాజీ ప్రధాని ఇమ్రాన్‌ను వెంటనే విడు దలచేయాలని డిమాండ్‌చేస్తూ భారీ సంఖ్యలో కేడర్ వీధుల్లోకి రావడంతో ఆర్మీ జోక్యం అని వార్యం అవుతున్నది. పోలీసులతో వాగ్వాదానికి దిగిన సంఘటనలు అనేకం చోటుచేసుకున్నాయి. నలుగురు భద్రతాసిబ్బంది, ఒకపౌరుడు ఈ ఘర్షణల్లో చనిపోయారు. పాకిస్థాన్ ఆర్మీ వెంటనే రంగంలోకి దిగింది. సెక్షన్ 245 కింద షూట్ ఎట్ సైట్ ఆర్డర్లు ఇచ్చారు. బయటిశక్తుల ప్రమేయం ఉన్నట్లయినా, యుద్ధవాతావరణా లను రెచ్చగొట్టినా వెంటనే కాల్పులుజరిపి నియంత్రణలోకి తీసుకురావాలని ఆర్మీ ఆదేశాలు జారీచేసింది. ఎవ్వరినీ ఉపేక్షించవద్దని ఆర్మీ హెచ్చరికలుజారీచేసింది. కర్రలు, రాళ్లు, ఇతర ఆయుధాలతో భారీ సంఖ్యలో వీధుల్లోకి వచ్చిన పిటిఐ మద్దతుదారులపైప్రభుత్వం కఠిన అణిచివేత కార్యాచరణ చేపట్టింది. 2018 నుంచి 2022 వరకూ ప్రధానిగా ఉన్న క్రికెటర్ ఇమ్రాన్‌ఖాన్ పాకిస్థానీ ప్రస్తుత ప్రభుత్వం ఆధ్వర్యంలో వివిధ కేసుల విచారణలో జైలుశిక్ష ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. అంతేకా కుండా ఎన్నికల్లో పోటీకికూడా అనర్హత వేటు పడింది. డజన్లకొద్దీ లీగల్ కేసులు ఆయనపై నమోదయ్యాయి. ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేసినవారిపై దేశద్రోహం, దేశ భద్రతకు ముప్పువాటిల్లే చర్యలకు పాల్పడినతరహాలోకేసులు నమోదయ్యాయి. రాజకీయంగా మళ్లీ రాకుండా ఉండేందుకే ఇమ్రాన్‌ను జైలులోనే ఉంచేటట్లు విద్రోహం కేసులునమోదు



చేసిందని పిటిఐ నేతలు ఆరోపిస్తున్నారు. అయితే ఎన్నికల్లో ఇమ్రాన్ ఖాన్‌పార్టీ ఎక్కువ సీట్లు గెలిచింది. సంకీర్ణ పార్టీలు కూటమి ఏర్పడే అవకాశం ఉన్నా మిలిటరీ ప్రభావం ఎక్కువ పనిచేసి వారిని అధికా రంలోకి రాకుండాచేసిందని వారి వాదన. ఇమ్రాన్‌ను వెంటనే విడుదల చేయాలని, ఎన్నికల రిగ్గింగ్ జరిగినందున వెంటనే రద్దుచేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఎన్నికల ప్రక్రియ మళ్లీ జరగా లని కోరుతున్నారు. ప్రభుత్వచర్యలకు నిరసనగా ఎప్పటి కప్పుడు పిటిఐ కేడర్ నిరసనలు చేస్తూనే వచ్చింది. గత ఏడాది ఆగస్టులో ఇమ్రాన్‌ఖాన్ మళ్లీ జైలుకువెళ్లారు. పాక్‌ప్రధాని షెహబాజ్ షరీఫ్ మాట్లాడుతూ విధ్వంసక శక్తులు ప్రవేశం చాయని, విప్లవం తెస్తున్నాయని, రక్తపాతం ఉండకూడదన్న లక్ష్యంతో సహనంతో ఉన్నట్లు తెలిపారు. ఇదేమీ శాంతియుత నిరసన కాదని, ఉగ్రవాద ప్రదర్శన అని ఆయన ఆరోపించారు. ఇప్పటికే వీధుల్లోకి 20వేల మంది పోలీసులు, అనేక మంది సైనికులు వచ్చారు. లాఠీలు, తుపా కులు, రైఫిళ్లు, టియర్‌గ్యాస్ గోళాలు, దాడులు అరికట్టే ప్రత్యేక దళాలు రంగంలోకి దిగాయి.

# ముంబై మారణహోమానికి 16యేళ్లు

**ముంబయి,నవంబరు 26:** దేశంలో పాకిస్థాన్ ఉగ్ర వాదులు మారణహోమం సృష్టించి నేటికి సరిగ్గా 16 ఏళ్లు అవుతోంది. ఆరోజు నగరంలో అనుభవించిన పౌరుల నరకయాతన, ఆర్తనాదాలు ఇప్పటికీ ప్రజల్లో కళ్లల్లో మెదులుతూనే ఉంటాయి. 2008వ సం వత్సరంలో నవంబరు 26వ తేదీ ముంబైలో మారణకాండ .. నరమేధం బరితెగించిన ఉగ్రమూక దేశ ఆర్థిక రాజధానిని తూటాలతో తూట్లు పడేలా చేసింది. ఎన్నో కుటుంబాలను ఛిద్రం చేసింది. నేటికీ మానని గాయాలతో నాటి చేదు జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటున్నారు నాడు అమరులైన వారి కుటుం బాలు. 2008వ సంవత్సరంలో ఇదేరోజు జరిగిన ఉగ్ర దాడితో భారతదేశం చిగురుటాకులా వణికిపోయింది. ప్రపంచ దేశాలు కూడా ఈ ఉగ్రదాడి ని తీవ్రంగా ఖండించాయి. రాత్రి 9గంటల 30 నిమిషాలకు ముంబైలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ టెర్మినస్ రద్దీగా ఉన్న రైల్వే స్టేషన్ లో చొరబడి ఉగ్రవాదులు



విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు. ఛత్రపతి శివాజీ టెర్మినస్ తో పాటు 12 చోట్ల ముష్కరుల దాడి 166 మంది బలి ఛత్రపతి శివాజీ టెర్మినస్ తో పాటు 12 చోట్ల ముష్కరుల దాడి .166 మంది బలి ఏకే 47 తుపాకులని ఎక్కుపెట్టి జరిపిన కాల్పుల్లో 58 మంది ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. ఊహించని దాడికి ప్రజలు అక్కడి నుంచి భయంతో పరుగులు తీశారు. అక్కడి నుండి వీధుల్లోకి వెళ్లి న ఉగ్రవాదులు విచక్షణారహితంగా కాల్పులకు తెగబడ్డారు. నారీమన్ లైట్ హౌస్ ,ఒబెరాయ్ ట్రైడెంట్, కామా హాస్పిటల్ ,తాజ్ హోటల్, లియోపోల్డ్ కేఫ్, ఇలా వరుసగా 12 చోట్ల ఏకధాటిగా కాల్పులు, బాంబుల దాడులతో ముంబై నగరం భీతిల్లి పోయింది. దాదాపు అరవై గంటల పాటు సాగిన మారణహోమంలో 166 మంది ప్రాణాలు కోల్పోగా వేల సంఖ్యలో ప్రజలు క్షతగాత్రులయ్యారు.మరణించిన వారిలో 18 మంది భద్రతా సిబ్బంది ఉన్నారు. ఉగ్రవాదులను అడ్డుకునే క్రమంలో అప్పటి యాంటీ టెర్రరిజం స్క్వాడ్ చీఫ్ హేమంత్ కర్కరే, నేషనల్ సెక్యూరిటీ గార్డ్స్ లోని మేజర్ సందీప్ ఉన్నికృష్ణన్, ముంబై అదనపు పోలీసు కమిషనర్ అశోక్ ఖాన్ తదితరులు అమరులయ్యారు. ఛిద్రమైన మృతదేహాల తో, క్షతగాత్రుల ఆర్తనాదాలతో, మిన్నంటిన బంధువుల రోదనలతో ముంబై నగరం నాటి మారణకాండను నేటికీ మరచిపోలేకపోతుంది. లష్కరే తోయిబా కు చెందిన పది మందిలో తొమ్మిది మందిని భద్రతా సిబ్బంది మట్టుబెట్టారు. ఇక ఈ ఉగ్రదాడిలో కీలకంగా వ్యవహరించిన ఉగ్రవాది అజ్మల్ కసబ్ ను ప్రాణాలతో పట్టుకున్నారు.ఈ కేసులో కసబ్‌కు ఉరి శిక్ష విధిం చడంతో అతన్ని ఉరి తీశారు.నాటి మారణకాండలో మృతి చెందిన వారి కుటుంబాలు నేటికీ తమ వారి కోసం రోదిస్తున్నాయి. అలాంటి నరమేధం మరోసారి పునరావృతం కాకుండా గడచిన పదేళ్లలో కేంద్రం అనేక చర్యలుచేపట్టింది. మెరుపుదాడులతో ఉగ్రవాదుల వెన్నులో వణుకుపు ట్టించింది. సరిహద్దుప్రాంతాలు మినహా దేశంలో మరెక్కడా వీరికి ప్రవేశం లేకుండా కట్టుదిట్టమైన ఏజె న్సీలను ఏర్పాటుచేయడంవల్లనే కొంతమేర శాంతియుత జీవనం కొనసాగుతోంది.

# ప్రజల హక్కుల గురించి రాజ్యాంగం ఏం చెప్పిందో తెలుసుకోవాలి

## - బిజెపి రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి మధుకర్ జీ


డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి చిత్రపటం ముందు రాజ్యాంగ పుస్తకాన్ని ఉంచి నివాళిని అర్పిస్తున్న మధుకర్‌జీ

**విజయవాడ,నవంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజల హక్కుల గురించి రాజ్యాంగం ఏం చెప్పిందో తెలుసుకోవాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి మధుకర్ జీ అన్నారు. మంగళవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో "సంవిధాన్ దివస్" (రాజ్యాంగ దినోత్సవం) జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి శ్రీ మధుకర్ జి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.. భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి చిత్రపటం ముందు భారత రాజ్యాంగ పుస్తకాన్ని ఉంచి "సంవిధాన్ గౌరవ్ దివస్".. నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నేడు దేశం ఈ స్థితిలో ఉందంటే మన రాజ్యాంగ వ్యవస్థ కారణంఅటువంటి రాజ్యాంగం అందించిన అంబేద్కర్ ను ప్రత్యక్ష రాజకీయాల్లోకి రాకుండా అంబేద్కర్ ని ఓడించి న కాంగ్రెస్ అంటూ తీవ్ర స్వరంతో మధుకర్ జీ విరుచుకువడ్డారుప్రవంచంలో అతిపెద్ద రాజ్యాంగ ప్రతీక కలిగిన దేశం భారతదేశంనేడు దేశాన్ని విచ్ఛిన్నం చేసేలా కొంతమంది మాట్లాడుతున్నారుప్రతి పక్షాలు బిజెపి మత తత్వ పార్టీ అని ముద్ర వేసేలా కుట్ర చేస్తున్నారుఈ దేశంలో తెలిసీ తెలియని ఒక నాయకుడు ఎర్ర డైరీ పట్టుకుని ఇదే రాజ్యాంగం అని ప్రచారం చేస్తున్నారు అంటూ పరోక్షంగా రాహుల్ పై తనదైన శైలిలో వాగ్బాణాలు విసిరారు రాజ్యాంగం అంటే తెలియని వ్యక్తులు ఏదో మాట్లాడుతున్నారు/ కాంగ్రెస్ 66 యేళ్ళ పాలించినా రాజ్యాంగం అంటే సుప్రీం కోర్టు, హైకోర్టు అని భావించారు.సామాన్య ప్రజలు రాజ్యాంగం గురించి తెలుసుకునే అవకాశం లేకుండా చేశారు2015 లో అంబేద్కర్ 125 వ జయంతి సందర్భంగా రాజ్యాంగ దినోత్సవాన్ని న్యాయ దినోత్సవంగా పాటించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడి ఆదేశించారురాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ ఇంట్లో పెట్టుకోవాలి అన్ని వర్గాల వారికోసం అంబేద్కర్ రాజ్యాంగం రూపొందించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ సమావేశానికి అధ్యక్షత వహించారు.తీరిశి రాష్ట్ర లీగి మోర్చా మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనుముల వంశీ కృష్ణ ,తీరిశి రాష్ట్ర లీది మోర్చా ఉపాధ్యక్షులు యలశిల శ్రీనివాసరావు,విగిళి జిల్లా తీరిశి మాజి లీది మోర్చా ప్రధాన కార్యదర్శి సర్వసిద్ధి రాజు తదితరులు మాట్లాడారుబిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్ర శివన్నారాయణ,ఏలూరు మాజీ ఎమ్మెల్యే అంబికా కృష్ణ, బిజెపి మీడియా రాష్ట్ర ఇంఛార్జి పాతూరి నాగభూషణం, మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బాజీ, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి యామినీ శర్మ, ఉప్పలపాటి శ్రీనివాస్ రాజు, ముప్పల వెంకట సుబ్బయ్య, రత్న కుమారి తదితరులు పాల్గొన్నారు

## పిల్లలకు రాజ్యాంగం అర్థమయ్యేలా

# పాఠ్యాంశాల రూప కల్పన

## విద్యాశాఖ మంత్రి నారా లోకేష్



**విజయవాడ నవంబర్ 26 ప్రభాతవార్త ప్రతినిధి:** విద్యా శాఖలో వచ్చే ఏడాది నుంచి ప్రతి విద్యార్థికి భారత రాజ్యాంగం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని ఏపీ మానవ వనరులు.విద్యామంత్రిత్వశాఖల మంత్రి నారాలోకేష్ అన్నారు.జపాఠ్యంశం మాదిరిగా పిల్లలకు అర్థమయ్యేలా రాజ్యాంగం గురించి ఇందులో వివరిస్తాం. రాజ్యాంగ ప్రతిని పిల్లలకు అర్థమయ్యేలా అందుబాటులోకి తేవాలని సూచించారు మంత్రినారా లోకేశ్. ఏపీ సెక్రటేరియట్ లో 75 వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలోముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇతర మంత్రులతో కలిసి పాల్గొన్న ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు నిజమైన స్వాతంత్ర్య 26 నవంబర్ 1949 న వచ్చిందన్నారు. రాజ్యాంగ పూరకర్తలను మనం స్మరించుకోవాలి హోం సెక్రటరీ తప్ప మిగతా ఐపీఎస్ లు ఎవరూ లేరు ఈ సమావేశంలో రాజ్యాంగ ప్రతిని పిల్లలకు అర్థమయ్యేలా అందుబాటులోకి తేవాలి పిల్లలకి పెద్దవాళ్లకి కూడా రాజ్యాంగ ప్రతిని అర్థమయ్యేలా అందుబాటులోకి తేవాల్సిన అవసరం ఉంది. ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ అనేది తేవాలన్నారు. పిల్లలే భారత భవిష్యత్తు అని పేర్కొన్నారు మంత్రి నారా లోకేశ్. ఇక ఈ సమావేశంలో మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ సర్వసత్తాక ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా ప్రపంచంలో నిలబెట్టింది మన రాజ్యాంగమే సమాన పనికి వేతనం, మహిళల పట్ల ప్రత్యేకత చూస్తే తెలుస్తుంది. రాసే వారు ఎలా రాసినా అమలు చేసే వారు సరిగా ఉండాలన్నారు. మరోవైపు సీఎస్ నీరభ్ కుమార్ ప్రసాద్ మాట్లాడుతూ 26 నవంబర్ 1949న రాజ్యాంగాన్ని ఆమోదించారు. 1946 లో బీఆర్ అంబేద్కర్ చైర్మన్ గా రాజ్యాంగం అని గుర్తుచేశారు. మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ 75వ రాజ్యాంగ దినోత్సవం నిర్వహించుకుంటున్నాం. సమగ్ర పరిష్కారంగా పనిచేసేలా రాజ్యాంగ రచన జరగడం విశేషంగా వెల్లడించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రభుత్వం నడిపే విధానాలు ఇందులో ఉన్నాయన్నారు. సున్నితమైన సునిశిత అంశాలు రాజ్యాంగంలో ఉన్నాయి అని మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి.వెల్లడించారు.

# రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖలో సంస్కరణలు : మంత్రి పయ్యావుల



**విజయవాడ.నవంబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వాణిజ్య పన్నుల శాఖలో సంస్కరణలను అమలు చేస్తామని ఆర్థిక శాఖ మరియు వాణిజ్య పన్నుల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు.రాష్ట్ర స్థాయి వాణిజ్య పన్నుల శాఖ సమీక్షా సమావేశం ఆ శాఖ ముఖ్య అధినేత .ఎ బాబు అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మంత్రి పయ్యావుల, విచ్చేశారు.ఈ సమావేశానికి ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ పీయూష్ కుమార్ ı.తి.లీ. గారు హాజరయ్యారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంత్రి వర్యులు "రాజ్యాంగ ప్రవేశిక" సామూహిక పఠనం చేయించడంతో సమీక్షా సమావేశం ఆరంభ మయింది. సమీక్ష లో భాగంగా ముఖ్యమంత్రి గారి ఆశయాలకు ఆకాంక్ష లకు అనుగుణంగా రాష్ట్రాన్ని అప్పుల ఊబి నుండి అభివృద్ధి బాటలోకి తీసుకు రావడం లో భాగంగా టార్గెట్‌ల ను ఛేదించడానికి శాఖాపరమైన మార్గదర్శకాలను నిర్దేశించారు. రాష్ట్రం లో వస్తు రవాణా రూపం లో జరుగుతున్న లీకేజీ లను అరికట్టడానికి తగిన చర్యలను తీసుకోవడానికి అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి చురుకుగా వ్యవహరించాలని తద్వారా రాష్ట్రం లోని నిజాయితీ గా పన్నులు చెల్లించే వ్యాపారస్తులు నష్టపోకుండా చూడాలని సూచించారు.గౌరవ ముఖ్యమంత్రి నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి వాణిజ్య పన్నుల శాఖ శాయ శక్తులా కృషి చేస్తుందని చీఫ్ కమీషనర్ గారు హామీ ఇచ్చారు. సమావేశానికి రాష్ట్ర స్థాయి అధికారులు, డివిజన్ స్థాయి జాయింట్ కమిషనర్‌లు, డిప్యూటీ కమిషర్ లు హాజరయ్యారు. రాష్ట్ర ఆర్థిక స్థితి పునరుద్ధరణకు శాఖ లోని ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని రాష్ట్ర రెవెన్యూ రాబడి లో సింహ భాగాన్ని వాణిజ్య

పన్నుల శాఖ నుండే వస్తుందని, ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ఆ శాఖ ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని వినూత్న విధానాలను అవలంబించి ముందుకు సాగాలని ఉద్యోగులను చైతన్య పరిచారు.

## వైద్య కళాశాలల్లో 75 మెడికల్ సీట్ల కౌన్సెలింగ్‌లో అందరికీ అవకాశమివ్వాలి: హైకోర్టు

**విజయవాడ నవంబర్ 26 ప్రభాతవార్త ప్రతినిధి:** రెండు వైద్య కళాశాలల్లో పెంచిన 75 అదనపు సీట్లను రెగ్యులర్ కౌన్సెలింగ్‌లోనే భర్తీ చేయాల్సి ఉంటుందని హైకోర్టు ధర్మాసనం ప్రాథమికంగా అభిప్రాయపడింది. అమలాపురంలోని కోనసీమ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ రీసెర్చ్ ఫౌండేషన్ వైద్య కళాశాల, కర్నూలులోని విశ్వభారతీ మెడికల్ కళాశాలలో పెరిగన 75 ఎంబీబీఎస్ సీట్లు, తమ దేశాలతో కర్నూలు ప్రభుత్వ వైద్య కళాశాలలో భర్తీ చేయాల్సిన ఒక్క సీటును నీట్ పరీక్షలో ప్రతిభ ఆధారంగా అభ్యర్థులందరికీ కౌన్సెలింగ్‌లో పాల్గొనే అవకాశమిస్తూ భర్తీ చేయడం సబబని పేర్కొంది. రెగ్యులర్ కౌన్సెలింగ్ ప్రక్రియ ముగిశాక ఆ రెండు కళాశాలల్లో 75 సీట్లను పెంచడంతో ప్రత్యేక పరిస్థితులు ఏర్పడ్డాయని గుర్తుచేసింది. ప్రతిభ ఉన్నవారిని ఆ 76 సీట్ల భర్తీలో పాల్గొనే అవకాశం ఇవ్వకపోతే తక్కుత ప్రతిభావంతులకు అవి దక్కుతాయంది. ఈ ఉత్తర్వుల కాపీని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి జాతీయ వైద్య కమిషన్ డైరెక్టర్ డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్‌కు పంపాలని హైకోర్టు రిజిస్ట్రీని ఆదేశించింది. హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ జి.నరేందర్, జస్టిస్ ఎం.కిరణ్మయితో కూడిని ధర్మాసనం సోమవారం ఈ మేరకు ఉత్తర్వులిచ్చింది.

# భారత రాజ్యాంగం ప్రజాస్వామ్య దేశాలకు దిక్సూచి

## - సమాచార పౌరసంబంధాల శాఖ అదనపు సంచాలకులు ఎల్. స్వర్ణలత


భారత రాజ్యాంగంపై ప్రమాణం చేస్తున్న సమాచార పౌరసంబంధాల శాఖ అదనపు సంచాలకులు ఎల్. స్వర్ణలత ఇతర ఐఅండ్‌పీఆర్ అధికారులు,సిబ్బంది

**విజయవాడ,నవంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** మన రాజ్యాంగం సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, సమానత్వ, సౌభ్రాతృత్వాలకు ప్రతీకని సమాచార పౌరసంబంధాల శాఖ అదనపు సంచాలకులు ఎల్. స్వర్ణ లత తెలిపారు. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత రాజ్యాంగం అమల్లో ఉండి నేటికి 75 సంవత్సరాల అయ్యిందన్నారు. ఈ సందర్భంగా సమాచార పౌరసంబంధాల శాఖ అదనపు సంచాలకులు ఎల్. స్వర్ణ లత సమాచార పౌరసంబంధాల శాఖ కార్యాలయంలో మంగళవారం ఉద్యోగులతో ఆఫీస్ కాన్ఫరెన్స్ హాల్లో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా అదనపు సంచాలకులు మాట్లాడుతూ సర్వమానవ సమానత్వాన్ని సహేతుకంగా నిరూపించిన సమతావాది అంబేద్కర్ అని అన్నారు. ప్రపంచంలోని అనేక రాజ్యాంగాలకు మన రాజ్యాంగం దిక్సూచి గా నిలుస్తుందన్నారు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాల పునాదులపై రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు. ఈ చారిత్రాత్మక ఘటనలో ఉద్యోగులుగా మనం ఇందులో భాగస్వామ్యం కావడం మనందరికీ గర్వకారణమన్నారు.

రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సారథ్యంలో రాజ్యాంగానికి రూపకల్పన జరిగిందన్నారు. ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడటంలో రాజ్యాంగందే కీలక పాత్ర అని అన్నారు. ప్రాముఖ్యత గల రాజ్యాంగ దినోత్సవాన్ని భావితరాలకు అందించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ బి. పూర్ణ చంద్రరావు, అసిస్టెంట్ డైరెక్టర్లు ఎం. భాస్కర నారాయణ, వెంకట్రాజ్ గౌడ్, జీవీ ప్రసాద్, ఎకౌంట్స్ ఆఫీసర్ జీ. రమణయ్య, అధికారులు, ఆఫీసు సిబ్బంది, పాల్గొన్నారు.

### సేంద్రీయ వ్యవసాయానికి ప్రోత్సాహం ఇవ్వాలన్న

# కేంద్ర నిర్ణయం సంతోషదాయకం

## వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు



**విజయవాడ ,నవంబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** సేంద్రీయ వ్యవసాయానికి ప్రోత్సాహం ఇవ్వాలని కేంద్రం నిర్ణయం తీసుకోవడం పట్ల రాష్ట్ర వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నా యుడు హర్షం వ్యక్తం చేసారు."ఎక్స్ వేదికగా అచ్చెన్ననాయుడు కేంద్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడం చాలా సంతోషమని వ్యాఖ్యా నించారు.. సేంద్రియ సాగులో దేశానికే ఆదర్శంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కేంద్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయంతో సేంద్రియ వ్యవసాయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ఆస్కారం ఏర్పడుతుంది. నేషనల్ మిషన్ ఆఫ్ నేచురల్ ఫార్మింగ్ కు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. అవకాశాలను అందిపుచ్చుకుని సేంద్రియ వ్యవసాయం గణనీయంగా పెంచేందుకు కృషి చేస్తాము. తద్వారా ప్రజలకు స్వచ్ఛమైన వ్యవసాయ ఉత్పత్తులను అందించడంతో పాటు ఎగుమతులను వృద్ధి చేసేందుకు కృషి చేస్తాము.

# 'నేవా'లోకి రాష్ట్ర శాసన వ్యవస్థ

## - కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖతో ఒప్పందం

## - కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ సభాపతి, ఉప సభావతి, కౌన్సిల్ చైర్మన్‌లు


నేవాలోకి ఏపీ శాసన వ్యవస్థను తీసుకుని వచ్చేందుకు ఒప్పందం చేసుకున్న శాసనసభ స్పీకరు అచ్చెన్ననాయుడు,శాసనమండలి చైర్మన్ మోషెన్‌రాజు,డిప్యూటీ స్పీకరు రఘురామా

**విజయవాడ,నవంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:**కాగిత రహిత విధానంలో అసెంబ్లీ కార్యకలాపాలను డిజిటల్ రూపంలో నిర్వహించేందుకు వీలుగా పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ రూపొందించిన నేషనల్ ఈ విధాన్ అప్లికేషన్ (నేవా)లో ఆంధ్రప్రదేశ్ శాసనసభ, శాసనమండలి చేరాయి.ం ఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో ఏపీ శాసనమండలి చైర్మన్ మోసేన్ రాజు, శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ కార్యదర్శి ఉమంగ్‌నరులా సమక్షంలో అసెంబ్లీ సెక్రటరీ జనరల్ సూర్యదేవర ప్రసన్నకుమార్, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ అదనపు కార్యదర్శి సత్యప్రకాశ్‌లు అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశారు. పార్లమెంట్‌తో పాటు దేశంలోని 31 శాసనసభలు, 6 శాసనమండళ్లను ఒకే డిజిటల్ వేదికపైకి తీసుకువచ్చేందుకు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ నేవాను ప్రారంభించింది. ఇందులో భాగంగా పార్లమెంట్ తరహాలోనే అసెంబ్లీ, కౌన్సిల్ సభ్యులకు కూడా ట్యాబ్‌లు అందిస్తారు. అప్లికేషన్ అమలు ప్రారంభమైతే సభా కార్యకలాపాలు అన్నీ డిజిటల్‌గా నిర్వహించడానికి వీలవుతుంది. ఈ యాప్‌లో ప్రతి సభ్యుడికీ ప్రత్యేక డ్యాష్ బోర్డు ఉంటుంది.

# గుంతల రహిత రోడ్లే లక్ష్యంగా త్వరితగతిన మరమ్మతులు

## రోడ్లు భవనాల మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి


సచివాలయంలో అధికారులతో సమీక్షిస్తున్న మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి

**సచివాలయం,నవంబర్ 26,ప్రభాతవార్త :** సంక్రాంతి నాటికి గుంతల రహిత రోడ్లే లక్ష్యంగా పనులు పూర్తిచేయాలని మంత్రి ఆదేశించారు.మంగళవారం సచివాలయంలో ఆర్ అండ్ బి శాఖాధికారులు,రాష్ట్రరోడ్లు మరియు భవనాలు,పెట్టుబడులు,మౌలిక సదుపాయాల శాఖమంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి ఆదేశించారు.సచివాలయంలోని మంత్రి కార్యాలయంలో ఆయా శాఖ ఉన్నతాధికారులతో వీడియో కాన ్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రోడ్ల మరమ్మత్తులకు సంబంధించిన పనులను రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత ్మకంగా తీసుకుందని, కాబట్టి యుద్ధప్రాతిపదికన పనులుపూర్తి చేయడానికి నిర్థిష్ట కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలని అధికారులకు మంత్రి పిలుపునిచ్చారు.రోడ్ల మరమ్మతుల పనులకు సంబంధించి డివిజన్లవారీగా క్షేత్రస్థాయిలో అందుతున్న రోజువారి ప్రగతి వివరాలపై మంత్రి ఆరా తీశారు.రాష్ట్రంలోని మొత్తం 45,378కిమీ మేర రాష్ట్ర మరియు జిల్లాప్రధాన రోడ్లుఉండగా,అందులో 22,299కిమీ రోడ్లు దెబ్బతిన్నాయనా ్నరు. మొత్తంగా రూ.861కోట్లతో చేపట్టిన రోడ్ల మరమ్మత్తులకు సంబంధించి 1991కిమీ మేర రోడ్లు మరమ ్మత్తులను ఇప్పటికే పూర్తిచేయడం జరిగిందన్నారు.సంక్రాంతి నాటికి గుంతల రహిత రోడ్లే లక్ష్యంగా మిషన్ మోడ్‌లో ఈ ప్రభుత్వం పనిచేసు ్తందని,అదే సమయలో రోడ్ల నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదన్నారు.రోడ్ల నాణ్యత విషయంలో ముఖ్యమంత్రి చాలా సీరియస్‌ఉన్నారని, కొని ్న ప్రత్యేక సందర్భాల్లో ఒక వారం ఆలస్యంగా పనులు పూర్తిచేసినా ఇబ్బంది లేదు కానీ,నాణ్యతలో మాత్రం అలసు రాజీపడొద్దని అధికారులకు మంత్రి సూచించారు.


గుంతలు రహిత సర్టిఫికేట్ లను క్షేత్రస్థాయి సిబ్బంది ఉన్నతాధికారులకు సమరి ్పంచాలన్నారు.అదే సమయంలో రోజు వారీ రోడ్ల పనుల ప్రగతికి సంబంధించి అప్‌డేట్స్ అందిస్తూ...ఎక్కడైనా లోపాలుంటే ఆయా ఉన్నతాధికారులు దృష్టికి తీస్కొచ్చి తక్షణమే సరిదిద్దాలని అధికారులను ఆదేశించారు.ఈ విసిలో ఆర్ అండ్ బి శాఖముఖ్యకార్యదర్శి కాంతిలాల్ ˇదండే ఈఎన్‌సీ నయిముల్లా,ఇతర

# సంక్రాంతి నాటికి పూర్తి1307 కి.మీ పొడవైన 18 స్టేట్ హైవేలను పిపిపి పద్ధతిలో నిర్మిస్తాం :బాబు


## - నరేగా నిధులతో గ్రామాల్లో 13 వేల కి.మీ అంతర్గత రోడ్లు నిర్మాణం..ఆర్ అండ్ బి శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష.

## - పిపిపి పద్ధతిలో స్టేట్ హైవేలు నిర్మిస్తాం, రూ.861 కోట్లతో చేపట్టిన పాత్ హోల్ ఫ్రీ రోడ్ల నిర్మాణం

**విజయవాడ,నవంబరు 26,ప్రభాత వార్తప్రతినిధి:** రాష్ట్రంలో రూ.861 కోట్లతో చేపట్టిన గుంతలు లేని రోడ్లు కార్యక్రమంపై ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు సమీక్ష చేశారు. నవంబర్ 2వ తేదీన అనకాపల్లి జిల్లాలో ముఖ్యమంత్రి ఈ పనులను ప్రారంభించారు. ఈ పనులు సంక్రాంతి నాటికి పూర్తి కావాలని సిఎం ఆదేశించారు. మొక్కుబడిగా పనులు చేస్తే సహించేది లేదని....పూర్తి నాణ్యతతో రోడ్ల మరమ్మతులు జరగాలని సీఎం సూచించారు. నాణ్యత లేకపోతే కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టాలని ఆదేశించారు. ప్రైవేటు సంస్థల ద్వారా రోడ్ల నాణ్యతపై నివేదికలు తెప్పించాలని సూచించారు. ప్రజల నుంచి పాజిటివ్ రెస్పాన్స్ వచ్చేలా రోడ్ల మరమ్మతులు సమగ్రంగా జరగాలని సిఎం అన్నారు. 20 రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా రోడ్లపై గుంతలు పూడ్చి బాగు చేసే పనులు జరుగుతున్నాయి. సచివాలయంలో సోమవారం జరిగిన సమీక్షలో ఈ పనుల పురోగతిని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. రాష్ట్రంలో మొత్తం 45,378 కి.మీ ఆర్ అండ్ బి రోడ్ నెట్ వర్క్ ఉండగా...అందులో 22,299 వేల కి.మీ మేర మరమ్మతులు చేయాల్సి ఉందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ.861 కోట్లతో ముమ్మరంగా మరమ్మతులు చేస్తున్నామని అధికారులు వివరించారు. ఇప్పటి వరకు 1,991 కి.మీ మేర రోడ్లపై గుంతలు పూడ్చినట్లు అధికారులు వివరించారు. మరోవైపు 1,447 కి.మీ మేర రోడ్లు రిపేర్ చేయలేని స్థితిలో ఉన్నాయని అధికారులు తెలిపారు. వీటి స్థానంలో పూర్తిగా కొత్త రోడ్లు నిర్మించాల్సి ఉందని.....వీటికి రూ.581 కోట్లు ఖర్చు అవుతుందని అధికారులు తెలపగా...ఆ నిధులు కూడా రానున్న రోజుల్లో మంజూరు చేస్తామని సిఎం తెలిపారు. 23,521 కి.మీ లో జంగిల్ క్లియరెన్స్ చేయాల్సి ఉందని....వీటికి రూ.33 కోట్లు ఖర్చు అవుతుందని....ఈ పనులు కూడా రానున్న రోజుల్లో చేపడతాం అని అధికారులు తెలిపారు. రాష్ట్రంలో మొత్తం 12,653 రాష్ట్ర హైవేలు ఉన్నాయని...వీటిలో 10,200 కి.మీ మేర పీపీపీ పద్దతిలో నిర్మాణం చేపట్టవచ్చని అంచనాకు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వం ప్రతిపాదించిన విధంగా పీపీపీ పద్దతిలో రోడ్ల నిర్మాణం కోసం ప్రణాళికలు సిద్ధం చేసినట్ల అధికారులు వివరించారు. రాష్ట్రంలో మొదటి ఫేజ్ కింద 18 రోడ్లను 1,307 కి.మీ మేర పిపిపి పద్దతిలో నిర్మించేందుకు నిర్ణయించారు. వీటికి డిపిఆర్ లు తయారు చేసి సాధ్యమైనంత త్వరగా పనులు ప్రారంభించాలని సీఎం అన్నారు. పిపిపి మోడల్ విధానాల ద్వారా ఈ రోడ్ల నిర్మాణం చేపట నున్నారు. ఆ విధానంలో చిలకలపాలెం రామభద్రపురంరాయగడ, విజయనగరం పాలకొండ, కళింగపట్నంశ్రీకాకుళంపార్వతీపురం, భీమునిపట్నం నర్సీపట్నం, కాకినాడజొన్నాడ, కాకినాడరాజమహేంద్రవరం కెనాల్, ఏలూరు మేడిశెట్టివారిపాలెం, నర్సాపురంఅశ్వారావుపేట, ఏలూరుజంగారెడ్డిగూడెం, గుంటూరుపర్చూరు, గుంటూరుబాపట్ల, మంగళగిరితెనాలినారా కోడూరు, బేస్తవారిపేటఒంగోలు, రాజంపేట గూడూరు, ప్యాపిలిబనగానపల్లి, దామాజీ పల్లి తాడిపత్రి, జమ్మలమడుగు కొలిమిగుండ్ల, సోమందేపల్లిహిందూపురంతూముకుంట మధ్య మొత్తం 1,307 కి.మీ మేర పిపిపి విధానంలో రోడ్లు నిర్మించనున్నారు.



# న్యాయవాదులు రాజ్యాంగంపై జరుగుతున్న దాడిని ఎదుర్కోవాలి : సుంకరరాజేంద్రప్రసాద్



**విజయవాడ,నవంబరు 26,ప్రభాతవార్త** సామాజిక భాధ్యత కల్గిన న్యాయవాదులు,రాజ్యాంగంపై జరుగుతున్న దాడిని ఎదుర్కోడానికి సమాయత్తం కావాలని బార్ కౌన్సిల్ మెంబర్,ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు సుంకర రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. 75వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మంగళవారం బెజవాడ బార్ అసోసియేషన్ హాలులో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు బార్ ప్రధాన కార్యదర్శి అరిగల శివరామప్రసాద్(రాజా) అధ్యక్షతన జరిగాయి. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథిగా పాల్గొన్న బార్ కౌన్సిల్ సభ్యులు సుంకర రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ భారత రాజ్యాంగానికి ప్రస్తుతం పెనుసవాళ్ళు ఎదురవుతున్నాయని, సుప్రీం కోర్టులో మహిళా న్యాయమూర్తుల,షెడ్యూల్ కులాలకు సంబంధించిన న్యాయమూర్తుల ప్రాధాన్యత నామమాత్రంగా ఉంటోందని, స్వతంత్ర భారత దేశంలో షెడ్యూల్ తెగలకు చెందిన ఒక వ్యక్తి కూడ సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా నియామక ం కాకపోవడం విచారించదగ్గ విషయమన్నారు. రాజ్యాంగం నిర్ధేశించిన సామాజిక,న్యాయస్ఫూర్తికి విరుద్ధమన్నారు. నేడు దేశంలో మహిళలు,దళితులు అనేక అసమానలతలను తట్టుకుని ఈ మాత్రమైన ఎదుగుతున్నారంటే భారత రాజ్యాంగం నుండి లభించిన మద్దతు మాత్రమేననానరు. అమెరికా వంటి దేశాల్లో నల్ల జాతీయుల ప్రాధాన్యత సుప్రీం కోర్టులో లేకపోవడంపై నిరసన వ్యక్తం కాగా, అగ్ర రాజ్యం కూడ దిగి వచ్చి నల్ల జాతికి చెందిన మహిళను సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా నియమించడాన్ని ఆయన ఈ సందర్భంగా ఉటంకించారు. ప్రభుత్వాలు,కార్పొరేట్ శక్తులకు ఇటీవల కాలంలో దాదాపు పన్నెండు లక్షల కోట్ల రూపాయల రుణ మాఫీ చేశారని, రైతులు తమ పంటకు జరిగిన నష్టానికి పరిహారం కోరితే వారిని తీవ్ర నిర్బంధానికి గురి చేస్తున్నారని,ఇది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. పాలకులు భారత ఉన్నత న్యాయస్థానం వెలువరించిన తీర్పులకు విరుద్ధంగా, భారత రాజ్యాంగ మౌలిక స్వభావాన్ని మార్చివేసే కుట్రలు చేస్తున్నారని,ఆ కుట్రలో భాగంగా సుప్రీం కోర్టులో సోషలిస్ట్,సెక్యులర్ పదాలను రాజ్యాంగం నుండి తొలగించాలని దాఖలు చేసిన పిటీషన్లను త్రోసిపుచ్చడం శుభపరిణామనని చెప్పారు. సామాజిక భాధ్యత కలిగిన న్యాయవాదులు, రాజ్యాంగంపై జరుగుతున్న దాడిని ఎదుర్కోడానికి సమాయత ్తం కావాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో బార్ సంయుక్త కార్యదర్శి కలతోటి క్రాంతికుమార్,

మహిళా కార్యదర్శి సిద్దాబత్తిని రాజ్యలక్ష్మి, లైబ్రరీ కార్యదర్శి చావ రవికుమార్,సీనియర్ న్యాయవాదులు వి.గురునాథం, నరహరిశెట్టి నర్సింహారావు, జ్ఞానాంబ,సంపర శ్రీనివాసరావు ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

# దేవరపల్లి బిహెచ్ఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**దేవరపల్లి , నవంబర్ 26 ( ప్రభాతవార్త ) :**

దేవరపల్లి బిహెచ్ ఎస్ఆర్ అండ్ వి ఎల్ ఎం డిగ్రీ, పీజీ ఆనంద్ ఎడ్యుకేషన్ మంగళవారం 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆనంద్ ఎడ్యుకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం విక్రమ్ అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమానికి ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల మండలి సభ్యులు ఐ . వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ రాజ్యాంగ విశిష్టత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన కృషి రాజ్యాంగం కల్పించిన హక్కులు, విలువలను విద్యార్థులకు వివరించారు. కళాశాల చైర్మన్ దొడ్డిగర్ల సువర్ణ రాజు రాజ్యాంగం యొక్క ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. కళాశాల ఏవో డి ఆనంద్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భారత రాజ్యాంగాన్ని గౌరవించాలని రాజ్యాంగ హక్కులను కాపాడాలని సూచించారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ బి.డి.యం కుమార్ మాట్లాడుతూ రాజ్యాంగం విశిష్టత దాన్ని నిర్మాణానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషి ఎంతో అమోఘమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఎంజి ప్రియాంక, అధ్యాపకులు శిరీష, బి కిరణ్ కుమార్, కరిష్మా, నాగేశ్వరరావు, కళాశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# టిడ్కోను సందర్శించిన పుర పాలక కమిషనర్



**అమలాపురం రూరల్ , నవంబర్ 26 ( ప్రభాతవార్త ) :**

దేవర్లంక -టిడ్కో భవనసముదాయాన్ని అమలాపురం పురపాలక కమిషనర్ కేవిఆర్ రాజు మంగళవారం సందర్శించారు.సీనియర్ జర్నలిస్ట్ గారపాటి పండుబాబు ప్లాట్ లో వాటర్ లీకేజి సమస్య వలన ప్లాట్ లో వాటర్ నిండడంతో ప్లాట్ ను కమీషనర్ వచ్చి పరిశీలించారు. అయన వెంట పురపాలక ఇంజనీరింగ్, టిడ్కో ఇంచార్జి కూడా ఉన్నారు. ప్లాట్ పరిశీలించి, సమస్య అడిగి తెలుసుకున్నారు. సమస్య పరిష్కరిస్తాను అని హామీ ఇచ్చారు.డ్రైన్ సదుపాయం, వాహనాలు పార్కింగ్,ఇతరసమస్యలు పై అధికారులతో చర్చించారు. కమిషనరు , టిడ్ కో స్పెషలిస్ట్ డాక్టర్ డి. లలిత కుమారి, మున్సిపల్ ఏ ఇ వెంకటేష్,మున్సిపల్ సిబ్బంది, టిడ్ కో లబ్ధిదారులు, ఉప్పాడ నూకరత్నం, మరియు గారపాటి భాగ్యలక్ష్మి,అప్పరెడ్డి కృష్ణమోహన్ పాల్గొన్నారు.

# రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే బండారు

**కోనసీమ బ్యూరో , నవంబర్ 26 ( ప్రభాతవార్త ) :**

రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని కొత్తపేట గ్రామం కమ్మిరెడ్డిపాలెంలో అంబేద్కర్ విగ్రహానికి స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మంగళవారం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యంగా ఉన్న మన భారత దేశంలో భిన్నత్వంలో ఏకత్వం, ప్రజల హక్కుల పరిరక్షణ, ప్రజాస్వామ్యస్ఫూర్తిని కాపాడడంలో భారత రాజ్యాంగం పూర్తి పాత్ర వహిస్తుందని పేర్కొన్నారు .భారత దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన పవిత్ర గ్రంథంగా రాజ్యాంగాన్ని గౌరవించాలని అన్నారు .దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని ఈ సందర్భంగా సత్యానందరావు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో కంఠంశెట్టి శ్రీనివాస్,బూసి



జయ లక్ష్మి భాస్కర రావు, ధరణాల రామకృష్ణ,బీర ఇస్సాక్,కడియం చిన్న మరియు తదితరులు పాల్గొన్నారు.

# కార్తికేయుని ఆలయంలో తీర్థ కావిడి ఉత్సవం

## మేళ తాళాలు కలశాలతో గ్రామోత్సవం..విశేషంగా పాల్గొన్న మహిళలు

**శంఖవరం , నవంబర్ 26 ( ప్రభాతవార్త ) :**

మండలంలోని కత్తిపూడిలో వేంచేసియున్న స్వయంభు శ్రీవల్లీ, దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో తీర్థ కావిడి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులు, స్వాములు, ప్రజలు పెద్ద సంఖ్యలో స్వామి వారి వెంట రాగా భక్తి పారవశ్యంతో కార్తికేయని నామ నామస్మరణతో తీర్థ కావిడి ఉత్సవాన్ని భక్త జనరంజకంగా ఘనంగా నిర్వహించారు. కత్తిపూడిలో వేంచేసి ఉన్న స్వయంభువు శ్రీవల్లీ, దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయంలో మంగళవారం స్థానిక సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మాలదారులు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ద్వారపూడికి చెందిన సుబ్రహ్మణ్యేశ్వర మాలధారులు ఆలయంలో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ముందుగా పంచామృత అభిషేకం గావించి షణ్ముఖి అష్టోత్తర పూజ ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్వాములు తీర్థ కావిళ్ళతోను, పెండ్లి కాని యువతులు కలశ పూజా పాత్రలతోను, సంతాన లేమితో ఉన్న మహిళలు కుజ బిందెలతోను తీర్థాలను వెంట బెట్టుకుని తీర్థ కావిడి యాత్రను అనుసరించారు. మేళ, తాళాలు, మంగళ వాయిద్యాల నడుమ గ్రామ వీధుల్లో నృత్యాలు చేసుకుంటూ సుబ్రహ్మణ్య నామాన్ని స్మరిస్తూ తీర్థ కావిడి ఉత్సవాన్ని నిర్వహించారు. అనంతరం ఆలయంలో గల మూలవిరాట్ కు మహిళలు తెచ్చిన కలశాల జలంతో సుబ్రహ్మణ్య స్వామి దంపతులకు అభిషేకం గావించి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. త్వరగా గురుస్వామి చేతుల మీదుగా పాల కావిడి లకు పంచామృత అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు వివిధ రకాల సుగంధ పుష్పాలతో సుందరంగా అలంకరించిన వాహనంపై స్వామివారి ఉత్సవం మూర్తిని ఆశీర్వదించి గ్రామోత్సవం గావించారు రాష్ట్ర టి ఎన్ టి యు సి ఉపాధ్యక్షులు వెన్న



శివ రాష్ట్ర జనసేన పార్టీ నాయకులు మేడిశెట్టి సూర్యకిరణ్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ గాబు గంగాధర్ ఆధ్వర్యంలో పూజలో పాల్గొన్న స్వాములు మహిళలు గ్రామస్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వేణుమాధవ్ స్వామి ఆలయ చైర్మన్ కేళంగి నూకరాజు ఎంపీటీసీ సభ్యులు జీలకర్ర విష్ణు,, జీలకర్ర త్రిమూర్తులు, జిలకర లక్ష్మణ్ మల్లిపం బాబులు మాదేపల్లి మహేష్ ఓరుగంటి పెద్ద కాపు గ్రామస్తులు తోట మణికంఠ గౌతునాగు గ్రామ సర్పంచ్ కొల్లి సత్యనారాయణ గౌతు అర్జిబాబు కంచిబోయిన శ్రీను కేలంగి జనార్ధన్ మచ్చ గంగరాజు బొండాడ సత్యనారాయణ స్వాములు అయ్యప్ప స్వాములు, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మాలధారులు పాల్గొన్నారు.



# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం



**అంబాజీపేట , నవంబర్ 26 ( ప్రభాతవార్త ) :**

భారత 75వ రాజ్యాంగ దినోత్సవంను అంబాజీపేట మండలంలో మంగళవారం ఘనంగా నిర్వహిం చుకున్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద రాజ్యాంగ దినోత్సవం జరుపుకున్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. స్థానిక బస్ స్టేషన్ వద్ద మండల మాల మహానాడు అధ్యక్షుడు నాగవరపు నాగరాజు అధ్యక్షతన రాజ్యాంగ దినోత్సవాన్ని మంగళ వారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. అలాగే స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భారత రాజ్యాంగ దినోత్సవం హెచ్ఎం కడలి సాయిరామ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థు లకు 'రాజ్యాంగం ప్రాధాన్యత' అనే అంశంపై వ్యాచరచన, క్విజ్, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్లు నాగాబత్తుల శాంతకుమారి, జల్లి బాల రాజు, ముత్తాబత్తుల ప్రశాంత్, కొర్లపాటి కోట బాబు,దొమ్మేటి సత్యమోహన్,నెల్లి వెంకటరమణ, సుదాబత్తుల రాము,పులిదిండి వీరవెంకట సత్యనారాయణ, చింతపల్లి వెంకటేశ్వరరావు, మట్టా వెంకటేశ్వరరావు, మట్టపర్తి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. పుల్లేటికుర్రులో ఎస్సీ యూనియన్ ఆధ్వర్యంలో రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని నిర్వహించారు. తొండవరం జెడ్పీ హైస్కూల్లోను నిర్వహించారు.

# కామనను ఫోన్‌లో కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల పరామర్శ



**కోనసీమ బ్యూరో , నవంబర్ 26 ( ప్రభాతవార్త ) :**

ఏఐసీసీ సభ్యులు కామన ప్రభాకరరావు ను ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మంగళ వారం ఫోన్ లో పరామర్శించారు. ప్రభాకరరావు ఇటీవల హైదారాబాద్ లో గుండె శాస్త్ర చికిత్స చేయించుకున్నారు. మండపేట మండలం ఏడిద లో ఆయన స్వగృహం లో విశ్రాంతి తీసుకుం టున్నారు. ఈ నేపథ్యంలో షర్మిల ఆయనకు ఫోన్ చేశారు. తను ఏడిద వచ్చి పరమర్శించుకోవాలని అనుకున్నానని పేర్కొన్నారు. తనకు వున్న పని వత్తిడి వల్ల రాలేక పోయానని చెప్పారు. పార్టీ కి కామన సేవలు అవసరమన్నారు. త్వరగా కోలు కుని ప్రజా క్షేత్రం లో రావాలని అభిలషించారు. పార్టీ బాధ్యతలు తీసుకోవాలని కోరారు.తనకు కామన వంటి సీనియర్ నాయకుల అండ అవసరమని పేర్కొన్నారు. త్వరగా కోలుకోవాలని కోరుతూ ఏ అవసరం వచ్చినా తనను సంప్రదించాలని సూచించారు.

# ఘనంగా రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవం

**గోపాలపురం,నవంబర్ 26 ( ప్రభాతవార్త ) :**

75వ భారతదేశ రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవాన్ని గోపాలపురం మండలంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. అన్ని గ్రామాల్లోనూ డా.బీఆర్.అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. అదేవిధంగా పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఈ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఇందులో భాగంగా పెద్దగూడెం నవచైతన్య అంబేద్కర్ సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బాణాసంచా పేలుస్తూ పెద్దఎత్తున సంబరాలు చేసుకున్నారు. అంబేద్కర్ విగ్రహాన్ని పూల మాలలతో ముంచెత్తారు. పెద్దగూడెం ప్రత్యేక పాఠశాల లో జరిగిన ఈ కార్యక్రమంలో హెచ్ఎం హితవచని మాట్లాడుతూ.. కొట్లాది మంది భారతీయులను ఎకతాటిపై నడిపించే పవిత్ర గ్రంధం భారత రాజ్యాంగం అని అన్నారు. భారత రాజ్యాంగాన్ని గౌరవించుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. జేబీ



స్కూల్లో జరిగిన వేడుకలో హెచ్ఎం పైడి సురేష్ మాట్లాడుతూ... భారతదేశంలో ఎలాంటి వివక్షకు తావు లేకుండా అందరికి అన్ని రంగాల్లో సమాన అవకాశాలు వస్తున్నాయంటే రాజ్యాంగ పుణ్యమే అన్నారు. ప్రపంచంలోనే అత్యున్నతమైనది భారత రాజ్యాంగం అని పేర్కొన్నారు. మహానుభావుడు బీఆర్ అంబేద్కర్ కృషిఫలితమే నేడు మనం అనుభవించే స్వేచ్ఛాఆయువులని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, యువకులు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# డ్రోన్ కెమెరాతో నాటుసారా బట్టీలు గుర్తింపు, ధ్వంసం


**సీతానగరం , నవంబర్ 26 ( ప్రభాతవార్త ) :**

మండలంలో నాటు సారా అరికట్టేందుకు కొత్త పద్దతులు అవలంబిస్తున్నారు. దట్టమైన లంక భూముల్లో సారా బట్టీలను గుర్తించేందుకు డ్రోన్ కెమెరాలు ఉపయోగిస్తూ సారా బట్టీలు గుర్తిస్తూన్నారు. మండలంలో ములకల్లంక గోదావరి లంకల్లో డ్రోన్ సాయంతో సారా బట్టీలను గుర్తించి వాటిని ద్వంసం చేశారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్య కిషోర్, ఎస్సై డి రాం కుమార్ అధ్వర్యంలో 1200ల లీటర్ల బెల్లం



ఊట, నాటు సారాను ధ్వంశం చేశారు. సిబ్బంది హెడకానిస్టేబుల్ వి శ్రీను, రమేష్, పాపినాయుడు, కుమార్, డ్రోన్ బృందం పాల్గొన్నారు.

# సైబర్ మోసగాళ్లతో జాగ్రత్తగా ఉండాలి : ఎస్పీ



**అమలాపురం రూరల్ , నవంబర్ 26 ( ప్రభాతవార్త ) :**

సాంకేతిక పరిజ్ఞానం పెరిగిన కొద్ది సైబర్ నేరగాళ్ళు నరికొత్త రీతిలో ప్రజలను మోసగిస్తున్నారని అవగాహనతోనే సైబర్ మోసాల నుంచి తప్పించుకోవచ్చని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ బి కృష్ణారావు అన్నారు. మంగళవారం. అమలాపురం ఏ యెండూరి కన్వెన్షన్ హాల్ నందు స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా రీజినల్ బిజినెస్ ఆఫీస్ ఆధ్వర్యంలో జరిగిన అవగాహనా కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా హాజరైన ఎస్పీ కృష్ణా రావు మాట్లాడుతూ సైబర్ నేరాలపై అవగాహనా పెంచడంతోనే సైబర్ నేరాల నిర్మూలన సాధ్యమవుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కరపత్రాల్లో సైబర్ నేరగాళ్ళ నుంచి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించడం జరిగిందన్నారు. వీటిపై అవగాహన పెంచుకొంటే సైబర్ నేరగాళ్ళ ఉచ్చులో పడకుండా మనల్ని మనం కాపాడుకోని, మన డబ్బులను మనం కాపాడు కోవచ్చన్ని ఎస్పీ సూచించారు. అనంతరం స్టేట్ బ్యాంకు రిజినల్ మేనేజర్ ఎమ్ వివి కృష్ణ మాట్లా డుతూ బ్యాంకు ఖాతాదారులకు ఎవరైనా ఫోన్ చేసినప్పుడు తమవ్యక్తిగత సమాచారం ఇవ్వకూడదని వీటిపై ఏవిధమైనా అనుమానం కలిగితే 1930 నెంబర్ కు కాల్ చెయ్యాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా స్టేట్ బ్యాంకు సిబ్బంది తదితరులు ఉన్నారు.


# ఆయిల్ ఫామ్ తోటల పెంపకం రైతులకు ప్రయోజనం : పతంజలి డిజిఎమ్ ప్రకాష్



**గండేపల్లి , నవంబర్ 26 ( ప్రభాతవార్త ) :**

గండేపల్లి మండలం కె.గోపాలపురంలో ఆయిల్ ఫామ్ రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ డిజిఎమ్ ప్రకాష్ మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ తోటలను వేసుకోవడం మూలంగా అధిక లాభాలను పొందవచ్చని తెలియచేసారు ఆయిల్ ఫామ్ పంట యొక్క ప్రాముఖ్యత,ప్రత్యేకతలు, ఉద్యానశాఖ యొక్క రాయితీలు వివరించారు. కంపెనీ రైతులకు కల్పించే సదుపాయాలు గురించి వివరించడం జరిగింది. పంటను ఆశించే చీడ పీడలు,వాటి యాజమాన్య పద్ధతులు గురించి వివరిచడం జరిగింది. ఈకార్యక్రమంలో కంపెనీ సిబ్బంది జి.వివి.ఎస్.దుర్గా ప్రసాద్,వి.నరేష్,వి. బాలాజీ,కెవివి ప్రసన్న,బి.దుర్గా ప్రసాద్, కె.స్వామి,విఏఏ వల్లి, రైతులు అవసరాల బాలసుబ్రహ్మణ్యం, అవసరాల పార్థసారధి,కె. రామాంజనేయులు గ్రామ ఆయిల్ ఫామ్ రైతులు పాల్గొన్నారు.

# జగద్గురు శ్రీశ్రీశ్రీ విధు శేఖర భారతీ మహాస్వామి వారిని కలసి ఆశీస్సులు తీసుకున్న ఎమ్మెల్యే బండారు




**కోనసీమ బ్యూరో , నవంబర్ 26 ( ప్రభాతవార్త ) :**

కొత్తపేట మండలం వానపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ పల్లాలమ్మ అమ్మవారిని దర్శించుకోవడం కోసం వచ్చిన శ్రీ శృంగేరి పీఠానికి చెందిన శ్రీ శ్రీ శ్రీ విధు శేఖర భారతీ మహాస్వామి వారిని స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కుటుంబ సభ్యులు కలసి స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు.

# రావులపాలెంలో కాపు వన సమారాధనకు హాజరైన ఎమ్మెల్యే సత్యానందరావు

**కోనసీమ బ్యూరో , నవంబర్ 26 ( ప్రభాతవార్త ) :**

రావులపాలెం - వెదిరేశ్వరం రోడ్డులోని శ్రీకృష్ణ దేవరాయ కాపు కాపు కళ్యాణ మండపంలో ఆకుల రామకృష్ణ పర్యవేక్షణలో జరిగిన కాపు వనసమారాధన మహెూత్సవ కార్యక్రమానికి కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు,జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిటీ ఆధ్వర్యంలో



సత్యానందరావును దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు.

# భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడం ప్రతీ పౌరుని బాధ్యత : భవాని శంకర్



**శంఖవరం , నవంబర్ 26 ( ప్రభాతవార్త ) :**

భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకునే బాధ్యత ప్రతీ పౌరునిపై ఉందని, దీని ద్వారానే సమాజ శ్రేయస్సు సాధ్యమవుతుందని కత్తిపూడి పంచాయతీ కార్యదర్శి వై భవాని శంకర్ పేర్కొన్నారు. మండలం లోని కత్తిపూడి లో గల పంచాయతీ కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి సచివాలయం సిబ్బంది సమక్షంలో పూలమాల వేసి, ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా భవాని శంకర్ మాట్లాడుతూ మన దేశంలో పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి, అన్ని వర్గాల సమానత్వానికి రాజ్యాంగం రూపొంది, అమలయ్యిందన్నారు. భారత రాజ్యాంగ స్ఫూర్తితో ప్రతీ వ్యక్తి తన స్వేచ్ఛ, వాక్కు స్వాతంత్ర్యం కలిగి ఉన్నారన్నారు. కాని రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తూ, రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తూ ప్రతిపక్షాలపై కేసులు పెడుతున్నారని విమర్శించారు. కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా 75వ రాజ్యాంగ దినోత్సవం

**కె గంగవరం,నవంబర్ 26 ( ప్రభాతవార్త ) :**

ఏపీఎస్సిడబ్ల్యుఏ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవాన్ని గంగవరం ఎం.ఆర్.సి వద్ద నిర్వహించారు. మండలంలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన ,వకృత్వ, చిత్రలేఖన మొదలగు పోటీ పరీక్షలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు ప్రేమ్ కుమార్,సిద్దిల రవి,కె కృష్ణమూర్తి,కే నరసింహమూర్తి, పులిదిండి శ్రీనివాస్,సతీష్ ,మహేష్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొని రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యత అంబేద్కర్ పాత్ర గురించి తెలియజేశారు. ముఖ్య



అతిథులు హాజరైన ఈ.ఓ.పి.ఆర్.డి గౌరీ కుమారి ,ఎంఈఓ ఆంజనేయులు ,ప్రధానో పాధ్యాయులు పి వెంకటేశ్వరరావు,సీనియర్ ఉపాధ్యాయులు యం. పుల్లయ్య వారి చేతులు మీదుగా విద్యార్థులకు బహుమతులు అందించారు.

# కొర్లపాటివారిపాలెంలో కాపు వన సమారాధన



**అంబాజీపేట , నవంబర్ 26 ( ప్రభాతవార్త ) :**

మండలంలోని కొర్లపాటివారిపాలెంలో కాపు వన సమారాధన కార్యక్రమాన్ని కాపు యువత ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కీ”శేషులు పరసా శ్రీనివాసరావు వ్యవసాయ క్షేత్రంలో కార్తీక దామోదరునకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వన సమారాధా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా రాజకీయ రంగం వైపు అడుగులు వేస్తున్న యువతను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో కొర్లపాటివారి పాలెంకు చెందిన కొంతమంది యువకులను ప్రత్యేకంగా అభినందించి, సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ డిపార్ట్మెంట్ డైరెక్టర్ శిరిగినీడి వెంకటేశ్వరరావు, నాయకులు గణపతి వీరరాఘువులు, కొర్లపాటి గోపి, మైపాల తాతాజీ, అరిగెల సూరిబాబు, నూకల గౌరేష్, సూదాబత్తుల రాము, సుంకర పేరయ్యా నాయుడు, కొర్లపాటి ఢిల్లీ, మంచాల వెర్రబ్బాయి, సూదాబత్తుల రవి, పత్తి దత్తుడు, రవణం రాము, వంగా సతీష్, విళ్ల రాజా, సిరగం శ్రీను, కొర్లపాటి కాశి, నామన అంజి, సూదాబత్తుల రమేష్, రవణం విజయ్, అరిగెల శివ కళ్యాణ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపేటలో షెటిల్ కోర్టును ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యానందరావు

**కోనసీమ బ్యూరో , నవంబర్ 26 ( ప్రభాతవార్త ) :**

కొత్తపేట గ్రామం కమ్మిరెడ్డిపాలెంలో అంబేద్కర్ వెల్ఫేర్ ఎస్ సీ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన షెటిల్ కోర్టును స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాస్, బూసి జయలక్ష్మి భాస్కరరావు, ధరణాల రామకృష్ణ, మిద్దె ఆదినారాయణ,బీర ఇస్సాక్, దేవపాటి వెంకటేశ్వరరావు, గుబ్బల మూర్తి,నల్ల శ్రీను,అంబటి సత్యనారాయణ,



స్టీఫిన్ బాబు, జెక్కల అరుణ్ కుమార్,మోర్త మహాలక్ష్మి, మాకే నరసింహామూర్తి, బీర జగపతి మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పౌరుడు రాజ్యాగం పట్ల విధేయత కలిగి ఉండాలి : పెద్దాపురం డి.ఎస్.పి శ్రీహరి రాజు



**పెద్దాపురం , నవంబర్ 26 ( ప్రభాతవార్త ) :**

భారత రాజ్యాంగం పట్ల ప్రతి పౌరుడు విధేయత కలిగి ఉండాలని పెద్దాపురం డి.ఎస్.పి శ్రీహరి రాజు సూచించారు. 75వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా పెద్దాపురం పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని తొండంగి గ్రామంలో ఆయన పర్యటిచ్చి రాజ్యాంగ నిర్మాత భారతరత్న బాబాసాహెబ్ భీమ్ రావ్ రాంజీ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశానికి దశ దిశా నిర్దేశించిన భారత రాజ్యాంగాన్ని రచించేందుకు అహర్నిశలు శ్రమించిన డాక్టర్ అంబేద్కర్ సేవలను కొనియాడారు. బాధ్యత గల పౌరులుగా ప్రతి ఒక్కరు రాజ్యాంగానికి లోబడి ప్రవర్తించాలని సూచించారు. ప్రాథమిక హక్కుల తో పాటు విధులను కూడా పాటించాలని, చట్టాలను గౌరవించాలని సూచించారు.

# ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర డైరెక్టర్ కొండబాబుకు సన్మానం

**జగ్గంపేట / గండేపల్లి , నవంబర్ 26 ( ప్రభాతవార్త ) :**

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కంచర్ల బాబి ఆధ్వర్యంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన కొత్త వెంకటేశ్వర రావు (కొండబాబు)ను సాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా కూసుమంచి సుబ్బరాయులు, పేరూరి కృష్ణ, కూసుమించి పాపారావు సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య నాయకులు కాసు శ్రీనివాస్, వాసవి



సూరిబాబు, వారణాసి శ్రీనివాస్ గుప్తా తదితర ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

# నయనానందకరంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం

## వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య కళ్యాణ వేడుక..ఆలయంలో భారీ అన్నదానం

**శంఖవరం , నవంబర్ 26 ( ప్రభాతవార్త ) :**

కలియుగ ప్రత్యక్ష దైవంగా విరాజిల్లుతున్న వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ వేడుక శ్రీ లక్ష్మీ సమేత వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. వజ్రకుటం గ్రామంలో వేంచేసి ఉన్న ఆలయ ఆవరణలో సుందరంగా అలంకరించిన వేదికపై స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాల ఉంచి అన్నవరానికి చెందిన నాగపట్ల గణేష్



పండిత బృందం కల్యాణ వేడుక నిర్వహించారు . కళ్యాణ మహోత్సవంలో భాగంగా తెల్లవారు జామున స్వామి వారికి పంచామృత అభిషేకం రజిత భరణక అలం కారం రజిత పుష్పాలతో అష్టోత్తర శతనామావళి అనంతరం పూర్ణకుంభం తో గ్రామోత్సవం, హెూమం నిర్వహించారు. ఉదయం 9 గంటలకు కళ్యాణ మహోత్సవం లో భాగంగా విగ్నేశ్వర పూజ పుణ్యా వచనం దీక్షాధారణ దజారోహణ. కన్యాదానం సుముహూర్తం తలంబ్రాలు వంటి కార్యక్రమాలను కార్యక్రమాలను వేదపండితులు నిర్వహించారు. లోక శాంతి నిమిత్తం స్వామి అమ్మవారి కళ్యాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మంత్రాల అర్థం పరమార్థం భక్తులుకు తెలియజేశారు. ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి నాయకులు ముదునూరి మురళి కృష్ణంరాజు స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించి కళ్యాణం దంపతులను ఆశీర్వదించారు. అనంతరం



ఆలయ ఆవరణలో ఏర్పాటుచేసిన భారీ అన్నదానాన్ని భక్తులు స్వీకరిం చారు కళ్యాణాన్ని తిలకించిన మహిళలకు ఆలయ కమిటీ ఛైర్మన్ స్వామివారి వెండి ప్రతిమలను అంద జేశారు సాయంత్రం ఆలయంలో నిర్వహించిన దీపాలంకరణ సేవలో మహిళలు విశేషంగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ సకురు గుర్రజు ధర్మకర్త కీర్తి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యలను సమగ్ర విచారణతో పరిష్కరించాలి : ఆర్డీవో శ్రీ రమణి



**పెద్దాపురం, నవంబర్ 26 ( ప్రభాతవార్త ) :**

డివిజన్ స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన వివిధ సమస్యలపై సమగ్ర విచారణ చేపట్టి సమస్యలకు పరిష్కారం చూపాలని తాసిల్దారులకు ఆర్టీవో శ్రీ రమణి సూచించారు. పెద్దాపురం రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో మంగళవారం డివిజన్ లో గల తహశీల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ, పిజిఆర్ఎస్, ఫ్రీహెూల్డ్ రిపోర్టులు, ఎమ్మెల్సీ ఎన్నికలు, గ్రామాలలో భూ రీ -సర్వే గ్రామసభలు తదితర అంశాలపై సమావేశం లో చర్చించారు. పిజిఆర్ఎస్, రీ -సర్వే గ్రామసభల లో వచ్చిన అర్జీలను సమగ్రంగా విచారణజరిపి అర్జీదారులకు న్యాయంచేయలి అని సూచించారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారంతో ప్రభుత్వ యంత్రాంగం పట్ల ప్రజల్లో భరోసాను కల్పించాల్సిన బాధ్యత తాసిల్దార్లపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కార్యాలయ ఏ ఓ, డిప్యూటీ తాసిల్దార్ సిబ్బంది పాల్గొన్నారు.

# మామిడికుదురులో భారత రాజ్యాంగ దినోత్సవం



**మామిడికుదురు , నవంబర్ 26 ( ప్రభాతవార్త )**

భారత రాజ్యాంగం ఆమోదించిన రోజైన నవంబర్ 26 ను మామిడికుదురులో రాజ్యాంగ దినోత్సవంగా ఎస్సీ నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక సెంటర్లో ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు నాయకులు ప్రసంగిస్తూ రాజ్యాంగంరచించి నేటికి 75 సంవత్స రాలు పూర్తి అయ్యిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు భూపతి వెంకటపతి, బొంతు మణిరాజ్, కలిగితి పల్లం రాజు,కొనుకు నాగరాజు, చిగురుపాటి పెద్దిరాజు నెల్లి దుర్గా ప్రసాద్,కుసుమ పెరుమాళ్ళ కుమార్, నీతిపూడి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 75వ భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**రౌతులపూడి , నవంబర్ 26 ( ప్రభాతవార్త )**

భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకను ఉద్యోగ, ఉపాధ్యాయులు మంగళవారం ఘనంగా నిర్వహించారు .భారత రాజ్యాంగాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచన చేశారు. ఇది 1949 నవంబర్ 26న ఆమోదింపబడింది. నేటికి వజ్రోత్సవం పూర్తయింది. దీంతో ఇంటిగ్రేటెడ్ హాస్టల్ ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహం, మార్కెట్ సెంటర్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఉద్యోగ, ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ను వారు కొనియాడారు. ఉద్యోగులు ప్రమాణం చేశారు.

# కార్తికేయ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో వ్యక్తి మృతి

- ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యమే కారణం
- బాధితుల ఆవేదన
- నిండు ప్రాణం ఖరీదు రూ.12 లక్షలా..!

**గండేపల్లి , నవంబర్ 26 ( ప్రభాతవార్త ) :**

జగ్గంపేట మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన చింతల శ్రీను(45) రోడ్డులో ప్రమాదంలో గాయపడి జగ్గంపేట సరిహద్దులో గండేపల్లి మండలం నీలాద్రిరావుపేట పరిధిలోని కార్తికేయ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం శనివారం కుటుంబసభ్యులు చేర్పించారు. వైద్యపరీక్షలు నిర్వహించిన అనంతరం గత రెండు రోజుల నుంచి ఆపరేషన్ చేస్తామని చెప్పి ఆపరేషన్ కు లక్షా 30 వేల రూపాయలు కట్టించుకుని మంగళవారం ఆపరేషన్ థియేటర్ కు తీసుకు వెళ్లిన కొద్ది నిమిషాల్లోనే గుండెపోటుతో మృతి చెందినట్లు వైద్యులు తెలియజేసినట్లు బంధువులు మీడియాకు కన్నీరు మున్నీరుగా విలపిస్తూ తెలిపారు. ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యం వల్లే శ్రీను మృతి చెందినట్లు బంధువులు ఆరోపిస్తున్నారు. ఈ ఆసుపత్రిలో ఇటువంటి





సంఘటనలు పునరావృతం అవుతున్న ప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. తమకు న్యాయం చేయాలని ఆసుపత్రి వద్ద మృతుడి బంధువులు భీష్మించుకుని కూర్చున్నారు.

**నిండు ప్రాణం ఖరీదు రూ.12 లక్షలా..!**

మృతుడు శ్రీను కుటుంబానికి 12 లక్షల రూపాయలు ఇచ్చేందుకు ఆసుపత్రి యాజమాన్యం పెద్దల సమక్షంలో పంచాయతీ కుదుర్చుకున్నట్లు సమాచారం .దీంతో ఓ నిండు ప్రాణం ఖరీదు 12 లక్షలా అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా విచారణ జరిపి బాధ్యులు పై తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తక్షణం స్పందించాలని పలువురు కోరుతున్నారు. సుమారు రెండు మూడు గంటలు ఆసుపత్రిలో భాదిత కుటుంబ సభ్యులు ఆందోళన చేపట్టినా పోలీసులు వచ్చి ఆసుపత్రి యాజమాన్యంతో మాట్లాడి వెళ్ళియారు. ఈ విషయమై మృతుడు శ్రీను రోడ్డు ప్రమాద కేసు నమోదు అయిందని, ఆసుపత్రిలో సంఘటన విషయమై ఎటు ఫిర్యాదు రాలేదని కేసు నమోదు కాలేదని తెలిపారు.

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

**జగ్గంపేట / గండేపల్లి , నవంబర్ 26 ( ప్రభాతవార్త )**

భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా జగ్గంపేటలో జనసేనపార్టీ ఇన్చార్జ్ తుమ్మలపల్లి రమేష్ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం పార్లమెంట్లో ఆమోదం పొందిన ఈ రోజుని మనం భారత రాజ్యాంగ దినోత్సవం గా 2015 సంవత్సరంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రకటించారని అప్పటినుంచి ప్రతీ సంవత్సరం నవంబర్ 26ని రాజ్యాంగ దినోత్సవం గా భారత



ప్రజలు జరుపుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జుత్తుక నాగేశ్వరరావు, పులి ప్రసాద్, సూరంపాలెం బాలు,మాదారపు వీరబాబు, రాజనాల శ్రీను, సూరపురెడ్డి నరేష్, గోకేడ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అంచనా కమిటీ చైర్మన్ వేగుళ్ళ కు అభినందనలు తెలిపిన రేవు శ్రీను



**కోనసీమ బ్యూరో ( మండపేట ) , నవంబర్ 26 ( ప్రభాతవార్త ) :**

మండపేట నియోజక వర్గ అభివృద్ధి ప్రదాత అంచనాల కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు మరిన్ని ఉన్నత పదవులు పొందాలని రామచంద్రపురం నియోజక వర్గ టిడిపి నాయకులు పప్పుల మసేను వెంకన్న(రేవు శ్రీను) పేర్కొన్నారు. పప్పుల మసేను వెంకన్న (రేవు శ్రీను) మంగళవారం మండపేట తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే వేగుళ్ళ ను దుశ్శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా రేవు శ్రీను మాట్లాడుతూ మండపేట నియోజక వర్గం లో వరసగా నాలుగు సార్లు గెలుపొందిన శాసనసభ్యులు జోగేశ్వరరావు కు పార్టీ మంచి గుర్తింపు ఇచ్చిందన్నారు.

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

**రావులపాలెం , నవంబర్ 26 ( ప్రభాతవార్త ) :**

రాజ్యాంగం దినోత్సవాన్ని రావులపాలెం మండల పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రావులపాలెం జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన వేడుకల్లో డా.బిఆర్ అంబేద్కర్ కోనసీమజిల్లా జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ షేక్ సలీం భాషా పాల్గొని విద్యార్థు



లకు రాజ్యాంగ విశిష్టతను తెలియజేసారు. ఈ సందర్భంగా విద్యార్థులచే రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ కె సోమేశ్,జిల్లా పరిషత్ బాలుర పాఠశాల చైర్మన్ సత్యనారాయణ, మండ లం విద్యాశాఖఅధికారులు ఆర్నాగకుమార్,శ్రీనివాస రాజు, ఉపాధ్యాయులు,విద్యార్థులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408.
RNI No.64863/96,“Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# ఆర్థిక చిట్కాలు ఇవ్వాలన్నదే ఉద్దేశం..



**రెండు కోట్ల రూపాయల వార్షికాదాయం! పదేళ్ల అనుభవం. అలాంటి కెరియర్ని ఎవరైనా వదిలేస్తారా? నిషా వదిలేయడమే కాదు, సంబంధం లేని కొత్త రంగంలోకి ప్రవేశించింది. యూట్యూబర్‌గా మారింది .**

ఇన్వెస్ట్మెంట్ బ్యాంకు అది తొమ్మిదో సంవత్సరం. కొత్త సవాళ్లు ఎదురవలేదు. సాధించాలన్న లక్ష్యలూ కనిపించలేదు. అలాంటప్పుడు ఈ ఉద్యోగమెందుకు? అనిపించిందట నిషాకి తనకేం కావాలి అన్న స్పష్టత వచ్చాక ఉద్యోగానికి రాజీనామా చేసి, 'నిషా' పేరుతో 2021లో యూట్యూబ్ ప్రకటన ప్రారంభించింది. ఈమె పుట్టింది యూకేలో. తల్లిదండ్రులది భారత్. ఈమె పుట్టకముందే వాళ్లు యూకేలో స్థిరపడ్డారు. ఫైనాన్స్, అకౌంటింగ్ అండ్ మేనేజ్‌మెంట్‌లో చదువు పూర్తిచేశాక పలు ప్రముఖ సంస్థల్లో ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్గా పనిచేసింది. బడా సంస్థలకు సాయపడటం కాదు సామాన్యులకు ఆర్థిక అంశాల్లో తోడ్పాటు ఇవ్వాలి అనుకున్నాక ఉద్యోగానికి రాజీనామా చేసింది. ఫైనాన్స్, సెల్ఫ్ డెవలప్‌మెంట్, చిన్న వ్యాపారస్థులు గమనించాల్సిన వాటిని గురించి ఎన్నో వీడియోలు చేసింది. కానీ వెయ్యిమంది సబ్స్క్రైబర్లు రావడానికి 11 నెలలు పట్టింది. 'మిమ్మల్ని పేదవాళ్లుగానే ఉంచే అలవాట్లు', తొలి రూ.వెయ్యిని ఎలా ఇన్వెస్ట్ చేయాలి వంటి వీడియోలకు ఆదరణ వచ్చింది. దీంతో రెండు నెలల్లోనే వారి సంఖ్య లక్షకు చేరింది. అలా పెరుగుతూ 11 లక్షలకు చేరింది. గత వార్షిక సంవత్సరం ఆమె సంపాదనెంతో తెలుసా? ఏకంగా రూ.8 కోట్లు సామాన్యులకు సాయపడేలా ఆర్థిక చిట్కాలు ఇవ్వాలన్నదే నా ఉద్దేశం. సరైన సమాచారం ఇస్తే ఎవరైనా అనుసరిస్తారు. నేను చేసింది అదే! నా పరిజ్ఞానం ఇంతమందికి సాయ పడటం ఆనందంగా ఉంది. అంటోంది నిషా. ఆమె ప్రయత్నాన్ని అభినందించకుండా ఉండగలమా?

# మహిళల కష్టాలు తీర్చే వ్యాపారం..



**ఉద్యోగవేటలో యువత మెట్రో నగరాలకు వలస పోతుంటే, కొద్దిమంది మాత్రం స్థానిక సమస్యలను పరిష్కరించేందుకు చొరవ చూపుతున్నారు. తిరుపతికి చెందిన టి ఉషారాణి వాళ్లలో ఒకరు. గ్రామీణ మహిళల ఆర్థిక కష్టాలను వ్యాపారంగా మారి, విజయవంతం అయ్యారామె.**

మంచి ఉద్యోగం, పెద్దమొత్తంలో జీతం.. అయినా ఏదో వెలితి. అది పోవడానికి సమాజానికి ఏదైనా చేయాలనుకున్నా. అలా ఒక స్వచ్ఛంద సంస్థలో జిల్లా ప్రోగ్రామర్‌గా చేరా. అక్కడ పనిచేస్తున్నప్పుడే. గ్రామీణ మహిళల్లో కొందరు మూడుపూటలా తిండికి నోచుకోలేకపోవడాన్ని గమనించారు. భర్త తాగుడుకు బానిసై కుటుంబాన్నీ, పిల్లల్ని పట్టించుకోని నేపథ్యంలో వారి ఆవేదన, కష్టాల్ని కళ్లారా చూశారు. మార్గం ఉంటే వాళ్ల కుటుంబాన్ని పోషించుకునేవారు. కానీ పని దొరికేది కాదు. అలాంటి వారికి ఏదైనా చేయాలనిపించింది. అందుకు వ్యాపారవేత్తగా మారడమే సరైనదిగా భావించా. దాంతో ఉద్యోగం వదిలి మావారు రమేష్ చంద్రతో కలిసి రాజంపేట నుంచి తిరుపతికి వచ్చా.

**పర్యావరణానికి హాని కలగకూడదని..**

ప్లాస్టిక్ పేపర్ ప్లేట్‌లతో పర్యావరణానికీ, తినేవారికీ హాని కలుగుతుంది. పరిష్కారంగా విస్తరాకులతో ప్లేట్లను తయారు చేయాలనుకున్నా. వీటి ధర ప్లాస్టిక్ పేపర్ ప్లేట్ల కంటే కాస్త ఎక్కువ. అమ్ముడు పోతాయో లేదోనన్న సందేహం. నిర్ణయం తీసుకున్నాక కట్టు బడాలనుకున్నా. ముడిసరకు ఎక్కడినుంచి దిగుమతి చేసుకోవాలి, పెట్టుబడి, మార్కెటింగ్.. వాటిని ఏడాదిపాటు పరిశోధించా. జార్ఖండ్, ఒడిశాల్లోని విస్తరాకు పరిశ్రమలకు వెళ్లి అవగాహన పెంచుకున్నా. ఒడిశాలో గ్రామీణ మహిళలు 'సలై' చెట్టు ఆకుల్ని తెచ్చి విస్తరాకులు కుడుతుంటారు. వాటి కొనుగోలుకు వాళ్లతో ఒప్పందం చేసుకున్నా. నా ప్రయత్నం చూసి 'ఇదంతా సాధ్యమేనా' అంటూ నిరుత్సాహపరి చేవారు కొందరు. ఆ సమయంలో మావారు అండగా నిలిచారు. రూ.20లక్షలతో 2020 ప్రారంభంలో వ్యాపారాన్ని ప్రారంభించా. ఆపై నా ప్రయాణం వడ్డించిన విస్తరి కాలేదు. కొద్దికే కరోనా రావడంతో ఏడాదిపాటు నెలల విస్తరాకులు అమ్ముడు పోలేదు. ఆ తర్వాత స్వయంగా వెళ్లి మార్కెటింగ్ చేశా. చాలామంది ముఖం మీదే చెప్పేవారు. అయినా నిరుత్సాహపడకుండా ప్రయత్నించి.. అతి కష్టంమీద కొందరిని ఒప్పించా. ఇలా ప్రతి కష్టాన్నీ ఇష్టంతో ఎదుర్కొన్నా. ఇప్పుడు మా విస్తర్లకు మంచి డిమాండ్ ఏర్పడింది.



**ప్రముఖ ఆలయాలకూ...** ముంబయి, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ వంటి నగరాలకూ విస్తరాకులను పంపిస్తున్నా. షిర్డీ, రామేశ్వరం, శ్రీశైలం, తమిళనాడు లోని తిరువన్నామల్లి ఆలయాలతోపాటు పలు ప్రధాన ఆలయాలకూ ప్లేట్లను, కప్పులను పంపిస్తున్నా. మా విస్తర్ల నాణ్యతను గుర్తించిన విదేశీయులు తమకూ కావాలని కోరడంతో... రెండేళ్లుగా అమెరికా, కెనడా, శ్రీలంకలకు ఎగుమతి చేస్తున్నా. ప్రస్తుతం రూ.50 లక్షల టర్నోవర్ స్థాయికి చేరుకుంది. ప్రత్యక్షంగా 25, పరోక్షంగా వందమంది గ్రామీణ మహిళలకు సాయపడుతున్నా. వ్యాపారంలో అడుగు పెట్టేవారికి ఎన్నో ఒడిదొడుకులు ఎదురవుతాయి. ధైర్యంగా, ఓపికతో అడుగులు వేస్తే విజయం సాధించవచ్చు.

# ఫుడ్ పాయిజనింగ్ కాకుండా ..

**ఇటీవలే హాస్టల్ విద్యార్థులు ఫుడ్ పాయిజనింగ్ అయి 40 మంది అస్వస్థతకు గుయ్యారు. . వారిలో ఒక అమ్మాయి మరణించడం జరిగింది.** ఇక బంజారా హిల్స్‌లో ఓ మహిళ విషతుల్యమైన మోమోస్, మయనైజ్ తిని మరణించింది. ఇక



మొన్నటికి మొన్న అసోంలో జరిగిన ఓ కార్యక్రమంలో ఫుడ్ పాయిజనింగ్‌తో దాదాపు 200 మంది అస్వస్థతకు గురయ్యారు హాస్టళ్లలోనూ ఇలాంటి ఘటనలు తరచుగా జరగడం లేదు.. మనం ఇంట్లో పరిశుభ్రమైన వాతావరణంలో వండిన విషతుల్యమయ్యే ప్రమాదం ఉంటుందన్న నిపుణులు వయస్సు కొన్నింటిని సరిగ్గా నిల్వ చేయకపోయినా సూక్ష్మ క్రిములు వృద్ధి చెందుతాయి. అందుకే పదార్థాన్ని నిల్వ చేసే విషయంలో సరైన జాగ్రత్తలు తీసుకో వాల్సి వస్తోంది. అదెలాగో తెలుసుకుందాం ..

**ఎందుకు విషతుల్యమవుతుంది?** ◆.సాధారణ గృహాలలో ఉన్నప్పుడు వండిన ఆహారదార్థాలను రోజంతా గది ఉష్ణోగ్రత నిల్వ చేసినా ఏమీ కాదనుకుంటాం. కానీ అలాంటి పదార్థాలు మనకు తెలియకుండానే కలుషితమయ్యే ప్రమాదం ఉందంటోంది.

◆.వండిన ఆహార పదార్థాలు లేదా మిగిలి పోయిన పదార్థాలను రెండు గంటల్లోపే ఫ్రిజ్‌లో పెట్టాలి. అది కూడా 5 డిగ్రీల కంటే తక్కువ ఉష్ణోగ్రత వద్ద మాత్రమే నిల్వ చేయాలి.

◆. ఆహారం వండే పాత్రలు, గరిటెలు శుభ్రంగా కడగక పోయినా అందులోని ఆహారం కలుసుకునే ప్రమాదం ఉంది.



◆.పచ్చిమాంసంపై ఉండే ఈ కొలి, ఇతర బ్యాక్టీరియా ఫుడ్ పాయిజింగ్‌కు దారితీసే ప్రమాదం ఉంది.కాబట్టి వాటిని ఇతర కాయగూరలు పండ్లతో కాకుండా విడిగా తీసుకురావడం, నిల్వ చేయడం మంచిది.

**ఈ జాగ్రత్తలు తీసుకోవాల్సిందే!**

రుచికి బాగానే ఉన్నా.. కంటికి కనిపించని వృద్ధి చెందిన ఇలాంటి కలుషితమైన ఆహారం తినడం వల్ల వాంతులు, విరేచనాలు, డీహైడ్రేషన్.. వంటి సమస్యలు తప్పవంటున్నారు నిపుణులు. అందుకే ఫుడ్ పాయిజనింగ్ కాకుండా ఉండేం దుకు కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి అంటున్నారు.

◆ ఆహారం వండే ముందు, తినే ముందు చేతులను శుభ్రంగా కడుక్కోవాలి. బయటి ఆహార పదార్థాలకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిది.

◆ వండిన ఆహార పదార్థాలు లేదా మిగిలిపోయిన పదార్థాలపై మూతలు సరిగ్గా ఉండేలా చూసుకోవాలి.

◆. వండే ముందు, తర్వాత కిచెన్ ప్లాట్‌ఫ్లాం శుభ్రం చేయడం చాలా ముఖ్యం.

◆ .పదార్థాలను పచ్చిగా తినడం కంటే ఉడికించుకొని తినడమే మంచిది. వాటిపై ఉండే అవకాశం నశించిపోతుంది.

◆. మార్కెట్ నుంచి తీసుకొచ్చిన కూరగాయలు, ఆకుకూరల్ని ముందుగా ఉప్పు/పసుపు వేసిన నీటిలో కడగడం ఉత్తమం. అలాగే క్యాలీఫ్లవర్, బ్రకలీ వంటి వాటిని వండే ముందు ఉప్పు నీటిలో కాసేపు ఉడికించడం చాలా మంచిది.

# చర్మానికి కూడా ఉపవాసం ..

సాధారణంగా ఉపవాసం అంటే. కొన్ని గంటల పాటు లేదంటే రోజంతా ఏం తినకుండా పొట్టను పస్తులుంచడం. దీనివల్ల శరీరంలోని మలినాలు బయటికి వెళ్లిపోయి ఆరోగ్యం మెరుగుపడుతుంది. అయితే ఇలదింటిది మన శరీరానికే కాదు.. చర్మానికీ అవ సరమంటు న్నారు సౌందర్య నిపుణులు. చర్మం పునరుత్తేజితమై అందం ఇనుమడి స్తుందని చెబు తున్నారు. మరి, ఇంతకీ చర్మానికి ఉపవాసమేంటి? దీన్నెలా పాటించాలి?



**అసలేంటీ ట్రెండ్?**

చర్మానికి ఉపవాసం (స్కిన్ ఫాస్టింగ్).. వినడానికి కొత్తగా ఉన్నా.. దీనివల్ల బహుళ ప్రయోజనాలు చేకూరతాయని నిపుణులు చెబుతున్నారు. అందులోనూ దీన్ని పాటించడం కూడా సులువంటున్నారు. మనం శరీరాన్ని ఎలాగైతే గంటల కొద్దీ పస్తులుంచుతామో.. చర్మంతో కూడా కొన్ని గంటల పాటు ఉపవాస దీక్ష చేయాలి! అంటే. ఒక నిర్ణీత సమయం పాటు చర్మానికి ఎలాంటి సౌందర్య ఉత్పత్తులను ఉపయోగించకుండా అలా ఊపిరి పీల్చుకోనివ్వడమే స్కిన్ ఫాస్టింగ్ ముఖ్యోద్దేశం. ఒక రకంగా ఇదీ స్కిన్ డీటాక్స్ లాంటిదే! ఈ బ్యూటీ ట్రెండ్ పుట్టింది జపాన్‌లోనే అయినా.. ప్రపంచమంతా నెమ్మదిగా విస్తరిస్తోంది. చర్మంలోని నూనెల్ని బ్యాలన్స్ చేసి చర్మాన్ని యవ్వనంగా, ప్రకాశవంతంగా మార్చుకోవడానికే జపనీయులు ఈ పద్ధతిని పాటిస్తున్నారని అక్కడి నిపుణులు చెబుతున్నారు.

**ఈ రెండూ ముఖ్యం!** స్కిన్ ఫాస్టింగ్‌లో భాగంగా రోజుల తరబడి చర్మానికి ఎలాంటి సౌందర్య ఉత్పత్తులు ఉపయోగించకుండా ఉండొచ్చు.. లేదంటే రోజూ రాత్రి పడుకునే ముందు నైట్ క్రీమ్/మాయిశ్చరైజర్.. వంటి ఎలాంటి బ్యూటీ ప్రొడక్ట్స్‌న ఉపయోగించకుండా చర్మాన్ని అలా వదిలేయవచ్చు. ఈ విధంగా పడుకునే ముందు ముఖాన్ని చల్లటి నీళ్లతో శుభ్రం చేసుకోవడం, మరునాడు ఉదయం నిద్ర లేచాక గోరువెచ్చటి నీళ్లతో మరోసారి ముఖాన్ని శుభ్రపరచుకోవడం ముఖ్యం. చర్మంలోని విషతుల్యాలు బయటికి వెళ్లిపోయి చర్మం శుభ్రపడుతుంది. అలాగే వివిధ రకాల సౌందర్య ఉత్పత్తుల్లోని రసాయనాల కారణంగా తొలగిపోయే సహజసిద్ధమైన నూనెలు కూడా నిలిచి ఉంటాయి.. చర్మం తేమగా, నవయవ్వనంగామారుతుంది.



**చర్మతత్వాన్ని పసిగట్టేయచ్చు....** రాత్రంతా చర్మానికి ఏమీ రాయకుండా ఉండి ఉదయాన్నే గోరువెచ్చటి నీళ్లతో ముఖాన్ని శుభ్రం చేసుకున్నాక.. పొడిగా తుడుచుకోవాలి. ఆపై ముఖంపై ఓ శుభ్రమైన టిష్యూ పేపర్ని ఉంచాలి. అది చర్మానికి అతుక్కోకుండా సులభంగా కింద పడిపోతే పొడిచర్మ తత్వమని, కొద్దిగా అతుక్కుంటే సాధారణ చర్మమని, అదే మరింత ముఖానికి అతుక్కు పోతే ఆయిలీ స్కిన్‌గా మారాలని నిపుణులు చెబుతున్నారు.


◆ ఈ క్రమంలో పొడి చర్మతత్వం ఉన్న వారు మాయిశ్చరైజర్ కొనసాగించడం. అదే ఆయిలీ స్కిన్ ఉన్న వారు నూనె సంబంధిత ఆహార/సౌందర్య ఉత్పత్తులకు దూరంగా ఉండడం మంచిది.

**ప్రయోజనాలివీ !...** వివిధ రకాల సౌందర్య ఉత్పత్తులు, సాధనాల వల్ల చర్మం పొడిబారడం, మొటిమలు రావడం. సమస్యలు తలెత్తుతుంటాయి. అయితే స్కిన్ ఫాస్టింగ్‌లో భాగంగా వీటి పక్కన కాబట్టి చర్మానికి తాను రిపేర్ చేసుకునే సమయం తగ్గుతుంది. ఫలితంగా తిరిగి పునరుత్తేజితమవుతుంది. కాని కొన్ని గంటల పాటు/రోజుల తరబడి ఏమీ రాయకుండా ఉండడం వల్ల మీ ద్విమేంటో పసిగట్టి.. దానికి నప్పే బ్యూటీ ప్రొడక్ట్స్ పర్సనల్ సులువవుతుంది. అయితే ఈ పద్ధతి శాస్త్రీయంగా నిరూపితం కాకపోయినప్పటికీ.. చర్మానికి ఎలాంటివి వాడకుండా, సహజసిద్ధంగా ఊపిరి పీల్చుకునే అవకాశం ఇస్తున్నాం కాబట్టి.. దీనివల్ల భావాల కంటే ఎక్కువ ప్రయోజనం ఉంటుందని అంటున్నారు.

**ఇవి గుర్తుపెట్టుకోండి ....** •.చర్మాన్ని ఉపవాసం ఉంచే నీళ్లు ఎక్కువగా తాగడం మర్చిపోవద్దు. చర్మంలో తేమ నిలిచి మరిన్ని మంచి ఫలితాలు సొంతం చేసుకోవచ్చు. •.ఈ ఉపవాసం చేసే గదిలో వేడి ఎక్కువగా, మరీ చల్లగా ఉండకుండా చూసుకోవాలి. •వివిధ రకాల చర్మ చికిత్సలు తీసుకునే వారు ఈ ఉపవాసం చేయకపోవడమే మేలంటున్నారు. నిపుణులు. • అయితే రాత్రి పూట చర్మాన్ని ఉపవాసం ఉంచడం వల్ల సత్ఫలితాలు ఉన్నాయి.. పగటి పూట ఈ పద్ధతి వల్ల సూర్య కిరణాల వల్ల చర్మంపై ట్యాన్, కమిలిపోవడం, ఎర్రటి దద్దుర్లు.. సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని కొందరు నిపుణులు. అందుకే ఈ ఉపవాసం మీ చర్మతత్వానికి నప్పుతుందా? లేదా? ఎన్ని రోజుల పాటు, ఏ సమయంలో కొనసాగించాలి? వంటి విషయాల గురించి నిపుణులను అడిగి తెలుసుకోవచ్చు. తద్వారా చర్మ ఆరోగ్యం దెబ్బ తినకుండా జాగ్రత్తపడచ్చు.

# డైట్‌తోనే మార్పు ..

మంచి ఆహారం తీసుకున్న రోజు మనసూ ప్రశాంతంగా అనిపిస్తుంది. ఇష్టమైన పదార్థం ఆరగించినప్పుడు తృప్తిగా ఉంటుంది. ఇలా ఏదో ఒక రోజని కాకుండా, కస్టమైజ్డ్ డైట్ ఫాలో అయితే జీవనశైలితోపాటు మానసిక ప్రవర్తనలోనూ మార్పులు ఉంటాయని న్యూయార్క్ స్టేట్ యూనివర్సిటీ సర్వేలో తేలింది.



సాధారణంగా ఒక్కొక్కరికి ఒక్కో విధమైన ఆహారపు అలవాట్లు ఉంటాయి. దానికి తగ్గట్టే వారి డైట్ ఉంటుంది. సర్వేలో మితాహారం, వ్యాయామం చేసే వివిధ వయసుల వారి జీవనశైలిని పరిశీలించారు పరిశోధకులు. ముఖ్యంగా యువత మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవడానికి ఆహార నియమాలు పాటించడం, కెఫిన్ తక్కువగా తీసుకోవడంతోపాటు ఫాస్ట్‌ఫుడ్‌కు దూరంగా ఉంటున్నారని తేలింది. మహిళల విషయానికి వస్తే మానసిక ఆరోగ్యం కోసం తమ డైట్‌లో పండ్లకు ఎక్కువగా చోటిస్తున్నారని వెల్లడైంది. ఆరోగ్యంపై శ్రద్ధ వహించే యువకులు పాలు, మాంసానికి డైట్‌లో చోటిస్తున్నారట. తీసుకున్న ఆహారానికి తగ్గట్టుగా కసరత్తులు చేస్తున్నారట. అయితే, నాణ్యతలేని ఆహారం తీసుకొని పోషక లోపాలను అనుభవించే వాళ్లు అధికస్థాయిలో మానసిక క్షోభకు గురవుతున్నారని పరిశోధకులు చెబుతున్నారు. కెఫిన్ అధిక వినియోగంతో చాలామంది మానసిక ఆందోళనకు గురవుతున్నారని సర్వేలో తేలింది. ఎక్కువ మోతాదులో కెఫిన్ తీసుకోవడం వల్ల అది శరీరంలో చాలా సమయం వరకు ఉండి, నాడీ వ్యవస్థను ఉత్తేజపరుస్తుందట. ఇది ఒత్తిడికి దారితీస్తుందని, చివరికి ఆందోళన

# ఒత్తిడిని దూరం చేద్దాం..

ప్రస్తుతం.. మహిళల్లో ఒత్తిడి ఎక్కు వేసంటోంది అధ్యయనాలు, దాని "రిన పద్దామా? తగ్గించుకోవడానికి చాలా ప్రయత్నాలే చేస్తాం. కానీ, చేయకూడని కొన్ని ములు ఉన్నాయి. సమస్య పెద్దదైనా, చిన్నదైనా మొదటి ప్రభావం చూపించేది నిద్రమీదే అదెలా అంటే మీ సందేహం. అతిగా ఆలోచించడం వల్ల శరీరంలో మెలటోనిన్ ఉత్పత్తి తగ్గుతుందట. దీనితో కునుకు రావడమూ కష్టమే. అందుకే, కష్టం రాగానే కన్నీళ్లు పెట్టుకోవడం, నిద్రకు దూరమయ్యేలా ఆలోచిస్తూ ఉండొద్దు. ఇది మీ ఏకాగ్రతను దెబ్బతీయడంతో పాటు ఉత్పాదకతను తగ్గిస్తుంది. ఆ వెనుకబాటు మరిన్ని ఇక్కట్లకు కారణం కావొచ్చు. బయటపడటానికి ఖధ్యానం, యోగా ప్రయత్నించండి. లేదా హెర్బల్ మసాజ్ థెరపీ చేయించుకోండి. మనసూ శరీరం రెండూ తేలికపడతాయి.



**ఒత్తిడిగా ఉంటుందా?**

అయితే, కొన్నాళ్లు చక్కెర, టీకాఫీలు, శీతల పానీయాలు తీసుకోవడం తగ్గించండి. లేదంటే వీటికే అలవాటుపడి అధికబరువు బారిన పడుతుంటారు. అంతేకాదు, ఆందోళన తగ్గించడానికి గుమ్మడి గింజలు, అవకాడో, చిక్కుళ్లు, అరటిపండు నాలుగేళ్లు తినండి. వీటిలోని పొటాషియం, మెగ్నీషియం ఒత్తిడిని అదుపులో ఉంచడానికి సహకరిస్తాయి. మనసులోని బాధను ఇతరులతో పంచుకుంటే మంచిదే. కానీ, వారు ప్రతికూలతను పెంచే వ్యక్తులయితే దూరంగా ఉండటమే. వారు మీ స్నేహితులే అయినా ఎప్పుడూ నిరాశ, నిస్పృహలనే నూరి పోస్తున్నా వెంటనే అడ్డుకట్ట వేయండి. బదులుగా ఓ మంచి హాస్య చిత్రం చూడటం, నచ్చిన పుస్తకం చదవడం, విశ్రాంతి తీసుకోవడం కోసం చేయండి. ఆ పనుల వల్లే ఒత్తిడి ఎదురవుతుందంటే.. ముందు వాటిని సరిగా విభజించుకుని చూడండి. ఒకేసారి ఎక్కువ పనులు చేయాలనుకోవడం వల్ల ఈ పరిస్థితి ఎదురవ్వొచ్చు. ప్రాధాన్యత పూర్తి చేయండి. అప్పటికీ సమస్య తీరలేదంటే కొన్ని పనులను తగ్గించుకోవడమో, వాయిదా వేయడమో చేయండి. కచ్చితంగా తేలికరు.

# మీరా హృదయం

ఆధ్యాత్మికం

శ్రీకృష్ణుడే సఖుడు, సర్వస్వం అని భావించి, ఆయన కోసమే తపించి తరించిన మహాభక్తురాలు మీరాబాయి. ఆ కృష్ణ ప్రేమిక ప్రత్యక్షంగా, పరోక్షంగా మన సనాతన ధర్మంలోని నవవిధ భక్తి మార్గాలను అనుసరించింది. నల్లనయ్యకు అంతరంగిక భక్తురాలై, అశేష ఆస్తిక జనావళికి ఆదర్శమూర్తిగా నిలిచారు. మీరా మొదట సాధువుల ద్వారా ఆ నవనీత చోరుడి లీలల్ని శ్రవణం చేసింది. ఆయన మహాత్మ్యాన్ని అనుభూతి చెందాక తనూ ఆశువుగా గీతాలు రచించి కీర్తించింది. ప్రాపంచిక బంధాల్లో తామరాకుపై నీటిబొట్టులా ఉంటూ ఆ పరమపురుషుడి స్మరణలో కాలం గడిపింది. శ్యామసుందరుణ్ణి సాక్షాత్కరించుకున్నాక.. ఆయన పాదసేవనం, అర్చనల్లోనే తన్మయురాలవుతూ గీతాలాపనతో నిత్యం వందనాలు అర్పించింది. జీవితమంతా దామోదరుడికి దాస్యం చేసింది. ఆధ్యాత్మిక ఉన్నతిని సాధించిన స్థితిలో ఆయనతో సఖ్యతను పెంచుకుంది. తుట్టతుదకు ఆత్మ నివేదన చేసుకొని ఆయన ఐక్యతలోనే పోయింది. అలా శ్రవణం, కీర్తనం, స్మరణం, పాదసేవనం, అర్చన, వందనం, దాస్యం, సఖ్యం, ఆత్మనివేదనం.. అనే తొమ్మిది భక్తి తోవల్లో పుండరీకాక్షుణ్ణి ప్రసన్నం చేసుకుంది. తన హృదయాన్ని తాండవకృష్ణుడి నివాసంగా మార్చుకుంది. మురళీమోహనుడి భక్తి సామ్రాజ్యంలో మహారాణిగా వెలిగింది. అందుకే ఎందరో ఆధ్యాత్మిక సాధకులు మీరాబాయిని అపర రాధాదేవిగా ఆరాధిస్తారు.

తల్లి మాటలతో తన్మయురాలైంది. నాలుగేళ్ల వయసులో తల్లితో కలసి ఓ పెళ్లికి వెళ్లిన మీరా వధూవరులను చూసి తన వరుడెవరని అనడిగింది. తల్లి నవ్వుతూ కృష్ణుడి విగ్రహం చూపింది. అది మీరా పసి మనసులో ముద్రించుకుంది. శ్రీకృష్ణుడే తన భర్తని నమ్మింది. అలాంటి మరో సంఘటనే మీరాను ఆ మురారికి చేరువ చేసింది. ఒకరోజు ఓ సాధువు వద్దనున్న కృష్ణుని కంచు విగ్రహం చూసి ఆకర్షితురాలై అది కావాలి. రోజూ నియమంగా పూజిస్తానంటేనే ఇస్తానన్నాడు. సరేనని ప్రతిమను తీసుకొని పరవశించిపోయింది. నాటి నుంచి మాధవుని ఆ మూర్తే లోకమైంది.

హరీమైతో ప్రేమ్ దినానీ.. అని పాడుకునేది మీరా. లోకంలో ప్రతి ప్రేమకూ ఓ పరిమితి ఉంది కానీ ఆ పరమాత్మ ప్రేమకు మేర లేదనేది మీరా. భగవంతుణ్ణి అంతరంగంలో ఆసీనుణ్ణి కున్న ఆమె, మహారాణి కోసం కూడా తృణప్రాయంగా తోసిపుచ్చింది. ఎవరిని ప్రేమిస్తే.. రెవరినీ ప్రేమించాల్సిన అవసరం ఉందా, ఎవరి ప్రేమను పొందితే ఇంకెవరి ప్రేమనూ పొందాల్సిన అవసరం లేదని ఆయనే పరమాత్మ అని నిరూపించింది. ప్రాపంచిక ప్రేమ కన్నా పారలౌకిక ప్రేమలోని శ్వతత్వాన్ని లోకానికి చాటింది. ఓ గీతంలో బినా ప్రేమ్ సహీ, మిలే నందలాలా అంటూ ప్రేమతోనే ఆ గిరిధరుడు మన సొంతమవుతాడని ప్రకటించారు. మేరే నయనమే బసో వెందలా.. నా కళ్లలోనే ఉండి పొమంటూ ప్రార్థించింది.

# క్యారెట్ అల్లం పచ్చడి



**కావలసిన పదార్థాలు:** నిలువుగా తరిగిన క్యారెట్, అల్లం ముక్కలు: ఒక కప్పు చొప్పున, కారం: అర కప్పు, పప్పుల నూనె: ఒక కప్పు, ఆవాలు, మెంతులు, జీలకర్ర, సోంపు: ఒక టేబుల్ స్పూన్ చొప్పున, ఉప్పు: తగినంత, పసుపు: ఒక టీస్పూన్.

**తయారీ:** ముందుగా మెంతులు, జీలకర్ర, ఆవాలు, సోంపు వేయించి పొడిచేసి పెట్టుకోవాలి. ఒక గిన్నెలో క్యారెట్, అల్లం ముక్కలు, ఉప్పు, కారం, పసుపు, నూనెతోపాటు ముందుగా సిద్ధంచేసి పెట్టుకున్న పొడి వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని నాలుగు గంటలపాటు నాన బెడితే నోరూరించే క్యారెట్ అల్లం పచ్చడి సిద్ధం. గాలి చొరబడని సీసాలో నెలరోజులు నిల్వ ఉంటుంది.


## చెలి చిట్కా

చలిగాలి ప్రభావంవల్ల జుత్తుకూడా పొడిగా నిస్సారంగా వుంది. వెంట్రుకలు కొసలు చిట్లుతాయి. అలావున్నప్పుడు వెంట్రుకు తీసి కొబ్బరినూనె పట్టించండి.

తెర

# 'కన్నప్ప' రిలీజ్ డేట్ వచ్చేసింది..

విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా భారీ ఎత్తున కన్నప్ప మూవీ రాబోతోంది. అవా ఎంటర్టైన్మెంట్స్, 24ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్లపై ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. భారీ బడ్జెట్ కేటాయించి డా.మోహన్ బాబు నిర్మిస్తున్న ఈ మూవీకి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి వచ్చిన పోస్టర్లు, గ్లింప్స్, టీజర్ ఇలా అన్నీ కూడా ఆడియెన్స్‌లో అంచనాలు పెంచేశాయి. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. కన్నప్ప టీం ద్వాదశ జ్యోతిర్లింగాలను దర్శించుకుంటున్న సంగతి తెలిసిందే. కన్నప్ప రిలీజ్ అయ్యే లోపు ఈ పన్నెండు జ్యోతిర్లింగాలను దర్శించుకుంటామని విష్ణు మంచు చెప్పారు. ఈ క్రమంలో ఉజ్జయిని మహాకాళేశ్వర్ దేవాలయంలో కన్నప్ప రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. కన్నప్ప మూవీని 25 ఏప్రిల్, 2025న భారీ ఎత్తున అన్ని భాషల్లో రిలీజ్ చేయబోతోన్నట్టుగా ప్రకటించారు. ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వంలో రానున్న ఈ చిత్రానికి హాలీవుడ్ టెక్నీషియన్లు పని చేశారు. అంతర్జాతీయ స్థాయిలో ఈ చిత్రాన్ని రూపొందించారు. న్యూజిలాండ్ అందాలను తెరపై ఆవిష్కరించి, కన్నప్పతో గ్రాండ్ విజువల్ ట్రీట్ ఇచ్చేందుకు ప్లాన్ చేశారు. ఇక కన్నప్ప నుంచి వచ్చే అప్డేట్‌లు ప్రేక్షకుల్లో మరింతగా అంచనాలను పెంచుతున్నాయని చిత్ర యూనిట్ తెలిపింది. కన్నప్పచిత్రంలో ప్రభాస్, అక్షయ్‌కుమార్, మోహన్ లాల్, శరత్ కుమార్, మధుబాల, దేవరాజ్, ముఖేష్ రిషి, మంచు అవ్రామ్, అర్పిత్ రంకా, బ్రహ్మానందం వంటి మహామహులు నటించిన సంగతి తెలిసిందే.



# 'ఝాన్సీ ఐపిఎస్' ప్రీ రిలీజ్ ఈవెంట్

ఆర్ కె ఫిలిమ్స్ పతాకంపై ప్రతాని రామకృష్ణ గౌడ్ నిర్మాతగా, బ్యూటీ క్వీన్ లక్ష్మీ రాయ్ ప్రధానపాత్రలో గురుప్రసాద్ దర్శకత్వంలో తమిళంలో విడుదలై ఘన విజయాన్ని సాధించిన ఝాన్సీ ఐపీఎస్ చిత్రం ఈనెల 29న తెలుగులో గ్రాండ్‌గా విడుదలకు సిద్దమైంది. తాజాగా ఝాన్సీ ఐపీఎస్ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మాత ఎ గురురాజ్ మాట్లాడుతూ, ఝాన్సీ ఐపీఎస్ సినిమా కంటెంట్ చాలా పవర్‌ఫుల్‌గా ఉంది. ఈ చిత్రంలో లక్ష్మి రాయ్ యాక్షన్ ప్రేక్షకుల్ని బాగా ఆకట్టుకుంటుంది అన్నారు. చిత్ర నిర్మాత డా. ప్రతాని రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ, కర్తవ్యం వంటి లేడీ ఓరియెంటెడ్ పోలీస్ స్టోరీతో ఘన విజయాన్ని అందుకున్న నిర్మాత ఏఎం రత్నం మా 'ఝాన్సీ ఐపీఎస్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు అతిథిగా రావడం సంతోషంగా ఉంది అన్నారు. టీ మా ప్రెసిడెంట్ రశ్మి ఠాకూర్ మాట్లాడుతూ, ఝాన్సీ ఐపీఎస్ సినిమా తమిళం, మలయాళంలో ఇప్పటికే పెద్ద విజయం సాధించింది. ఇప్పుడు తెలుగులోకి రామకృష్ణ గౌడ్ తీసుకొస్తున్నారు అన్నారు. నటి అక్సా ఖాన్ మాట్లాడుతూ, ఝాన్సీ ఐపీఎస్ సినిమా ట్రైలర్‌కు నేను బాగా కనెక్ట్‌అయ్యాను. ఈ నెల 29న ఈ చిత్రాన్ని థియేటర్స్‌లో మీ ఫ్రెండ్స్, ఫ్యామిలీతో కలిసి చూడండి అన్నారు. నిర్మాత ఏఎం రత్నం మాట్లాడుతూ, సినిమాలు ఎందరికో స్ఫూర్తినిస్తాయి. నా కర్తవ్యం మూవీ చూసి చాలామంది అమ్మాయిలు పోలీస్ డిపార్ట్‌మెంట్‌లోకి వచ్చేందుకు ఆసక్తి చూపించారు అన్నారు. నటుడు సుమన్ మాట్లాడుతూ, రత్నం ఎన్నో గొప్ప సినిమాలు నిర్మించారు. అప్పట్లో మేము చేసిన మూవీస్ చూసి యూత్ ఇన్స్‌పైర్ అయ్యేవాళ్లు. ఇప్పుడు మహిళలు మరింతగా పోలీస్ డిపార్ట్‌మెంట్‌లోకి రావాల్సిన అవసరం ఉంది. ఝాన్సీ ఐపీఎస్ సినిమా ఆ స్ఫూర్తిని ప్రేక్షకుల్లో కలిగిస్తుందని ఆశిస్తున్నాను. రామకృష్ణగౌడ్‌కి ఈ సినిమా మంచి పేరు, డబ్బు తీసుకొస్తుందన్నారు.





అమైరా దస్తూర్ నయా లుక్

# 29న 'మిస్ యు'

హీరో సిద్దార్థ్ నటించిన లేటెస్ట్ మూవీ మిస్ యు. ఎన్ రాజశేఖర్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం నవంబర్ 29న గ్రాండ్ రిలీజ్‌కి సిద్ధం అవుతోంది. ఈ మేరకు రిలీజ్ డేట్ అనౌన్స్ చేశారు. 7 మైల్స్ పర్ సెకండ్ సంస్థ నిర్మాణంలో ఈ చిత్రం తెరకెక్కింది. ఆషిక రంగనాథ్ హీరోయిన్‌గా నటించారు. ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ గ్రాండ్‌గా జరిగింది. సిద్ధార్థ్‌తో పాటు హీరోయిన్ ఆశిక రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హీరో సిద్ధార్థ్ మాట్లాడుతూ, నా తెలుగు ప్రేక్షకులకు నమస్కారం. మిస్ యు సినిమా నాకు చాలా ప్రత్యేకం, డైరెక్టర్ రాజశేఖర్ వచ్చి ఈ కథ చెప్పినప్పుడు చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంది. చాలా రోజుల తరువాత ఒక క్యూట్ లవ్ స్టోరీతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాను. గిబ్రాన్ ఈ సినిమా కోసం ఎనిమిది సూపర్బ్ ట్యూన్స్ ఇచ్చారు. మ్యూజికల్ లవ్ స్టోరీగా మిస్ యు సినిమా నవంబర్ 29న థియేటర్స్‌లో రాబోతోంది. ఈ సినిమా మీద నాకు నమ్మకం ఉంది. ఆడియన్స్ తప్పకుండా ఈ సినిమాను బాగా రిసీవ్ చేసుకుంటారని అనిపిస్తుంది. ఈ చిత్ర నిర్మాత శామ్యూల్ మాథ్యూస్ డైరెక్టర్ రాజశేఖర్ అడిగింది ఇచ్చారు. సినిమాను మంచి ప్రొడక్షన్స్ వాల్యూస్‌తో నిర్మించారు. మంచి ప్యాషన్ ఉన్న నిర్మాత, ఈ జనరేషన్‌లో ఉన్న యంగ్ స్టర్స్‌కు ఈ మూవీ బాగా కనెక్ట్ అవుతారు. అన్ని ఎలిమెంట్స్‌తో మిస్ యు సినిమా రాబోతోంది. ఈ సినిమా తరువాత నాకు



మరిన్ని మంచి లవ్ స్టోరీస్ రాబోతున్నాయి. మిస్ యు సినిమాను తెలుగులో నవంబర్29న రిలీజ్ చేస్తున్న ఏషియన్ సురేష్ సంస్థకు ప్రత్యేక కృతజ్ఞతలు. త్వరలో మరిన్ని మంచి సినిమాలతో మీ ముందుకు రాబోతున్నాను అన్నారు. లవ్ ఎంటర్టైనర్‌గా తెరకెక్కిన ఈ చిత్రంలో సిద్దార్థ్ మునుపటి లా తనలోని రొమాంటిక్ వైబ్స్ చూపించబోతున్నాడు. అదే విధంగా ఈ చిత్ర కథ ఫీల్ గుడ్ కంటెంట్‌తో ఉండబోతోంది.

# 29న 'ఉక్కు సత్యాగ్రహం' విడుదల

విశాఖ ఉక్కు తెలుగు వారి హక్కు నినాదంతో దర్శక, నిర్మాత, హీరో, జనం స్టార్ సత్యారెడ్డి నిర్మాణంలో ప్రజా యుద్ధనౌక, విప్లవ కవి గద్దర్ నటించిన ఆఖరి చిత్రం, ఉక్కు సత్యాగ్రహం. ఈ సినిమాకి సంబందించిన విడుదల తేదీని మంగళవారం ప్రకటించారు. ఈ సినిమాని ఈ నెల 29న బ్రహ్మాండంగా విడుదల చేస్తున్నారు. గద్దరన్న మూడు పాటలు పాడి రెండు పాటల్లో మరియు కొన్ని సందేశాత్మక సీన్స్‌లో నటించారు. గోరేటి వెంకన్న, సుద్దాల అశోక్ తేజ అద్భుతమైన సాహిత్యం అందించారు. ఈసందర్భంగా పెట్టిన ప్రెస్ మీట్‌లో దర్శకులు సత్యారెడ్డి మాట్లాడుతూ, విప్లవ కవి గద్దర్ అన్న నటించిన ఆఖరి చిత్రం ఉక్కు సత్యాగ్రహం



ఈ నెల 29న విడుదల కానుంది. తన పదవికి తృణప్రాయంగా రాజీనామా చేసిన లక్ష్మి నారాయణతో పాటు ఎంతో మంది ఉద్యమకారులని దృష్టిలో ఉంచుకొని ఈ సినిమా కథా నాయకుడి పాత్ర గద్దర్ తీర్చిదిద్దారు. ఈ సినిమా నిజ జీవితానికి దగ్గరగా ఉన్న ఉద్యమ చిత్రం అని అన్నారు. ఎక్స్ సీబీఐ డైరెక్టర్ వీవీ లక్ష్మినారాయణ మాట్లాడుతూ, ఉక్కు సత్యాగ్రహం చిత్రం ద్వారా, విశాఖ స్టీల్ ప్లాంట్‌ని ఏ విధంగా ప్రయివేటీకరణ చేస్తున్నారు, అక్కడి ప్రజలు ఎలా అడ్డుకుంటున్నారు అనేదిచూపించారు. కొన్ని సన్నివేశాలు చూసాను, ఈ సినిమా ఇన్స్పిరింగ్‌గా ఉంది. ఈ సినిమా చూస్తుంటే, ఈ ప్రక్రియలో మనం కూడా భాగస్వామ్యం అవ్వాలని అనిపిస్తుంది. గద్దర్ కూడా ఈ సినిమాలో నటించడం మంచి విషయం. ఆయన నన్ను లచ్చన్న ఎట్లున్నావ్ అని పలకరించేవారు. ఆయన స్వయంగా నటించిన సినిమా ఇది. ఆయన స్ఫూర్తిని ఈ సినిమాలో నింపారు. ఈ సినిమా బ్రహ్మాండమైన విజయం చవిచూస్తుందని, అందరూ సినిమాని ఆదరిస్తారని, విశాఖ స్టీల్ ప్లాంట్‌ని ప్రయివేటీకరణకాకుండా ఉంటుందని కోరుకుంటూ, ఈ సినిమాలో నటించిన అందరికీ విజయం దక్కాలని ఆశిస్తున్నాను. ఈ సినిమా దర్శకులు సత్యారెడ్డికి కూడా నా అభినందనలు అని తెలిపారు. గద్దర్ కూతురు వెన్నెల మాట్లాడుతూ, ఉక్కు సత్యాగ్రహం సినిమా విడుదల తేదీని అనౌన్స్ చేసేందుకు మీ ముందుకు వచ్చాను. గద్దర్ అన్న హైదరాబాద్ నుంచి విశాఖకు బయల్దేరి మళ్ళీ ఇంటికొచ్చే వాళ్ళు. ఈ సినిమా కోసం ఆయన చాలా సమయం కెటించారు. స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ చేయకూడదు అనేది ఆయన ఉద్దేశ్యం. ఎవరైతే తమ రక్తం చిందించి స్టీల్ ప్లాంట్‌ని డెవలప్ చేసారో, వాళ్ళని కోసం ఈ సినిమా చేసారు గద్దర్ గారు. ఆయన ఈ సినిమాలో నటించినట్టు లేదు, జీవించినట్టు ఉంది. ఈ సినిమా పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నాను అని అన్నారు. నటీనటులు: గద్దర్, సత్యారెడ్డి, పల్సర్‌బైక్ ఝాన్సీ, ఎమ్మెల్యే ధర్మశ్రీ, ఎం వి వి సత్యనారాయణ, ప్రసన్నకుమార్, వెన్నెల. సాంకేతిక నిపుణులు: సంగీతం: శ్రీకోటి.

# 'మెగా స్టార్ ఫ్యాన్' మూవీ ట్రైలర్

అల్లు ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై అల్లు శ్రీరాములు నాయుడు నిర్మాణంలో కిరణ్ వారియర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం మెగా స్టార్ ఫ్యాన్ ఈ సినిమాలో పింగ్ పాంగ్ సూర్య, డార్లింగ్ ఫేమ్ నర్సింహా కీలక పాత్రలలో నటించగా ఈ సినిమా ట్రైలర్‌ను డైరెక్టర్ ఏ.కోదండ రామిరెడ్డి చేతులు మీదుగా విడుదల చెయ్యడం జరిగింది. కోదండ రామి రెడ్డి మాట్లాడుతూ, సినిమా ట్రైలర్ చాలా బాగుంది మెగా అభిమానులు ఈ సినిమాని ఆదరించాలని మన స్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఈ సినిమాలో నటించిన నటీనటులకు మరియు దర్శక నిర్మాతలకు ఆయన అభినందనలు తెలిపారు. చిత్ర వర్గాల ప్రేక్షకులని ఆకర్షిస్తుందని బలంగా నమ్ముతున్నాను అని అన్నారు. ఈ చిత్ర నిర్మాత అల్లు శ్రీరాములు నాయుడు మాట్లాడుతూ, మా ట్రైలర్ దర్శకుడు కోదండరామి రెడ్డి చేతుల మీదుగా విడుదల అవ్వడం చాలా ఆనందంగా ఉంది. చిరంజీవి మరియు కోదండ రామి రెడ్డి కాంబినేషన్‌లో వచ్చిన ఎన్నో సినిమాలు ఎంత విజయం సాధించాయి మన అందరికి తెలుసు. మా సినిమా కూడా ఈ నవంబర్ 29న విడుదల అవుతుంది. ప్రేక్షకులందరూ చూసి ఆదరించాలని అన్నారు. నటుడు పింగ్ పాంగ్ సూర్య మాట్లాడుతూ, ఈ సినిమాలో నా పాత్ర చాలా కొత్తగా ఉంటుంది. సినిమా



దర్శకుడు కిరణ్ వారియర్ మాట్లాడుతూ, ఈ ట్రైలర్‌ని మెగా డైరెక్టర్ కోదండ రామి రెడ్డి చేతుల మీదుగా విడుదల అవ్వడం చాల గర్వాంగా ఉందని ఈ సినీమా కోసం చాలా కష్టపడ్డామని ఒక మెగా అభిమానిగా ఈ సినిమా తీయడం చాల గర్వపడుతున్నాను అనిఅన్నారు. ఈ చిత్రం అన్ని చాలా బాగా వచ్చింది. అందరికి నచ్చుతుంది అని బలంగా నమ్ముతున్నాను, ఈ ట్రైలర్ కోదండ రామి రెడ్డి చేతుల మీదుగా విడుదల కావడం చాల ఆనందంగా ఉంది ఈనెల 29 ప్రేక్షకులందరూ థియేటర్‌లో చూసి మమ్మల్ని ఆశీర్వాదించాలని కోరుతున్నారు అని పింగ్ పాంగ్ సూర్య అన్నారు.

# 'ఫియర్' టీజర్‌కు భారీ రెస్పాన్స్

హీరోయిన్ వేదిక లీడ్ రోల్‌లో నటిస్తున్న సినిమా ఫియర్. ఈ సినిమాను దత్తాత్రేయ మీడియా బ్యానర్‌పై ప్రొడ్యూసర్స్ డా.వంకి పెంచలయ్య, ఏఆర్ అభి నిర్మిస్తున్నారు. సుజాత రెడ్డి కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. సస్పెన్స్ థ్రిల్లర్ కథతో దర్శకురాలు డా.హరిత గోగినేని ఫియర్ మూవీని రూపొందిస్తున్నారు. అరవింద్ కృష్ణ ఓ స్పెషల్ రోల్ లో కనిపించనున్నారు. ఫియర్ సినిమా విడుదలకు ముందే వివిధ అంతర్జాతీయ ప్రతిష్టాత్మక ఫిలిం ఫెస్టివల్స్‌లో 70కి పైగాఅవార్డ్స్‌లను గెల్చుకుని కొత్త రికార్డ్ క్రియేట్ చేసింది. ఫియర్ సినిమా రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేశారు మేకర్స్. డిసెంబర్ 14న ఈ చిత్రాన్ని గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకొస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే హిందీ, తెలుగు, తమిళ, కన్నడ, మలయాళంలో రిలీజ్ చేసిన ఫియర్ టీజర్‌కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. ఒక డిఫరెంట్ సస్పెన్స్ థ్రిల్లర్‌గా ఈ సినిమా ఉంటుందనే అంచనాలు ప్రేక్షకుల్లో ఏర్పడుతున్నాయి. పలు అంతర్జాతీ ఫిలిం ఫెస్టివల్స్‌లో రికార్డ్ స్థాయిలో 70కి పైగా అవార్డులు గెల్చుకోవడం కూడా ఫియర్ మూవీపై హైప్ క్రియేట్ చేస్తోంది. నటీనటులు వేదిక, అరవింద్ కృష్ణ, జెపి (జయప్రకాష్), పవిత్ర లోకేష్, అనీష్ కురువిల్ల, సాయాజి షిండే, సత్య కృష్ణ, సాహితి దాసరి, షాని తదితరులు, టెక్నికల్ టీమ్: మ్యూజిక్: అనూప్ రూబెన్స్, సినిమాటోగ్రఫీ: ఐ ఆండ్రూ లిరిక్స్: కృష్ణ కాంత్ కొరియోగ్రఫీ: విశాల్, పీఆర్ఓ: జీఎస్‌కే మీడియా(సురేష్‌శ్రీనివాస్) డిజిటల్ మీడియా:హౌస్ ఫుల్, మాయాబజార్, నిర్మాత: డా. వంకి పెంచలయ్య, ఏఆర్ అభి కో ప్రొడ్యూసర్ సుజాత రెడ్డి రచన,ఎడిటింగ్, దర్శకత్వం: డిఆర్. హరిత గోగినేని.



# డిసెంబరు 25న 'శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్'

వెన్నెల కిషోర్, అనన్య నాగళ్ల లీడ్ రోల్స్‌లో నటించిన అప్ కమింగ్ క్రైమ్ కామెడీ థ్రిల్లర్ శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్. ఈ సినిమాకి రైటర్ మోహన్ దర్శకత్వం వహించరు. శ్రీ గణపతి సినిమాస్ పతాకంపై వెన్నపూస రమణా రెడ్డి నిర్మించారు. లాస్యా రెడ్డి సమర్పిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్, సాంగ్స్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. మేకర్స్ ఈ సినిమా రిలీజ్ డేట్ అప్డేట్ ఇచ్చారు. డిసెంబర్ 25న క్రిస్మస్ సందర్భంగా శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్‌ను ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేస్తున్నారు. రిలీజ్ డేట్ పోస్టర్ సినిమా యొక్క థ్రిల్లింగ్ ప్రిమైజ్‌ని సూచిస్తోంది. వెన్నెలకిషోర్ షార్ప్ డిటెక్టివ్‌గా కనిపించారు. 2018, పొలిమేర, కమిటీ కుర్రాళ్ళు, క లాంటి బ్లాక్ బస్టర్ చిత్రాలని సక్సెస్‌ఫుల్‌గా రిలీజ్ చేసిన ప్రొడ్యూసర్ వంశీ నందిపాటి శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్ చిత్రాన్ని వంశీ నందిపాటి ఎంటర్టైన్మెంట్స్ ద్వారా గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. సీయా గౌతమ్ మరో హీరోయిన్‌గా నటిస్తుండగా, స్నేహ గుప్తా, రవితేజ మహద్యం, బాహుబలి ప్రభాకర్, మురళీధర్ గౌడ్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈచిత్రానికి ట్యాలెంటెడ్ టెక్నీషియన్స్ పని చేస్తున్నారు. సునీల్ కశ్యప్ సంగీతం అందిస్తున్నారు. మల్లికార్జున్ సినిమాటోగ్రఫీ, అవినాష్ గుర్లింక్ ఎడిటర్. రామ జోగయ్య శాస్త్రి, కాసర్ల శ్యామ్ సాహిత్యాన్ని అందించగా, బేబీ ఫేం సురేష్ బిమగాని ఆర్ట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. రాజేష్ రామ్ బాల్ ఈ చిత్రానికి ఎగ్జిక్యూటివ్ నిర్మాత. నటీనటులు: వెన్నెల కిషోర్, అనన్య నాగళ్ల, సీయా గౌతమ్, స్నేహ గుప్తా, రవితేజ మహద్యం, బాహుబలి ప్రభాకర్, మురళీధర్ గౌడ్, బద్రం, అనీష్ కురివెళ్ల, నాగ్ మహేష్, మచ్చ రవి, ప్రభావతి, సంగీత, శుభోదయం సుబ్బారావు, శివమ్ మల్హోత్రా, వాజ్‌పేయి ఇద్రీమా నాగరాజు, ఎంవిఎన్ కశ్యప్. సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: రైటర్ మోహన్, బ్యానర్: శ్రీ గణపతి సినిమాస్, నిర్మాత: వెన్నపూస రమణారెడ్డి, సమర్పణ: లాస్య రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూ సర్: రాజేష్ రామ్ బాల్, సంగీతం: సునీల్ కశ్యప్, డీవోపీ: మల్లికార్జున్ ఎన్.



# చిత్రసీమకు వివేక్, మెర్విన్ పరిచయం

తెలుగు చలనచిత్ర పరిశ్రమకు ప్రతిభావంతులను పరిచయం చేసే విషయంలో ఉస్తాద్ రామ్ పోతినేని ఎప్పుడూ ముందుంటారు. అగ్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ కూడా అంతే. ప్రతిభ పట్టం కడుతూ కొత్తవారికి స్వాగతం పలుకుతుంది. రామ్ హీరోగా మైత్రి మూవీ మేకర్స్ పతాకంపై మహేష్ బాబు పి దర్శకత్వంలో నవీన్ ఎర్నేని, రవిశంకర్ యలమంచిలి నిర్మిస్తున్న సినిమాతో తెలుగు పరిశ్రమకు కొత్త సంగీత దర్శకులను పరిచయం చేస్తున్నారు. ఆర్ఎపిఒ22 చిత్రానికి టాలెంటెడ్ అండ్ కోలీవుడ్ సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్స్ వివేక్ మెర్విన్ సంగీతం అందించనున్నట్లు తెలిపారు. ఈ సంచలన సంగీత ద్వయానికి రామ్ సోషల్ మీడియా ద్వారా స్వాగతం పలికారు. తెలుగుతెరపై సరికొత్త సంగీతసంచలనానికి స్వాగతం అని రామ్ ట్వీట్ చేశారు. వివేక్‌శివ, మెర్విన్ సాల్మన్ ఇద్దరూ కలిసి వివేక్ మెర్విన్ పేరుతో మ్యూజిక్ చేయడం మొదలు పెట్టారు. తమిళంలో తొలిసినిమా వడా కర్రీతో మంచి పేరు తెచ్చుకున్నారు. అయితే వాళ్లిద్దరూ సంగీతం అందించిన ప్రయివేట్ మ్యూజిక్ ఆల్బమ్ సాంగ్ ఒర్నాడా.., పక్కం నీయుమ్ ఇల్లై.., చార్ట్‌బస్టర్లుగా నిలిచాయి. ధనుష్ హీరోగా నటించిన ఖిపటాస్ఖి చిత్రానికి సంగీతం అందించారు. ఆ సినిమాలోని చిల్ బ్రో..సాంగ్, ఇంకా ప్రభుదేవా గులేబకావళిలోని గులేబా సాంగ్, కార్తీ సుల్తాన్ సినిమా లోని సాంగ్స్.. ఇలా వివేక్ మెర్విన్ సూపర్ డూపర్ హిట్ పాటలకు మ్యూజిక్ అందించారు. ఇప్పుడీ సంగీత ద్వయాన్ని తెలుగు ప్రేక్షకులకు పరిచయం చేస్తున్నారు రామ్, దర్శకుడు మహేష్ బాబు పి. తమిళ సంగీతం వినే ప్రేక్షకులకు వివేక్ మెర్విన్ పరిచయమే. రామ్ సినిమాతో వాళ్ళిద్దరూ టాలీవుడ్ ఇండస్ట్రీకి ఇంట్రడ్యూస్ అవుతుండడంతో సంగీత ప్రియులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తెలుగులో తమ తొలి సినిమాకు వాళ్ళిద్దరూ ఎటువంటి పాటలు అందిస్తారోననే ఆసక్తి మొదలైంది. ఆర్ఎపిఒ22లో రామ్ సరసన భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల ఎంపిక చేస్తే పనుల్లో దర్శక నిర్మాతలు బిజీగా ఉన్నారు. ఈ సినిమాకు నిర్మాణ సంస్థ: మైత్రీ మూవీ మేకర్స్, సీఈవో: చెర్రీ, సంగీతం: వివేక్ మెర్విన్, నిర్మాతలు: నవీన్ యెర్నేని, రవిశంకర్ యలమంచిలి, కథ, కథనం, దర్శకత్వం: మహేష్ బాబు పి.



## తిరుమలేశుని దర్శనానికి సిఫారసు లేఖలు అనుమతించండి

### టిటిడి ఛైర్మన్ నాయుడును కోరిన మాజీమంత్రి హరీశ్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 26:** తెలంగాణ రాష్ట్రం నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తిరుమలలో స్వామి దర్శనం కోసం వస్తున్నందున, తెలంగాణ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సిఫారసు లేఖలను పరిగణనలోకి తీసుకోవాలని టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడును బిఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు కోరారు. మాజీ మంత్రి హరీశ్‌రావును మంగళవారం ఆయన నివాసంలో టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బీఆర్ నాయుడికి పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ భక్తులకు దర్శనం, వసతి వంటి సేవలను మెరుగుపరచడానికి ఈ చర్యలు ఉపయోగపడతాయని అభిప్రాయపడ్డారు. హరీష్ రావు విజ్ఞప్తికి బీఆర్ నాయుడు సానుకూలంగా స్పందించారు. తెలంగాణ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సిఫారసు లేఖలను పరిగణనలోకి తీసుకోవడం గురించి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో మాట్లాడతానని, టీటీడీ బోర్డులో చర్చించి, సానుకూల నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. సిద్దిపేటలో కూడా టీటీడీ దేవాలయం నిర్మాణ ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నందున, నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించాలని హరీష్ రావు కోరారు. సిద్దిపేటతో పాటు కరీంనగర్‌లో నిర్మాణంలో ఉన్న టీటీడీ దేవా లయ పనులను పూర్తి చేసేందుకు బోర్డులో చర్చిస్తామని నాయుడు హామీ ఇచ్చారు.

## 20 వేల హెక్టార్లకు తగ్గిన చెరకు విస్తీర్ణం

**హైదరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో చెరకు సాగు విస్తీర్ణం క్రమేపీ తగ్గిపోతోంది. చెరకు పంట గిట్టుబాటు కాక, కూలీల కొరతతో పాటు, ప్రభుత్వం ప్రోత్సాహం కరువు కావడంతో రైతులు చెరకు సాగుకు ముగింపు పలుకుతున్నారు. దీని బదులుగా ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు దృష్టిసారిస్తున్నారు. ప్రధానంగా చెరకు సాగులో కీలకమైన బిందు సేద్యానికి రాష్ట్ర ప్రభుత్వం నామమాత్రపు విస్తీర్ణానికే సబ్సిడీని పరిమితం చేసింది. ఫలితంగా ఈ చెరకు సాగు పట్ల రైతాంగం అంతగా ఆసక్తి చూపడం లేదు. 2014-15 సంవత్సరంలో రాష్ట్రంలో 1,22,957 ఎకరాల విస్తీర్ణంలో చెరకు చేయగా, అది క్రమేపీ ఏ ఏటికాయేడు తగ్గుతూ వస్తోంది. ఇందులో భాగంగా 2019-20 సంవత్సరం నాటికి 64,445 ఎకరాలు, 1920-21కు 50,232 ఎకరాలు, 2021-22కు 71,450 ఎకరాలు, 1922-23 80,715 ఎకరాలు, 1923-24 సంవత్సరానికి 71,692 ఎకరాల విస్తీర్ణంలో చెరకు సాగు కాగా, ప్రస్తుతం 50,980 ఎకరాలకు పడిపోవడం ఆందోళన కలిగిస్తోంది.

## హిందీ మహావిద్యాలయ విద్యార్థులకు ప్రత్యేకంగా పరీక్షలు

### ఆందోళన చెందాల్సిన అవసరం లేదు:

### ఒయు రిజిస్ట్రార్ నరేష్ రెడ్డి

**హైదరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త:** ఉస్మానియా విశ్వవిద్యాలయ పరిధిలో అనుబంధ గుర్తింపు కోల్పోయిన హిందీ మహావిద్యాలయలో చదువుతున్న విద్యార్థులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వర్సిటీ ప్రకటించింది. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా వారి కోసం ప్రత్యేకంగా పరీక్షలు నిర్వహించనున్నట్టు యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ నరేష్ రెడ్డి హామీ ఇచ్చారు. ఫెయిలైన విద్యార్థులకు కూడా అవసరమైతే ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేస్తామని స్పష్టం చేశారు. హిందీ మహా విద్యాలయలో ప్రస్తుతం విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల అకడమిక్ భవిష్యత్తుకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులకు తరగుతులు హిందీ మహావిద్యాలయంలోనే నిర్వహించ నున్నట్లు వెల్లడించారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే ఈ విషయాన్ని కళాశాల యాజమాన్యానికి లిఖితపూర్వకంగా తెలిపినట్లు రిజిస్ట్రార్ తెలిపారు. విద్యార్థుల ప్రయోజనాలే యూనివర్సిటీకి మొదటి ప్రాధా న్యమని స్పష్టం చేశారు. వర్సిటీ ప్రతిష్టకు భంగం కలిగించే ఎలాంటి చర్యలనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ఇకపై యూనివర్సిటీ పరిధిలో ఉన్న ఏ కాలేజీ అయినా నిబంధనలను పాటించకుండా తమ ఇష్టానుసారం వ్యవహరిస్తే తప్పకుండా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.




## క్రీడలతో మనసు, శరీరానికి ఉల్లాసం

### ఎల్ఐసి ఎండి, సిఇఒ సిద్ధార్థ మహంతి

**హైదరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త:** క్రీడలు మనస్సు, శరీరానికి ఎంతో ఉల్లాసాన్ని అందిస్తాయని ఎల్ఐసి ఎండి, సిఈఓ సిద్దార్థ మహంతి అన్నారు. మంగళవారం జైపూర్‌లో ఆల్ ఇండియా ఎల్ఐసి క్రీడలను ప్రారంభించారు. నాలుగు రోజులు పాటు జరిగే ఈ క్రీడల్లో క్యారమ్స్, చెస్, టేబుల్‌టెన్నిస్, బ్యాడ్మింటన్, వాలిబాల్, అథ్లెట్ ఉద్యోగులు పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్‌డి ఈడి సలిల్ విశ్వనాథ్, కార్పోరేట్ కమ్యునికేషన్ ఈడి ఆదిత్య గుప్తా, జోనల్ మేనేజ్ బాలజీతో పాటు సీనియర్ మేనేజర్లు పాల్గొననున్నారు. ఈ క్రీడల్లో సుమారు 450 మంది ఉద్యోగులు, ఎనిమిది జోన్‌ల నుంచి పాల్గొంటున్నారు. నవంబరు 29న ముగింపు వేడుకలు జరగనున్నాయి. చివరి వేడుకలను ఎల్ఐసి ఎండి సాట్‌పాల్ బానో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

## ఎఫ్ఎస్ఒ సెలెక్టెడ్ అభ్యర్థుల లిస్టు ప్రకటన

### 24 పోస్టులకు అభ్యర్థులను ఎంపిక చేసిన టిజిపిఎస్‌సి

**హైదరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వైద్య ఆరోగ్య శాఖలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్(ఐపీఎం)లో ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ల నియామకం లిస్టును తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించింది. రాష్ట్రంలోని ఎఫ్ఎస్‌వో పోస్టుల కోసం నోటిఫికేషన్ నంబర్ 6-2022ను జులై 21, 2022న టీజీపీఎస్సీ ప్రకటించింది. 16,381 మంది దరఖాస్తు చేసుకున్నారు. వారికి ఈ నెల 7న పరీక్షను నిర్వహించి మెరిట్ లిస్టు అభ్యర్థులకు 7, 8 తేదీల్లో సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహించారు. 24 పోస్టు లకు ఎంపికైన అభ్యర్థులను టీజీపీఎస్సీ మంగళవారం ప్రకటించింది. జాబితాను కమిషన్ వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్టు కమిషన్ కార్యదర్శి తెలిపింది.

## దేశ జిడిపిలో పౌల్ట్రీ రంగానికి మొదటి స్థానం

### పశుసంవర్ధక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సవ్యసాచీ ఘోష్

### పౌల్ట్రీ ఇండియా 2024 సదస్సు ప్రారంభం

**హైదరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త:** దేశ జిడిపిలో పౌల్ట్రీ రంగానిది మొదటి స్థానం అని పశుసంవర్ధక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచీ ఘోష్ అన్నారు. మంగళవారం హెచ్ఐసిసిలో ఏర్పాటు చేసిన పౌల్ట్రీ ఇండియా 2024 సదస్సును రాష్ట్ర ప్రభుత్వ పశుసంవర్ధక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచీ ఘోష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని పౌల్ట్రీ పరిశ్రమలో అత్యంత ప్రతిష్టాత్మకం అన్నారు. ఇది దేశ, విదేశీ ఉత్పత్తిదారులు పౌల్ట్రీ పరికర తయారీదారులను ఏకరూపం చేస్తున్నదని ఈ సదస్సులో 40 దేశాల ప్రతినిధులు పాల్గొంటున్నారని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఈ రంగంలో ప్రత్యేకతను కలిగి ఉందని అన్నారు. పరిశ్రమలో ఉత్తమ పద్ధతులను అవలంబించుకోవడం, నూతన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతలను స్వీకరించడం ద్వారా ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకోవడం, ఖర్చుల నిర్వహణను మెరుగుపరచుకోవడం అవసరం అని అన్నారు. పౌల్ట్రీ ఇండియా 2024 సదస్సు ఈ పరిశ్రమలో, పరిశోధనలు, టెక్నాలజీ మార్గదర్శకాలను అందించే గొప్ప వేదికగా మారుతుందని ఆయన అన్నారు.

## ఇంద్రకీలాద్రిలో వేదోక్తంగా కార్తీకమాస పూజలు



శ్రీ మల్లేశ్వర స్వామివార్ల ఆలయంలో ప్రత్యేక అన్నదానం చేస్తున్న దృశ్యం

ఇంద్రకీలాద్రి, నవంబర్ 26, ప్రభాత'వార్త' : దుర్గమ్మవారికి హుండీల్లో భక్తులు సమర్పించిన కానుకలను ఈనెల 27వ తేదీ లెక్కిస్తామని ఇఒ కెవిఎస్ రామారావు తెలిపారు. దుర్గమ్మవారి ఆలయంలో వేదోక్తంగా మంగళవారం కార్తీకమాస పూజలు నిర్వహించారు. ప్రదోషకాలంలో ఆకాశదీపాన్ని వెలిగించారు. మధ్యాహ్నం 3.30గంటల నుండి సాయంత్రం 7 వరకు సహస్ర లింగార్చన, ఉదయం 8 గంటలనుండి 11 వరకు కారక పారాయణ, శివపంచాక్షరి, లక్ష్మిగణపతి జపములు, ప్రదోషకాలంలో మహానివేదనలు నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు అభిషేకాది క్రతువులతో పూజాదికాలు అందుకున్న అనంతరం శ్రీస్వామి అమ్మవార్లు సాయం సంధ్యాకాలంలో నిర్వహించిన ఊంజల్‌సేవలో సహస్ర దీపాల శోభతో భక్తులను అనుగ్రహించారు. బిల్వార్చన సేవను కార్తీకమాసం ఏకాదశి సందర భంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఒ కెవిఎస్ రామారావు మాట్లాడుతూ ఈ బిల్వార్చనను 29 తేదీల్లో బిల్వార్చన నిర్వహిస్తామన్నారు. సహస్ర లింగార్చన రు.500 టికెట్టు, రుద్రహోమం రు.1వెయ్యి, ఊంజల్‌సేవ రు.500 టికెట్టు ఒకరోజుకు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చన్నారు. అలాగే నెలరోజులకు గాను సహస్రలింగార్చనకు రు,5,116లు, ప్రత్యేక బిల్వార్చనకు రు.2వేలు, ఊంజల్‌సేవ దీపారాధనకు రు.50 (ఒక టికెట్టు)కు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చు అని ఇఒ కెవిఎస్ రామారావు ప్రకటించారు.

– నిత్యాన్నదానానికి విరాళం: దుర్గమ్మఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి విశాఖపట్నానికి చెందిన ఉప్పలపాటి నరేంద్ర దంపతులు రు.1,01,116లను విరాళంగా మంగళవారం అందించారు. వారికి దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన తరువాత దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

– కార్తీకమాసం ఏకాదశి సందర్భంగా ప్రత్యేక అన్నదానం:
దుర్గమ్మ ఆలయంలో వేంచేసియున్న శ్రీ మల్లేశ్వర స్వామివార్ల ఆలయంలో కార్తీకమాసం ఏకాదశి సందర్భంగా సాయంత్రం ప్రత్యేక అన్నదానం నిర్వహించారు. ఈఒ కెవిఎస్ రామారావు స్వయంగా భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు. పెద్ద సంఖ్యలో భక్తులు అన్నప్రసాదం స్వీకరించారు.

– ఈనెల 29న శ్రీ మల్లేశ్వరునికి అన్నాభిషేకం:
దుర్గమ్మ ఆలయంలో వేంచేసియున్న శ్రీ మల్లేశ్వర స్వామివార్లకు ఈనెల 29వ తేదీ మాస శివరాత్రి సందర్భంగా సాయంత్రం 4 గంటలకు 25కెజిల అన్నంతో అన్నాభిషేకం నిర్వహిస్తామని ఇఒ కెవిఎస్ రామారావు తెలిపారు. అదేరోజు సాయంత్రం ప్రదోష హారతుల అనంతరం భక్తులకు శ్రీ మల్లేశ్వర స్వామివార్ల ప్రాంగణంలో 500 మంది భక్తులకు అన్నదానం నిర్వహిస్తామన్నారు. డిసెంబర్ 1వ తేదీ ఉదయం 10 గంటలకు కార్తీకమాస ఉత్సవాలకు పూర్ణాహుతితో స్వస్తి పలుకుతామన్నారు.

## సైబర్ నేరగాళ్ల కొత్త ఎత్తుగడ.. నకిలీ పెళ్లికార్డులతో టోకరా

### గుర్తుతెలియని వ్యక్తుల ఆహ్వానాలకు స్పందించవద్దని సైబర్ సెక్యూరిటీ బ్యూరో హెచ్చరిక

**హైదరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త:** దేశంలో పెళ్లిల సీజన్ మొదలవడంతో సైబర్ నేరగాళ్లు కొత్త ఎత్తుగడను ఎంచుకున్నారు. నకిలీ పెళ్లి కార్డుల పేరిట ఎవరికి పడితే వారికి ఆహ్వాన పత్రికలు పంపడం, దీనిని ఎవరైనా ఓపెన్ చేయగానే అంతకు ముందే పెళ్లి పత్రికల్లో రహస్యంగా అమర్చిన మాల్వేర్ సాఫ్ట్‌వేర్ సహాయంతో వీ టిని ఓపెన్ చేసిన వారి బ్యాంకు ఖాతాల వివరాలను సైబర్ నేరగాళ్లు తెలుసుకుంటున్నారు. అనంతరం నిమిషాల వ్యవధిలోనే పెళ్లి పత్రికలను ఓపెన్ చేసిన వారి బా ్యంకుల్లో నగదు మాయం అవుతోంది. దేశ వ్యాప్తంగా ఈ తరహా మోసాలు ఇటీవల పెరిగినందున తెలంగాణ వ్యాప్తంగా ప్రజలు ఈ విషయంలో మరింత అప్రమత్తం గా వుండాలని సైబర్ సెక్యూరిటీ బ్యూరో డిజి శిఖా గోయల్ హెచ్చరించారు. ఈ మేరకు ఆమె మంగళవారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేస్తూ పిడిఎఫ్ ద్వారా వాట్సాప్‌లో వస్తున్న పెళ్లి పత్రికల విషయంలో అందరు జాగ్రత్తగా వుండాలని ఆమె సూచించారు. ఈ పెళ్లి పత్రిక ఓపెన్ చేయగానే మాల్వేర్ సాఫ్ట్‌వేర్ సెల్‌ఫోన్‌లో ఇన్‌స్టాల్ అవుతుందని, దీని తరువాత బ్యాంకు ఖాతాల వివరాలు సైబర్ నేరగాళ్లకు తెలిసిపోతుందని ఆమె తెలిపారు. దీని తరువాత బ్యాంకు ఖాతాలోని డబ్బులను నిందితులు కాజేస్తున్నారని ఆమె వివరించారు. గుర్తు తెలియని వ్యక్తుల నుంచి వచ్చే పెళ్లి పత్రికలు, బావోద్వేక ఆహ్వానాలకు సంబంధించిన లింక్‌లను ఓపెన్ చేయవద్ద ని ఆమె సూచించారు. ఈ విషయంలో సెల్‌ఫోన్‌లో భద్రతా ప్రమాణాల పరికరాలను వాడాలని ఆమె సూచించారు. ఇటువంటి పత్రికలు పంపేవారు నిజంగానే తెలిసిన వారా...? లేదా...? అనే విషయాలను ఒకటికి పదిసార్లు నిర్ధారించుకోవాలని శిఖా గోయల్ కోరారు. ఎవరైనా సైబర్ నేరగాళ్ల బారినపడితే గంట వ్యవధిలో 1930 కు ఫిర్యాదు చేస్తే మంచిదని ఆమె తెలిపారు. సైబర్ నేరగాళ్ల విషయంలో అందరు జాగ్రత్తగా వుండాలని ఆమె కోరారు.



ధర్నాలో నినాదాలు చేస్తున్న వివిధ ట్రేడ్ యూనియన్ నేతలు

## ప్రైవేటీకరణను తక్షణమే ఉపసంహరించుకోవాలి

### కనీస వేతనాల సలహామండలి ఛైర్మన్, ఐఎన్‌టియుసి ప్రధానకార్యదర్శి జనక్ ప్రసాద్

**హైదరాబాద్ (ధర్నాచౌక్), నవంబరు 26, ప్రభాతవార్త:** కార్మిక, రైతు, ప్రజల జీవనోపాధిని ధ్వంసం చేస్తూ మోదీ ప్రభుత్వం చేపడుతున్న ప్రైవేటీకరణను తక్షణమే ఉపసంహరించుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కనీస వేతనాల సలహా మండలి ఛైర్మన్, ఐఎన్‌టియూసీ ప్రధాన కార్యదర్శి జనక్ ప్రసాద్ డిమాండ్ చేశారు. మంగళవారం భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సంయుక్త కిసాన్ మోర్చా, కేంద్ర కార్మిక సంఘాల దేశ వ్యాప్త నిరసన కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర సంయుక్త కిసాన్ మోర్చా, జాయింట్ ప్లాట్ ఫారం ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ సంయుక్త ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ఏఐటియూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసఫ్, తెలంగాణ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి టి.సాగర్, ఐఎన్‌టియూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.నాగన్నగౌడ్ అధ్యక్షత వహించగా జనక్ ప్రసాద్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జనక్ ప్రసాద్ మాట్లాడుతూ రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఢిల్లీని ముట్టడిస్తూ చేసిన పోరాటంలో 700 మంది రైతులు చనిపోతే ప్రధాన కనీసం పట్టించుకోలేదని ఆరోపించారు. తెలంగాణ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ మాట్లాడుతూ దేశంలో రోజు రోజుకు వ్యవసాయ సాగుభూములు తగ్గుముఖం పడుతుండగా రైతుల సంఖ్య తగ్గుతూ, కౌలు రైతుల సంఖ్య పెరుగుతోందని, ఈనేపథ్యంలో వారి రక్షణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐపికేఎస్ నాయకులు వి.ప్రభాకర్, రైతు స్వరాజ్య వేదిక నాయకులు విస్సా కిరణ్, ఏఐపికేఎంఎస్ నేత కృష్ణారెడ్డి, తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం బి.వెంకట్, ఏఐకేఎంఎస్ నాయకులు బి.భాస్కర్, వి.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల పెన్షన్ ఆరువేల రూపాయలు చేయాలి

### పోరాట సమితి వ్యవస్థాపక గౌరవ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ



మహాధర్నానుద్దేశించి ప్రసంగిస్తున్న దివ్యాంగుల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక గౌరవ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ

**హైదరాబాద్ (ధర్నాచౌక్), నవంబరు 26, ప్రభాతవార్త:** వికలాంగుల పెన్షన్ నాలుగువేల పదహారు నుండి ఆరువేల రూపాయలకు పెంచాలని, చేయూత పెన్షన్‌లు నాలుగువేల రూపాయలకు పెంచాలని, కండరాల క్షీణత వారికి 15వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక గౌరవ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. మంగళవారం వికలాంగుల పోరాట దినోత్సవం సందర్భంగా వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఛలో హైదరాబాద్ పేరుతో చేయూత పెన్షన్‌దారుల మహాధర్నా పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్య అతిధిగా హాజరై మంద కృష్ణమాదిగ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు వికలాంగులకు ఆరు వేల రూపాయలు పెన్షన్ ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిపోతున్నా వికాలాంగులకు పెన్షన్ పెంచకపోవటం దారుణమన్నారు. పేదల పక్షాన గత ముప్పై ఏళ్లగా పోరాడుతున్న ఎంఆర్‌పీఎస్ అనేక పోరాటాలు చేసి, అనేక సంక్షేమ పథకాలను సాధించిందని గుర్తు చేశారు. ఎంఆర్‌పీఎస్ చేసిన పోరాట ఫలితమే ఆరోగ్యశ్రీ పథకమని, గతంలో పెన్షన్‌లు పెరగటానికి కూడా ఎంఆర్‌పీఎస్ పోరాటమే కారణమని తెలిపారు. అందుకే వికలాంగులకు ఎంఆర్‌పీఎస్ మీద ఎంతో నమ్మకం ఉండి, ప్రతిపక్షాల వద్దకు వెళ్లకుండా ఎంఆర్‌పీఎస్ వద్దకే వచ్చి తమ బాధలు చెప్పుకుంటున్నారని అన్నారు. వికలాంగుల సమస్యలపై ప్రతిపక్షాలు ఎందుకు పోరాడటం లేదని ప్రశ్నించారు. వికలాంగుల హక్కుల చట్టం 2016ను రాష్ట్రంలో పూర్తి స్థాయిలో అమలుచేయాలన్నారు. దివ్యాంగుల హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కాళ్ల జంగయ్య మాట్లాడుతూ వికలాంగులకు పంచాయితీ నుండి పార్లమెంట్ వరకు 5శాతం రాజకీయ రిజర్వేషన్ అమలుచేయాలని డిమాండ్ చేశారు. దివ్యాంగుల సహకార సంస్థ ద్వారా వికలాంగులందరికీ స్వయం ఉపాధి క్రింద పది లక్షల వరకు ఋణ సదుపాయం కల్పించాలని కోరారు. దివ్యాంగులకు ఆర్‌టీసీ బస్సులలో ఉచిత ప్రయాణసౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో బీజేపీ వికలాంగుల విభాగం అధ్యక్షులు కొల్లి నాగేశ్వరరావు, ప్రజా గాయకుడు ఏపూరి సోమన్న పాల్గొని మద్దతు తెలపగా జాతీయ కోర్ కమిటీ ఛైర్మన్ ఎల్.గోపాలరావు, జాతీయ అధ్యక్షురాలు సుజాత, వైస్ ఛైర్మన్ అందెరాంబాబు, పెద్దపల్లి సత్యనారాయణ, పంతంగి మంగమ్మ, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వేలాది మంది దివ్యాంగులు పాల్గొన్నారు.

## అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్‌ను తక్షణమే అమలు చేయాలి

### టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి శేర్ నర్సారెడ్డి డిమాండ్

**హైదరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త:** న్యాయాన్ని కాపాడేలా తీర్పులు చెప్పే న్యాయమూర్తులకు, కేసులను వాదించే న్యాయవాదులకు రక్షణ కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్‌ను అమలులోకి తీసుకురావాలని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి, లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. నిజామాబాద్ బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది మహమ్మద్ ఖాసింపై సోమవారం నాడు బెదిరించి దాడి చేయడం హేయమైన చర్య అని, న్యాయవాదిపై గుండాగిరి చేసి దాడికి పాల్పడిన వారిని తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని శేర్ నర్సారెడ్డి డిమాండ్ చేశారు. న్యాయమూర్తులపై, న్యాయవాదులపై ఇటీవల దేశవ్యాప్తంగా జరుగుతున్న దాడులు, హత్య ఉదంతాలను దృష్టిలో ఉంచుకొని న్యాయవాదుల పరిరక్షణ కోసం అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్‌ను వెంటనే అమలులోకి తీసుకురావాలని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి, లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.

## బిసి రిజర్వేషన్లపై మాట్లాడే హక్కు కవితకు లేదు

### స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు తగ్గించిందే బిఆర్ఎస్ ప్రభుత్వం

### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్



సచివాలయం మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్ తదితరులు

**హైదరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త:** తెలంగాణలో బీసీలలో వస్తున్న చైతన్యాన్ని విచ్ఛిన్నం చేయ దానికే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బీసీ రిజర్వేషన్లపై హడావుడి చేస్తున్నారని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. బీసీ రిజర్వేషన్ల పై మాట్లాడే నైతిక హక్కు కవితకు లేదని వెయ్యి ఎలుకలు తిన్న పిల్లి పుణ్యం దక్కాలని తీర్థయాత్రలకు వెళ్లినట్టు ఆమె వైఖరి ఉందని దుయ్యబట్టారు. ఈమేరకు మంగళవారం సచివాలయం మీడియా పాయింట్ వద్ద జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడారు. బీసీ ఉద్యమాలకు కవిత సహాయం అవసరం లేదని బీసీ ఉద్యమాలు ఎలా నడపాలో బీసీలకు తెలుసన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ తగ్గించిందే బిఆర్ఎస్ ప్రభుత్వం అని విమర్శించారు. 2014లో తెలంగాణ రాష్ట్రంలో చేసిన సమగ్ర కుటుంబ సర్వే ఏమైందో కవిత తన తండ్రి కేసీఆర్‌ను అడగాలన్నారు. కవితకు బీసీలపై చిత్తశుద్ధి ఉంటే బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షునిగా బీసీలకు అవకాశం ఇవ్వాలని, బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే బీసీని ముఖ్యమంత్రి ని చేస్తామని ప్రకటించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ బీసీ వ్యక్తిని పీసీసీ చీఫ్ గా చేసిందని, కిషన్ రెడ్డి కంటే ముందు బీజేపీ బీసీ వ్యక్తి బండి సంజయ్ ని స్టేట్ చీఫ్ గా చేసిందని గుర్తు చేశారు. బీసీలు ఎప్పటికీ బీఆర్ఎస్ నమ్మరన్నారు. మీ పదేళ్ల పాలనలో బీసీల పట్ల మీరు చేసిన పాపాలు మరెవరూ చేయలదన్నారు. అధికారంలో ఉండగా అన్యాయం చేసిన కవితకు బీసీలు ఇప్పుడు గుర్తుకు వచ్చారా అని నిలదీశారు. కవిత జైల్లో ఉండగా బీఆర్ఎస్ పార్టీకి చెందిన బీసీ నేతలు తమిళనాడు వంటి రాష్ట్రాల్లో అమలు అవుతున్న రిజర్వేషన్లను అధ్యయం చేసి వచ్చారు. వారి నోళ్లు నొక్కి ఇప్పుడు మీరెందుకు మాట్లాడుతున్నారని జాజుల ప్రశ్నించారు. దళితులు, బీసీల గురించి మాట్లాడుతున్న మీరు మీ హయాంలో దళిత వ్యక్తి తాటికొండ రాజయ్య, బీసీ బిడ్డ ఈటల రాజేందర్ ను మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ ఎందుకు చేశారని నిలదీశారు.




ధర్నాలో నినాదాలు చేస్తున్న ఆర్.కృష్ణయ్య తదితరులు

## బిఎడ్ అభ్యర్థులకే స్కూల్ అసిస్టెంట్ పోస్టులు ఇవ్వాలి

### మాజీ రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య

### రాష్ట్రష బిఎడ్ అభ్యర్థుల సంఘం ఆధ్వర్యంలో ధర్నా

**హైదరాబాద్ (ధర్నాచౌక్), నవంబరు 26, ప్రభాతవార్త:** బిఈడీ అభ్యర్థులకే స్కూల్ అసిస్టెంట్ పోస్టులు ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, మాజీ రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. మంగళవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో తెలంగాణ బిఈడీ అభ్యర్థుల సంఘం ఆధ్వర్యంలో నిరుద్యోగ జేఏసీ ఛైర్మన్ నీల వెంకటేష్, బిఈడీ రాష్ట్ర సంఘం అధ్యక్షులు బుక్య కుమార్ అధ్యక్షతన జరిగిన ధర్నా కార్యక్రమంకు ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ ధర్నానుద్దేసించి ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ బిఈడీ అభ్యర్థుల సమస్యలు ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు బిఈడీ అభ్యర్థులకు ఇవ్వకపోతే సెకండరీగ్రేడ్ ఉద్యోగాలకు హయ్యర్ గ్రేడ్ ఎలిజిబుల్ కాదనే నిబంధనను ఎత్తివేసి, సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ పోస్టులకు కూడా బిఈడీ వాళ్లకి అవకాశం కల్పించాలని సూచించారు. సుప్రీంకోర్టు తీర్పు నెపం పేరుతో ఎడ్జిట్ పోస్టులకు బిఈడీ వాళ్లు అర్హులు కాదు, కేవలం ఇంటర్, డిఈడీ వాళ్లే అర్హులు అంటే అదేమి న్యాయమని ప్రశ్నించారు. బిఈడీ అభ్యర్థులకు జీవో నెంబర్ 108 వల్ల తీవ్ర అన్యాయం జరుగుతోంది కాబట్టి తక్షణమే ఆ జీవోను రద్దు చేసి బిఈడీ అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరారు. స్కూల్ అసిస్టెంట్ పోస్టులు వందకు వంద శాతం బిఈడీ అభ్యర్థులతోనే భర్తీ చేయాలని, లేనిపక్షం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలి

### ఒప్పందాల్లో అవినీతి జరిగితే బయటపెట్టాలి

### సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్ (హుడా కాంప్లెక్), నవంబరు 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చాలా తప్పులు చేస్తుందని వారు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడం లేదని పేద వాళ్లకు న్యాయం చేయవలసిన అవసరం ఉందని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. మంగళవారం భారత కమ్యూనిస్టు పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గం జనరల్ బాడీ సమావేశం కొత్తపేట లోని బాబు జగ్జీవన్ రావ్ భవన్ లో సిపిఐ పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గ కార్యదర్శి సామిడి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆదాని ఇచ్చిన రూ .100 కోట్లు తిరిగి ఇస్తామనడాని స్వాగతిస్తున్నామని అదేవిధంగా ఆదాని చేసుకున్న ఒప్పందలలో ఏమైనా అవినీతి జరిగిందా అనే కోణాన్ని కూడా ఈ ప్రభుత్వం బయట పెట్టాలని సాంబశివరావు డిమాండ్ చేశారు. జగన్మోహన్ రెడ్డికి లంచం ఇచ్చినట్టు అమెరికాలో తేలిందని ఇక్కడ ఎవరికైనా ఇచ్చారా అనే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. హర్యానా ఓటమికి కాంగ్రెస్ ప్రభు త్వం కారణమని వారి స్వయం కృపరాధం, స్వీయ అహంకారం తోనే ఓడిపోయిందని అదే ప్రభావ మహారాష్ట్ర ఎన్నికల్లో పడిందని అన్నారు. ఆదానిపై అనేక అవినీతి ఆరోపణలు వస్తున్న కూడా కేంద్ర ప్రభుత్వం ఎలాంటి విచారణ చేయక పోవడం వెనుక కారణం ఏమిటని ప్రశ్నించారు. దొంగలకు తోడ్పాటు ఇచ్చే విధంగా మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి, ప్రధాని నరేంద్ర మోడీ వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. అవినీతి తో సంపాదించిన డబ్బుతో ఎన్నికల్లో పాల్గొని ఆ డబ్బులను జనాలకు ఇచ్చి ఎన్నికల్లో గెలుస్తున్నా రని విమర్శించారు. మతం పేరుతో, సెంటిమెంట్ పేరుతో, కులం పేరుతో చేసే రాజకీయాలు తాత్కాలికమని మహారాష్ట్ర లాంటి పలితాలు మళ్ళీ పునరావతం కావని సాంబశివ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్రాచారి, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి జంగయ్య, ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నరసింహా, ముత్యాల యాదిరెడ్డి, పర్వతాలు, ఫ్రశ్రీదేవి, రామ్ నారాయణ, కృష్ణ ,రాములు గౌడ్, శ్రీ వర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# టి 10లో బంగ్లా టైగర్స్ గెలుపు

## 7 వికెట్ల తేడాతో ఓడిన ఢిల్లీ బుల్స్

### రెచ్చిపోయిన రాయల్ ఛాలెంజర్స్ ప్లేయర్ లివింగ్ స్టోన్

**ఢిల్లీ:** అబుదాబీ టీ10 లీగ్‌లో ఢిల్లీ బుల్స్‌పై 7 వికెట్ల తేడాతో బంగ్లా టైగర్స్ విజయం సాధించింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు ఆటగాడు లివింగ్ స్టోన్ రెచ్చిపోవడంతో ఈ టోర్నీలో బంగ్లా టైగర్స్ గెలుపుకు మార్గం సుగమమైంది. ఈ టోర్నీలో బంగ్లా టైగర్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న లింగ్ స్టోన్ ఢిల్లీ బుల్స్‌తో జరిగిన మ్యాచ్లట 15 బంతుల్లో అజేయమైన హాఫ్ సెంచరీ చేశాడు. ?ఇందులో 3 ఫోర్లు, 5 సిక్సర్లు ఉన్నాయి. లివింగ్ స్టోన్ ఊచకోత కారణంగా బంగ్లా టైగర్స్‌కు ఈ విజయం సాధ్యమైంది. తొలుత బ్యాటింగ్ చేసిన ఢిల్లీ బుల్స్ నిర్ణీత 10 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 123 పరుగులు చేసింది. నిచల్ చౌదరి 16 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్సర్ల సాయంతో 47 పరుగులు చేసి ఢిల్లీ గౌరవ ప్రదమైన స్కోర్ చేయడానికి దోహదపడ్డాడు. ఢిల్లీ ఇన్నింగ్స్‌లో అడమ్ లిత్ 1 పరుగు, టామ్ బాంటన్ 8 పరుగులు, టిమ్ డేవిడ్ 1 పరుగు, ఫేబియన్ అలెన్ 6 పరుగులు చేసి విఫలం కాగా, జేమ్స్ విన్స్ 27 పరుగులు, రోవ్‌మన్ పావెల్ 17 పరుగులు, షాదాబ్ ఖాన్ 10 పరుగులతో నాటౌట్‌గా రెండంకెల స్కోర్లు చేశారు. బంగ్లా టైగర్స్ బౌలర్స్‌లో డేవిడ్ పేన్, జాషువ లిటిల్ తలో రెండు వికెట్లు పడగొట్టగా, రషీద్ ఖాన్, ఇమ్రాన్ ఖాన్ చెరో వికెట్ దక్కించుకున్నారు. అనంతరం 124 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన బంగ్లా టైగర్స్ లివింగ్ స్టోన్ విధ్వంసం సృష్టించడంతో 9.4 ఓవర్లలోనే 3 వికెట్లు కోల్పోయి విజయతీరాలకు చేరింది. లివింగ్ స్టోన్‌తో పాటు, ధనుష్ షనక 14 బంతుల్లో 33 పరుగులు, 2 ఫోర్లు, 3 సిక్సర్లు, హజ్రతుల్లా జజాయ్ 20 బంతుల్లో 24 పరుగులు, ఒక ఫోర్, ఒక సిక్స్‌తో రాణించారు. ఇక ఢిల్లీ బౌలర్లలో షాహిద్ ఇక్బాల్, షాదాబ్ ఖాన్ తలో వికెట్ పడగొట్టారు. అబుదాబీ టీ10 లీగ్ ప్రస్తుత ఎడిషన్‌లో బంగ్లా టైగర్స్‌కు ఇది తొలి విజయం. ప్రస్తుతం ఈ జట్టు పాయింట్ల పట్టికలో 7వ స్థానంలో ఉంది. కాగా ఈ నెల 25వ తేదీతో ముగిసిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025కు సంబంధించి జరిగిన మెగా వేలంలో లివింగ్ స్టోన్‌ను రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు 8.75 కోట్ల రూపాయలకు సొంతం చేసుకుంది.

# వరల్డ్ ఛాంపియన్స్‌పై మళ్లీ ఆశలు

## ఆసిస్‌పై గెలుపుతో పాయింట్ల పట్టికలో మార్పులు

### మరో మూడింటిలో గెలిస్తే ఫైనల్స్‌కు భారత్ అర్హత



**ఢిల్లీ:** బోర్డర్ గావస్కర్ టెస్టులో భారత్ బోణీ కొట్టడంతో వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌లో టీమిండియా చేరికపై మళ్లీ ఆశలు రేకెత్తాయి. భారత్ జట్టు సమిష్టి ప్రదర్శనతో పెర్త్ టెస్టులో అద్భుత విజయం సాధించింది. కంగారూలను వారి సొంతగడ్డపై 295 పరుగుల తేడాతో చిత్తు చేసింది. ఆస్ట్రేలియాపై తొలి టెస్టులో ఈ భారీవిజయంతో వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌లో టీమిండియా అర్హత సాధించడం సజీవమయినట్లయింది. ఈ గెలుపుతో ఛాంపియన్ షిప్ పాయింట్ల పట్టికలో కీలక మార్పులు చోటు చేసుకున్నాయి. తొలి టెస్టులో టాస్ గెలిచిన భారత్ ముందుగా బ్యాటింగ్ ఎంచుకుంది. కానీ 150 పరుగులకే ఆలౌట్ కావడంతో భారత్ క్రీడాభిమానులు తీవ్ర నిరాశ చెందారు. అయితే జస్ప్రిత్ బుమ్రా నాయకత్వంలో బౌలర్లు సత్తా చాటారు. ఆస్ట్రేలియా 104 పరుగలకే పరిమితం చేసి టీమిండియాను మళ్లీ వరల్డ్ ఛాంపియన్ షిప్‌లో మళ్లీ పోటీలోకి తెచ్చారు. రెండో ఇన్నింగ్స్‌లో యశస్వీ జైస్వాల్, కేఎల్ రాహల్‌ల భారీ భాగస్వామ్యం కారణంగా ఇతర బ్యాటర్లలోనూ నైతిక స్థైర్యం పెరిగింది. అలా మొత్తంగా తొలి టెస్టులో సాధించిన ఈ విజయంతో ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో భారత్ మరోసారి అగ్రస్థానానికి చేరుకుంది. భారత్‌కు ఇంకా నాలుగు మ్యాచ్‌లు మిగిలి ఉండగా, వాటిలో మూడింటిలో గెలిస్తే ఫైనల్స్‌కు అర్హత సాధిస్తుంది.. భారత్ ఇప్పటి వరకూ మొత్తం 15 టెస్టు మ్యాచ్‌లు ఆడింది. వాటిలో 9 గెలిచింది. మరో 5 మ్యాచ్‌ల్లో ఓటమి చవి చూసింది. భారత్ గెలుపు శాతం 61,11గా ఉంది.. న్యూజిలాండ్‌తో జరిగిన టెస్టులో భారత్ మెరుగైన ప్రదర్శన కనపరచి ఉంటే ఇప్పటికే భారత్ వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిఫ్ ఫైనల్స్‌లో బెర్తు ఖరారయ్యేది. కాని అది బెడిసి కొట్టింది. ఇక ఇప్పటి వరకూ 13 టెస్టు మ్యాచ్‌లు ఆడిన ఆస్ట్రేలియా 8 మ్యాచ్‌లు గెలిచి 4 మ్యాచ్‌ల్లో ఓడిపోయింది, ఆస్ట్రేలియా విజేత శాతం 57.69 శాతంగా ఉంది. ప్రస్తుతం ఆసిస్ జట్టు వరల్డ్ ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో 2వ స్థానంలో ఉంది. అలాగే శ్రీలంక జట్టు ఇప్పటి వరకూ 9 మ్యాచ్‌లు ఆడగా, అందులో 5 మ్యాచ్‌లు గెలిచి మరో 4 మ్యాచ్‌లు ఓడింది. 55.56 విజయాల శాతంతో ఆ జట్టు 3వ స్థానంలో ఉంది. ఇక న్యూజిలాండ్ జట్టు 11 టెస్టు మ్యాచ్‌లు ఆడి 6 ఇంటిలో గెలిచి, 5 వాటిల్లో ఓడిపోయింది. దీంతో ఈ జట్టు గెలుపు శాతం 54.55గా ఉంది.. ఇక దక్షిణాఫ్రికా జట్టు 8 మ్యాచ్‌లు ఆడి 4 మ్యాచ్‌ల్లో గెలిచి, 3 మ్యాచ్‌ల్లో ఓడి, మరో మ్యాచ్‌ను డ్రా చేసుకుంది. ఈ జట్టు విజయాల శాతం 54.17గా ఉంది. ఇక ఇంగ్లండ్, పాకిస్థాన్, బంగ్లాదేశ్, వెస్టిండీస్ జట్లు ఇప్పటికే వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్స్ రేసు నుండి నిష్క్రమించాయి.

## సన్ రైజర్స్ హైదరాబాద్‌లో..

# చాకులాంటి ఆటగాళ్లను కొనుగోలు చేసిన కావ్య

### ఐపిఎల్ టైటిల్ కోసం పక్కా ప్రణాళిక



**ఢిల్లీ:** ఐపీఎల్ మెగా వేలంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) ఫ్రాంచైజీ యజమాని కావ్య మారన్ చాలా తెలివిగా వ్యవహరించింది. గతంలో మాదిరి కాకుండా పక్కా ప్లానింగ్‌తో ఆటగాళ్లను కొనుగోలు చేసి పటిష్ట జట్టుతో ఐపీఎల్ 2025లో బరిలోకి దిగే వ్యూహం అమలు చేస్తోంది. గత ఐపీఎల్ 2024లో ఫైనల్ చేరి తృటిలో కప్ మిస్ అయిన సన్ రైజర్స్ ఈ సారి అటువంటి పొరపాటుకు తావీయకుండా చాల జాగ్రత్త పడింది. దీంతోనే ఈసారి అంతకుమించిన జట్టును యాజమాన్యం నిర్మించుకుంది. ఇందులో భాగంగా ఐపీఎల్ 2025 మెగా వేలంలో చాకు లాంటి ఆటగాళ్లను కొనుగోలు చేసింది. ఈ వేలంలో కావ్య మారన్ దూకుడు కనబర్చింది. వేలంలో ఉత్సాహంగా ఉంటూ ప్లాన్ ప్రకారం బిడ్ వేసింది. కావాల్సిన ప్లేయర్స్ కోసం తగ్గేదేలే అనేలా వ్యవహరించింది. టీమిండియా స్టార్ పేసర్ మహమ్మద్ షమీని రూ.10 కోట్లకు సొంతం చేసుకుంది. భారత్ పేస్ బౌలర్ హర్షల్ పటేల్‌ను రూ.8 కోట్లకు దక్కించుకుంది. ఈ ఇద్దరు కెప్టెన్ పాట్ కమిన్స్‌కు అండగా ఉండనున్నారు. అలానే ఉప్పల్ మైదానానికి తగ్గట్లుగా స్పిన్నర్లు ఆడమ్ జంపా, రాహుల్ చహర్‌లను కొనుగోలు చేసింది. టీమిండియా వికెట్ కీపర్ ఇషాన్ కిషన్‌ను రూ.11.25 కోట్ల భారీ ధరకు కావ్య మారన్ సొంతం చేసుకుంది. ఇది మంచి మూవ్ అనే చెప్పాలి. నిమిషాల్లో అతడు మ్యాచ్ గమనాన్ని మార్చుతాడు. భారీ హిట్టింగ్ చేసే ఇషాన్ మూడో స్థానంలో ఆడనున్నాడు. ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మలు ఓపెనర్లుగా ఆడనున్నారు. హెన్రీచ్ క్లాసెన్, నితీష్ రెడ్డికి తోడు అభినవ్ మనోహర్, అథర్వ టైడ్‌లను ఎస్ఆర్‌హెచ్ తీసుకుంది. జయదేవ్ ఉనాద్కత్, కమిందు మెండీస్, జీషాన్ అన్సారీలను తక్కువకే జట్టులో చేర్చుకుంది. అన్ని విభాగాల్లో సన్‌రైజర్స్ పటిష్టంగా కనిపిస్తోంది. ఎస్ఆర్‌హెచ్ జట్టును చూసిన ఆరెంజ్ ఆర్మీ ఈసారి కప్పు పక్కా అని ధీమాగా చెబుతున్నారు.



# కేవలం 7 పరుగులకే ఆలౌట్

### ఐసిసి టి20లోనే అత్యల్ప స్కోర్‌గా రికార్డ్

**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) నిర్వహించే టీ20ల్లోనే అత్యల్ప స్కోర్ నమోదైంది. కేవలం 7 పరుగలకే ఆలౌట్ కావడం ఐసీసీ టీ20 హిస్టరీలో ఇదే తొలి సారి. టీ20 వరల్డ్ కప్-2026 ఆఫ్రికా సబ్ రీజియనల్ క్వాలిఫయర్ పోటీల్లో భాగంగా నైజీరియాతో జరిగిన మ్యాచ్‌లో ఐవరీ కోస్ట్ కేవలం 7 పరుగులకే ఆలౌట్ అయింది. నైజీరియా-ఐవరీ కోస్ట్ మధ్య జరిగిన మ్యాచ్ విషయానికి వస్తే ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన నైజీరియా నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లు నష్టానికి 271 పరుగుల భారీ స్కోరు చేసింది. వికెట్ కీపర్ సెలీమ్ సలౌ 53 బంతుల్లో 13 ఫోర్లు, 2 సిక్సులు బాది 112 పరుగులతో విధ్వంసకర శతంతో నైజీరియా భారీ స్కోరు చేసేందుకు దోహదపడ్డాడు. నైజీరియా ఇన్నింగ్స్‌లో ఐసక్ ఓక్పే 23 బంతుల్లో 65 పరుగులతో నాటౌట్‌గా 3 ఫోర్లు, 6 సిక్సర్లు కొట్టగా, సులేమాన్ 29 బంతుల్లో 50 పరుగులు, 5 ఫోర్లుతో మెరుపు అర్థ శతకాలు బాదారు. ఐవరీ కోస్ట్ బౌలర్లలో పంబా దిమిత్రి, విల్‌ఫ్రైడ్ తలో వికెట్‌ను దక్కించుకున్నారు. అనంతరం భారీ లక్ష్య ఛేదనకు దగిన ఐవరీ కోస్ట్ 7.3 ఓవర్లలో 7 పరుగులకు ఆలౌట్ అయింది.. ఫలితంగా నైజీరియా 264 పరుగుల భారీ తేడాతో గెలుపొందింది. ఐవరీ కోస్ట్ ఇన్నింగ్స్‌లో 6 గురు డకౌట్లు కాగా, 3 బ్యాటర్లు ఒక్కో పరుగు చేశారు. ఓపెనర్ మహ్మద్ చేసిన 4 పరుగులే ఆ జట్టుకు టాప్ స్కోర్‌గా నిలిచాయి. ఈ జట్టు ఇన్నింగ్స్‌లో ఒక్క బౌండరీ కూడా లేదు. దీంతో అంతర్జాతీయ టీ20ల్లో ఇదే అత్యల్ప స్కోర్. దీనికి ముందు టీ20లో అత్యల్ప స్కోర్ రికార్డు చేసిన ఐసిల్ ఆఫ్ మ్యాచ్, మంగోలియా జట్ల పేరిట ఉండేది. ఈ రెండు జట్టు గతంలో 10 పరుగలకే ఆలౌట్ అయ్యాయి.

## ఓటమితో వరల్డ్ ఛాంపియన్‌షిప్ ప్రారంభించిన గుకేశ్



**ఢిల్లీ:** ప్రపంచ చెస్ ఛాపియన్‌షిప్‌ను భారత్ యువ గ్రాండ్ మాస్టర్ దొమ్మరాజు గుకేశ్ ఓటమితో ఆరంభించాడు. సింగపూర్ వేదికగా మొదలైన ఈ మెగా ఈవెంట్ తొలి గేమ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ చైనాకు చెందిన డింగ్ లిరెన్‌దే పై చేయి అయింది. గంటా 20 నిముషాల పాటు సాగిన ఈ పోరులో లిరెన్ 42 ఎత్తుల్లో గుకేశ్‌ను ఓడించాడు. నల్లపావులతో బరిలోకి దిగిన అతడి ఖాతాలో ఒక పాయింట్ దక్కింది. మొత్తం 14 గేములు ఉండే ఈ టోర్నీలో 7.5 పాయింట్లు సాధించిన ఆటగాడు ప్రంచ ఛాంపియన్‌గా నిలుస్తాడు.

# జింబాబ్వేపై పాక్ ప్రతీకారం

### 10 వికెట్ల తేడాతో గెలుపు

**ఢిల్లీ:** తొలి వన్డేలో జింబాబ్వ చేతిలో ఓటమికి పాకిస్థాన్ ప్రతీకారం తీర్చుకుంది. మంగళవారం బులవాయో వేదికగా జరిగిన రెండో వన్డేలో 10 వికెట్ల తేడాతో జింబాబ్వేను పాక్ చిత్తు చేసింది. 146 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని పాకిస్థాన్ ఓపెనర్లు సైమ్ అయూబ్, అబ్దుల్లా షఫీక్ ఊదిపాడేశారు. కేవలం 18.2 ఓవర్లలోనే వికెట్ నష్ట పోకుండా పాకిస్థాన్ లక్ష్యాన్ని ఛేదించింది. సైమ్ అయూబ్ విధ్వంసకర సెంచరీతో చెలరేగాడు. కేవలం 53 బంతుల్లోనే తన తొలి వన్డే సెంచరీ మార్క్‌ను అందుకున్నాడు. ఓవరాల్‌గా 62 బంతులు ఎదుర్కొన్న అయూబ్ 17 ఫోర్లు, 3 సిక్స్‌లతో 113 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. అతడితో పాటు, అబ్దుల్ షఫీక్ 32 పరుగులతో నాటౌట్‌గా రాణించాడు. అంతకు ముందు బ్యాటింగ్ చేసిన ఆతిథ్య జింబాబ్వే 32.3 ఓవర్లలో కేవలం 145 పరుగులకే ఆలౌట్ అయింది. జింబాబ్వే బ్యాటర్లలో డియాన్ మైర్‌స 33 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఇక పాక్ బౌలర్లలో స్పిన్నర్ అర్బర్ అహ్మద్ 4 వికెట్లతో సత్తా చాటగా, అఘా సల్మాన్ 3 వికెట్లు పడగొట్టాడు. ఇక ఇరు జట్ల మధ్య సిరీస్ డిసైడర్ ఇదే వేదికలో ఈ నెల 28న జరగనుంది.

# ఆర్థిక వృద్ధివైపే కేంద్రం ఫోకస్

**న్యూఢిల్లీ, నవంబరు 26:** భవిష్యత్తులో దేశ ఆర్థిక వృద్ధి పట్ల ఆశావహంగా కేంద్ర ఆర్థిక శాఖ ప్రకటించింది. అయితే అదే సమయంలో అప్రమత్తంగా వ్యవహరించాల్సి ఉందని స్పష్టం చేసింది. సరిపడా వర్షాలు, రిజర్వాయర్లలో మెరుగైన నీటి నిల్వలు, కనీస మద్దతు ధరలను (ఎంఎస్పీ) పెంచడం, ముడి సరుకుల లభ్యత ఇవన్నీ ఆర్థిక వృద్ధికి సానుకూల అంశాలు. ప్రస్తుతం కొన్ని ఆహార పదార్థాల ధరలు అధిక స్థాయిలో, మెరుగైన వ్యవసాయ ఉత్పాదకత వల్ల రానున్న రోజుల్లో ద్రవ్యోల్బణం దిగొస్తుంది. నవంబరు నెల ప్రారంభ ధోరణులు ఆహారధరలు మోస్తరు స్థాయికి చేరుతున్నట్లు సంకేతమిస్తున్నాయి. అయినప్పటికీ భౌగోళిక రాజకీయ పరిస్థితుల ప్రభావం దేశీయంగా ద్రవ్యోల్బణం, సరఫరా వ్యవస్థలపై కొనసాగుతుంది అని కేంద్ర ఆర్థిక వ్యవహారాల విభాగం విడుదల చేసిన నెలవారీ ఆర్థిక సమీక్ష నివేదిక. ఖరీఫ్ సీజన్‌లో పెద్ద ఎత్తున సాగుతో ఆహార ధరలు దిగొస్తాయన్న ఆశాభావం వ్యక్తం చేసింది. ఆర్థిక కార్యకలాపాలు వర్షాకాలంలో కొంత నిదానించాయి, తిరిగి అక్టోబర్‌లో కొన్ని సంకేతాలు వస్తున్నట్లు. గ్రామీణ, పట్టణ డిమాండ్‌తోపాటు, పీఎంఐ సూచీ, ఈ బిల్లుల జారీ గురించి సంకేతాలు ఉన్నాయి. సంఘటిత రంగంలో ఉద్యోగుల సంఖ్య విస్తరిస్తోందని, తయారీ రంగంలో చెప్పుకోతగ్గ మేర ఉపాధి అవకాశాలు ఏర్పడుతున్నట్లు ఆర్థిక శాఖ నివేదిక వెల్లడించింది. అభివృద్ధి చెందిన మార్కెట్లలో డిమాండ్ తగ్గడం వల్ల దేశ ఎగుమతులు పుంజుకునే విషయంలో సవాళ్లను ఎదుర్కోవడానికి అంచనా వేసింది. మరో వైపు రంగం ఊపందుకుంటున్నట్టు. ఇక 202425 ఆర్థిక సంవత్సరం తొలి ఐదు నెలల్లో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో (ఎఫ్డీఐలు) చెప్పుకోదగ్గ వృద్ధి కనిపించలేదు. విదేశీ మారకం నిల్వలు ఈ యేడాది ఇప్పటి వరకు 64.8 బిలియన్ డాలర్ల మేర పెరిగినట్టు, చైనా అధిక వృద్ధి నమోదైనట్టు. అంతర్జాతీయంగా వడ్డీరేట్లు, కంపెనీల ఆదాయ వృద్ధి, విలువలు, భగోళిక రాజకీయ పరిణామాలు, ట్రంప్ ప్రభుత్వం విధాన



పెట్టుబడులు తదుపరి విదేశీ పెట్టుబడుల రాకను ప్రభావితం చేస్తుంది. రష్యా-ఉక్రెయిన్ మధ్య రాజా ఉద్రిక్తతలతో ఫైనాన్షియల్ మార్కెట్లలో ఆందోళనకు దారితీసిందని, దీనితో భద్రత ఎక్కువ ఉండే సాదనాలైన యూఎస్ ట్రెజరీలు, బంగారానికి డిమాండ్ ఏర్పడినట్లు ఆర్థిక శాఖ నివేదిక పేర్కొంది. యూరప్, చైనాలో ఆర్థిక మందగమనం ప్రభావం అంతర్జాతీయ వృద్ధిపై కొనసాగుతుందని అంచనా వేసింది. అదే సమయంలో ఎస్ ఆర్థిక వ్యవస్థ అంచనాలను మించి పని తీరును ప్రదర్శిస్తోంది.

# వొడాఫోన్ ఐడియా షేర్ల ర్యాలీ


**ముంబై, నవంబరు 26:** బిర్లాగ్రూప్ భాగస్వామ్యంతో ముందుకు సాగుతున్న భారతీయ టెలికాం దిగ్గజ ప్రైవేటు సంస్థ వొడాఫోన్ ఐడియా కంపెనీ షేర్లకు మళ్లీ మంచికాలం తిరిగి వచ్చింది. ఈ క్రమంలో మంగళవారం ఇంట్రాడేలో దేశీయంగా పెట్టుబడిదారులు ఈ పెన్నీ స్టాక్ కొనుగోలు చేసేందుకు భారీగా ఆసక్తి చూపించటం షేర్ ధరను అమాంతం పెంచేసింది. అయితే ఇక్కడ కంపెనీ షేర్ల ధర అమాంతంగా పెరగటానికి దారితీసిన పరిస్థితులను పరి




శీలిస్తే, కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయంగా ఉంది. టెలికాం ఆపరేటర్లు 2022కి ముందు కొనుగోలు చేసిన స్పెక్ట్రమ్‌పై బ్యాంక్ గ్యారెంటీలను రద్దు చేస్తూ మోదీ కేబినెట్ తాజాగా నిర్ణయం తీసుకుంది. వాస్తవానికి నష్టాలతో కొట్టుమిట్టాడుతున్న వొడాఫోన్ ఐడియా వంటి టెలికాం కంపెనీకి భారీగా ఊరటను అందించే అంశంగా చెప్పు కోవచ్చు. ఇక్కడ విఐకి వచ్చే ప్రయోజనాన్ని పరిశీలిస్తే, వొడాఫోన్ ఐడియా సంస్థ ప్రస్తుతం ప్రభుత్వానికి దాదాపు రూ.24,700 కోట్ల మేర బకాయిపడి ఉన్న సంగతి తెలిసిందే. వీటికి బ్యాంక్ గ్యారెంటీ లు ఉన్నప్పటికీ తాజాపరిణామాలతో బ్యాంక్‌గ్యారెంటీ అవసరం లేకుండా వెసులుబాటు దొరికింది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం భారతదేశంలోని ప్రైవేటు టెలికాం ఆపరేటర్లుగా ఉన్న ఎయిర్‌టెల్, వొడాఫోన్‌ఐడియాలు సంయుక్తంగా రూ.30,000 కోట్ల వరకు బ్యాంక్ గ్యారెంటీలను కలిగి ఉన్నాయి. ఈ నిర్ణయం 2021 క్యాబినెట్ సంస్కరణలను అనుసరించి వచ్చింది. పైగా ఇది భవిష్యత్తులో పొందిన స్పెక్ట్రమ్‌పై బ్యాంక్ గ్యారెంటీల అవసరాన్ని తొలగించింది. ఇదే క్రమంలో పాత స్పెక్ట్రమ్‌చెల్లింపుల విషయంలో కూడా ఈ ఉపశమనాన్ని కేంద్రం విస్తరించడం టెలికాంరంగంలో ఆర్థిక ఒత్తిడిని తగ్గింటానికి దోహదపడుతుందని నిపుణులు చెబుతున్నారు. అలాగే రంగంలో స్థిరత్వానికి దారితీస్తుందని, కేపిటల్ అవసరాల విషయంలో ఒత్తిడిని తగ్గిస్తుందని అంటున్నారు. ఇంట్రాడేలో వొడాఫోన్ ఐడియా కంపెనీ షేర్లు ఒకానొక సమయంలో ఎన్ఎస్ఈలో 18.79 శాతం పెరుగుదలతో రూ.8.28 రేటుకు చేరుకున్నాయి. ఇదేక్రమంలో మిగిలిన టెలికాంస్టాక్స్ కూడా స్వల్పంగా లాభపడ్డాయి. కేంద్ర కేబినెట్ బ్యాంక్ గ్యారెంటీల అవసరాన్ని తొలగించటంతో ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న విఐ కంపెనీకి బ్యాంకులు, ఆర్థిక సంస్థల నుంచి మరింతగా రుణాలు పొందటంలో దోహదపడుతుంది.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబరు 26:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలు, వాణిజ్యపరమైన ఉద్రిక్తతల భయాలు దేశీయ మార్కెట్లపై ప్రభావం చూపాయి. తాను అధికారంలోకి రాగానే మెక్సికో, కెనడా, చైనా దిగుమతులపై సుంకాలు విధిస్తానని అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో గెలుపొందిన ట్రంప్ పేర్కొనడం ఇందుకు కారణం. దీని వల్ల వాణిజ్య సంబంధాలపై ప్రభావం పడే అవకాశం ఉందన్న ఆందోళనలు ఇన్వెస్టర్లను కలవర పెట్టాయి. దీంతో ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు దిగడంతో సూచీలు నష్టపోయాయి. రోజంతా ఒడుదుడుకులు ఎదుర్కొంది. చివరికి సెన్సెక్స్ 105.79 పాయింట్లు క్షీణించి 80,004.06 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 27.40 పాయింట్ల నష్టంతో 24,194.50 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.84.33గా ఉంది.



అదానీ పోర్ట్స్, అల్ట్రాటెక్ సిమెంట్, సన్‌ఫార్మా, ఎన్‌టిపిసి, మహీంద్రా అండ్ మహీంద్రా సూచీలు నష్టాల్లో ముగిసాయి. ఏసియన్ పెయింట్స్, ఇన్ఫోసిస్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, టిసిఎస్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 73 డాలర్ల వద్ద కొనసాగింది. బంగారం ఔన్సు 2629 డాలర్ల వద్ద ట్రేడయింది.

**న్యూఢిల్లీ, నవంబరు 26:** ఐఫోన్ తయారీ దిగ్గజం యాపిల్‌కు భారత్‌పై నమ్మకం పెరుగుతోంది. భారత దేశంలో ఐఫోన్ మొబైల్ ఉత్పత్తిలో ఆపిల్ కొత్త రికార్డును సృష్టించింది. ఆపిల్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి ఏడు నెలల్లో అంటే ఏప్రిల్, అక్టోబర్ 2024లో 10 బిలియన్ల కంటే ఎక్కువ విలువైన ఐఫోన్‌లు ఎగుమతి చేసినట్లు నివేదికలు చెబుతున్నాయి. పీఎల్ఐ పథకానికి ఈ స్మార్ట్‌ఫోన్ మరో మైలురాయి అని కేంద్ర ఎలక్ట్రానిక్స్,

# భారత్‌లో ఆపిల్ రికార్డు

భారతదేశంలో 10బిలియన్ కంటే ఎక్కువవిలువైన ఐఫోన్‌లను ఉత్పత్తి చేసింది. భారత్‌లో అసెంబ్లింగ్‌చేసే ఆపిల్ ఐఫోన్ల ఉత్పత్తి గణనీయంగా పెరిగింది. మోడీ ప్రభుత్వం ప్రొడక్షన్‌లింక్డ్ ఇన్సెంటివ్ పథకం కారణంగా భారత్‌లో ఐఫోన్ ఉత్పత్తి ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2024-25 ఏడు నెలల్లో 10 బిలియన్లకు చేరుకుంది. గత ఆర్థిక సంవత్సరం 2023-24లో ఆపిల్ భారతదేశంలో 14 బిలియన్ల విలువైన ఐఫోన్‌లను ఉత్పత్తి చేసింది. వీటిలో



ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆపిల్‌ద్వారా 10బిలియన్ డాలర్ల ఐఫోన్ ఉత్పత్తిలో 7 బిలియన్ డాలర్లు ఎగుమతి చేసినట్లు చెప్పారు. భారతదేశం నుండి మొత్తం స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు 7నెలల్లో 10.6బిలియన్ల దాటాయి. ఆపిల్ ఎకోసిస్టమ్ నాలుగేళ్లలో 1,75,000 కొత్త ప్రత్యక్ష ఉద్యోగాలను సృష్టించిందని, ఇందులో 72 శాతానికి పైగా మహిళలు ఉన్నారని మంత్రి వైష్ణవ్ అన్నారు.

# వాణిజ్యం

# ఎస్సార్ గ్రూప్ ఫౌండర్ శశి రూయా కన్నుమూత

**ముంబై, నవంబరు 26:** ఎస్సార్ గ్రూప్ సహ వ్యవస్థాపకులు శశికాంతం రూయా(81) వృద్ధాప్య కారణాలతో మంగళవారం మృతి చెందారు. ఆయన మృతిపట్ల ఎస్సార్ గ్రూప్ సంతాపం తెలియజేసింది. రూయా జీవిత కాలంలో లక్షల మందికి ఉపాధికల్పించి వారి జీవితాల్లో మార్పునకు కారణమయ్యారు. ఎన్నో దాతృత్వ కార్యక్రమాలు జరిగాయి. తన వినయం, ఆప్యాయతతో అసాధారణ నాయకుడిగా ఎదిగారు అని ఎస్సార్ గ్రూప్ ప్రకటన విడుదల చేసింది. 49 రుయా 1943లో జన్మించారు. మెకానికల్ ఇంజినీరింగ్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. తన సోదరుడు రవి రూయాతో కలిసి 1969లో ఎస్సార్‌గ్రూప్‌ను స్థాపించారు. ఈ గ్రూప్ ద్వారా వివిధ రంగాల్లో అందిస్తున్నారు. మొదట ఈ గ్రూప్ చేపట్టిన ప్రముఖ ప్రాజెక్టుల్లో మద్రాస్ పోర్ట్ ట్రస్ట్ ఔటర్ బ్రేక్ వాటర్ నిర్మాణం ప్రధానమైంది. అప్పట్లో ఈప్రాజెక్ట్ విలువ రూ.2.5 కోట్లు. దీన్ని విజయవంతంగా పూర్తి చేయడంతో ఎస్సార్‌గ్రూప్‌నకు అంతర్జాతీయ గుర్తింపు లభించింది. మొదట కన్స్ట్రక్షన్, ఇంజినీరింగ్‌పై దృష్టిసారించిన ఎస్సార్‌గ్రూప్ క్రమంగా వంతెనలు, ఆనకట్టలు, పవర్ ప్లాంట్లతో సహా ముఖ్యమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను చేపట్టారు. 1980 నాటికి ఇది చమురు, గ్యాస్ రిజర్వ్‌లను కొనుగోలు చేసి ఇంధన రంగంలో విస్తరించింది. 1990లో స్టీల్, టెలికమ్యూనికేషన్స్ పట్టీకి అడుగుపెట్టింది. క్రమంగా ఎస్సార్ గ్రూప్ స్టీల్ ఇండస్ట్రీ, చమురు శుద్ధి కర్మాగారాన్ని అభివృద్ధిచేసింది. అప్పట్లో రెండో దేశంలో అతిపెద్ద టెలికాం ఆపరేటర్‌ను రూపొందించడానికి హచిసన్(హెచ్)తో భాగస్వామ్యంకుదుర్చుకుంది. తర్వాతికాలంలో టెలికాంవ్యాపారాన్ని విక్రయించింది. చమురు శుద్ధి కర్మాగారాన్ని రష్యాకు చెందిన రోస్నేఫ్ట్ ఆధ్వర్యంలో కన్సార్టియంకు




మళ్లించింది. శశి రూయా దేశీయంగా, అంతర్జాతీయంగా అనేకసంస్థల్లో కీలకపాత్ర పోషించారు. ఫెడరేషన్ ఆఫ్‌ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఫిక్కీ) మేనేజింగ్ కమిటీలో భాగమయ్యారు. ఇండోఎస్ జైంట్ బిజినెస్ కౌన్సిల్ చైర్మన్‌గా పనిచేశారు. ఇండియన్ నేషనల్ షిప్ ఓనర్స్ అసోసియేషన్ (ఐఎన్ఎస్ఏ)కు నాయకత్వం వహించారు.

**ముంబై, నవంబరు 26:** కోల్‌కతా ప్రధాన కేంద్రంగా నడుస్తున్న డయాగ్నొస్టిక్ చైన్ సురక్షా డయాగ్నోస్టిక్స్ లిమిటెడ్ ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ నవంబర్ 29 నుంచి ప్రారంభమై డిసెంబర్ 3న ముగియనుంది. యాంకర్ ఇన్వెస్టర్లకు 28నే విండో తెరుచుకోనుంది. మొత్తం రూ.846కోట్లు సమీకరించేందుకు ఉద్దేశించిన ఈ ఐపీఓలో భాగంగా ధరల శ్రేణిని రూ.420రూ.441గా నిర్ణయించారు. ఈ ఐపీఓ రాష్ట్రాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. 8 వాటికెట్ టెలోరేటరీలు194 కస్టమర్ టచ్‌పాయింటు 48 డయాగ్నొస్టిక్ సెంటరు కలిగింది. 2024 ఆర్థిక సంవత్సరంలో 5.98 మిలియన్ టెస్టులు నిర్వహించింది. ఐపిఒలో భాగంగా 50శాతం షేర్లను

# సురక్షా డయాగ్నొస్టిక్స్ ఐపిఒ

పూర్తి ఆఫర్ ఫర్ సెల్ పద్ధతిలో జరగనుంది. రూ.846.25 కోట్లు విలువైన 1.91కోట్ల ఈక్విటీ షేర్లను విక్రయించనున్నారు. ప్రమోటర్లు అయిన సోమ్ నాథ్ ఛటర్జీ, రీతూ మిత్తల్, సతీష్ కుమార్ వర్మతో పాటు ఇన్వెస్టర్లు ఆర్బీమెడ్ ఆసియా 2 మారిషస్ లిమిటెడ్, మున్నా లాల్ కేజీవాల్, సంతోష్ కుమార్ కేజీవాల్ తమ వాటాలను విక్రయించారు. తాజా షేర్లు జారీ చేయడం లేదు. అంటే నిధులు మొత్తం వాటాదారులకే వెళ్లనున్నాయి. ప్యాథాలజీ, రేడియాల టెజిస్టింగ్, మెడికల్ కన్సల్టేషన్ సేవలు అందించే సురక్షా డయాగ్నోస్టిక్స్ సంస్థ పశ్చిమ బెంగాల్, బీహార్, అసోం, మేఘాలయ




క్యూఐబిలకు, 35శాతం రిటైల్ ఇన్వెస్టర్లకు, 10శాతం నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లకు కేటాయించింది. డిసెంబరు 6న స్టాక్ ఎక్స్ఛేంజీల్లో లిస్ట్ కానుంది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.